THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Third day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 15th December, 1987

The House met at Half-past Eight of the clock

(Mr. Speaker in the Chair)

### Oral Answers to Questions

#### Settlement of Pension Claims

21—

*7842-Q.—Sarvasri K. Yerrannaidu, G.S.S. Shivaji, A. Mahipal Reddy and M. Venkat Rao:—Will the Minister for Finance be pleased to state:

(a) whether the Government are considering to settle all the claims of retiring Government employees on the day of their retirement; and

(b) if so, the particulars thereof?

ఆర్థికశాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):—

(ఎ) అవునండి. ప్రభుత్వ ఉద్యోగి అతను ఉద్యోగ విరమణ చేసిన దివసమున పెన్షన్ చెల్లించాలన్న విషయము ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రపురము):— అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రములో ప్రభుత్వ వుద్యోగులు రిటైరు అయిన తరువాత అయిదారు సంవత్సరాల వరకు వాళ్లు కాళ్ళు అరిగేలాగా తిరిగినా పెన్షన్ పేపర్సు అందని పరిస్థితి వల్ల తీవ్ర యిబ్బందులకు లోను అవుతున్న సంగతి గౌరవ సభ్యులందరకు తెలుసు. వారు రిటైరు అయ్యేవరకు వారికి భూములు వుంటవు, ఆదాయం వుండదు. పెన్షన్‌తో బ్రతకవలసిన పరిస్థితి రాష్ట్రములో చాలా మందికి వుంది. ఉద్యోగి ఫలానా తేదీకి రిటైరు అవుతాడని ప్రభుత్వానికి తెలుస్తుందిగదా. మరి అలాంటప్పుడు సంవత్సరానికి ముందే కార్యక్రమాలు మొదలు పెట్టి రిటైరు

---

*An asterisk before the name indicates confirmation by the Member.

అయ్యే. నాటికి ప్రభుత్వ వుద్యోగి పెన్షన్ పేపర్సు తీసుకునే ఏర్పాటు చేస్తే హాయిగా బ్రతకడానికి అవకాశం వుంటుంది. ఈ విషయములో ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి ? దానిని పరిశీలించడం ఏమిటి ? దానిలో వున్న కష్టం ఏమిటి ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఏమీ అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు వ్యక్తము చేసిన భావాలతో ఏకీభవిస్తున్నాను కమీషనరేట్ ఆఫ్ పెన్షన్స్ అండ్ పెన్షనర్సు వెల్ఫేరు అనే పేరుతో ఒక సంస్థను నెలకొల్పి తద్వారా యీ కార్యక్రమాలు అన్నీ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఆలోచిస్తున్నాము. అయితే ఒక చిక్కు వుంది. ఈనాడు పెన్షన్ సాంక్షనింగ్ అధికారి అకౌంటెంటు జనరల్ అయినందున, వారి నుండి ఆ అధికారము తీసుకోవాలంటే, వారి వద్ద యీ కార్యక్రమము నిర్వహించడానికి గాను 300 మంది వుద్యోగులు పని చేస్తున్నారు, వారికి జీతభత్యాలు గవర్నమెంటు ఆఫ్ యిండియా చెల్లిస్తుంది, యీ అధికారాన్ని యిప్పుడు మనము తీసుకుంటే యీ 300 మంది వుద్యోగస్తులను మీరు తీసుకొని వారి జీతభత్యాలు చెల్లించాలని వారు చెబుతున్నారు. ఆ విషయము యింకా పరిష్కారం కాలేదు.

మిష్టర్ స్పీకర్ :— పెన్షనర్సు యిబ్బందిని తీర్చాడానికి కేంద్ర ప్రభుత్వము గాని, రాష్ట్ర ప్రభుత్వము గాని ఆలోచించాలి తప్ప 300 మందిని తీసుకోవాలా లేదా అనే విషయంలో జాప్యం ఎందుకు ? Lakhs of Pensioners are there. At the time of retirement, pensions should be settled. Why should the Pensioners wait for 5 to 10 years after their retirement ? Please consider immediate settlement.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట్):— మంత్రిగారు యిది పరిశీలిస్తున్నామన్నారు. సంతోషం. కాకపోతే యిప్పటికి సుమారు 10, 15 సంవత్సరాలనాడు రిటైరు అయి యింకా పెన్షన్ పేపర్సు అందని వుద్యోగస్తులు చాలా మంది వున్నారు. మాకు వుత్తరాలు వ్రాస్తున్నారు, హైదరాబాదు వరకు ఆ సమస్య పరిష్కారానికి రాలేని వారు మాకు వ్రాస్తున్నారు. ఏదో టైము పెట్టి పది, పదిహేను సంవత్సరాల పైబడిన పెండింగ్ కేసులను స్పష్టంగా ఫలానా సమయములో పరిష్కారము చేస్తామని హామీ యివ్వగలరా ? రెండవది, నూతన పద్ధతిని మంత్రిగారు పరిశీలిస్తున్నామన్నారు. అది ఎప్పటిలోగా అమలు పరుస్తారనేది చెప్పగలరా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— అవసరాన్ని, అగత్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. అప్పుడే ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ కె. కృష్ణదాసు గారిని స్పెషలు ఆఫీసరుగా నియమించడం జరిగింది — కమీషనరేట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన · వివరాలను సమకూర్చాలని — సమకూర్చడమే కాదు, వారు చెప్పినట్లుగా ఎన్ని సంవత్సరాల నుండి ఎన్ని పెన్షన్స్ పెండింగ్‌లో వున్నవో సమాచారము సేకరించడము — వీలైనంత తొందరగా అంటే వుద్యోగి విరమణ చేసే రోజున పెన్షన్ పేపర్సు అందించే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం తొందరపడుతున్నది.

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి (ఆర్మూర్):—రిటైరు అయిన రోజునే పెన్షన్ పేపర్సు అందిస్తామని మంత్రిగారు అంటున్నారు. కమీషనరేట్ ఆఫ్ పెన్షన్స్‌ను పెడుతున్నామన్నారు, అయితే 300 మంది వుద్యోగులను వారి జీతాలను భరించే సమస్య వుందన్నారు. ఆ 300 మందిని కేంద్ర ప్రభుత్వం భరించవలసిన అవసరం వుంది. ఆ విషయమై వెంటనే తేల్చడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:—కేంద్రాన్ని ఆదేశించే అధికారము రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఏ.జి. తో సంప్రదింపులు జరుగుతున్నాయి. 300 మందిని వారే వుంచుకొని అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి దత్తం చేయమని కోరుతున్నాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :—ఈనాటికి పెన్షన్ పొందలేకుండా వున్నటువంటి ఉద్యోగుల సంఖ్య ఎంత ? అందులో కొంత మందికి మరణించిన వారికి కూడ యింతవరకు పెన్షన్ రాలేదు. అటువంటి వారి భార్యాపిల్లలకు పెన్షన్ యిప్పించే ఏర్పాటు ఎప్పటిలోగా చేస్తారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్:—మన రాష్ట్రములో యీనాడు ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్నవారు లక్షా 97 వేలు.

శ్రీ డి. చినమల్లయ్య:—పొందుతున్నవారు కాదు, పెండింగ్‌లో ఎన్ని వున్నవి ?

శ్రీ పి. మహేంద్రనాథ్:—పెండింగ్ సమాచారము ప్రస్తుతానికి నా వద్ద లేదు. కావాలంటే తమరికి తెప్పించి యిస్తాను. ఈ క్వశ్చన్ కొన్ని గంటల ముందే నాకు వచ్చింది. పోస్టుపోన్ చేయమని కోరకుండా సమాధానము చెప్పాలని స్పీకరుగారి ఆదేశం మేరకు చెప్పడం జరుగుతున్నది.

శ్రీ డి. చినమల్లయ్య:—మరణించిన వారికి పెన్షన్ అందలేదు. వారి భార్యా పిల్లలకైనా అతి తొందరలో యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:—అవసరమైన చర్యలు అన్ని తీసుకుంటున్నాము.

శ్రీ యం. వి. చౌహాన్ (దేవరకొండ) :—రిటైరు అయ్యేనాటికి పెన్షన్ యిప్పించడానికి కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కమీషనరేట్స్ అన్ని మనము చూస్తున్నాము. కమీషనరేట్ తతంగం ఎప్పుడు పూర్తి కావాలి ? కమీషనరేట్ అంటే వారికి భవనము, వేతనాలు, యివి అన్ని కావాలి. ప్రతి డిపార్టుమెంటులో ఏ వుద్యోగి ఎప్పుడు రిటైరు అవుతాడనే వివరాలు వున్న తరువాత డైరక్ట్‌గా ఆ శాఖతో సంప్రదించి రిటైరుమెంటు సమయానికి అంటే 58 సంవత్సరాలు అయ్యేనాటికి ఆ పెన్షన్ పేపర్సును తయారు చేసి వారి చేతిలో పెడితే వారు సంతోషంగా పోతారు. వారు చచ్చి కాటికి పోయిన తరువాత కూడ పెన్షన్ రాకపోతే ఎట్లా ? పెన్షన్ పొందకుండా

8-40 a.m. చచ్చినవారు ఎంత మంది వున్నారు, ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయంటే ఆ వివరాలు కూడ లేవు తరువాత యిస్తామన్నారు. మీరు ఈ కమీషనరేట్‌తో లింకు పెట్టకుండా ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగులో ఉన్న వారందరికీ, చనిపోయిన వ్యక్తుల భార్యా పిల్లలకు వెంటనే యుద్ధ ప్రాతిపదిక మీద శాంక్షను చేస్తారా లేదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—కమీషనరేట్‌కు ఖర్చు అయ్యేది ఏమీ ఉండదు. ఫైనాన్సు డిపార్టుమెంటులో ఉన్నటువంటి ఒక సెక్రటరీగారిని కమీషనరుగా నియమించడం జరుగుతుంది. దానికి అదనంగా ఖర్చు కాని, భవనం కాని అవసరం ఉండదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వెంటనే పెన్షను చెల్లించాలనే ఆదుర్దా ప్రభుత్వానికి ఉంది. ఇప్పుడు శాంక్షనింగు అథారిటీ ఎ.జి. ఎ.జి. నుంచి అధికారాలు తీసుకొని ఇవ్వాలని అంటె ఒక కమీషనరేట్‌కు అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. 28-9-1986వ తేదీన జి.ఓ. నెంబరు 260 ని జారీ చేయడం జరిగింది. స్పెషల్ ఆఫీసరుగారు ఈ కార్యక్రమానికి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. వీలైనంత త్వరలో దానికి తుది రూపం ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాము.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల) :— పోయిన నెల 25వ తేదీన కడప జిల్లాలో శ్రీ ఎమ్. ఓబులరెడ్డి అనే ఉపాధ్యాయ నాయకుడు, కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన నాయకుడు—ఆయనకు గడచిన 5 సంవత్సరాలుగా పెన్షను క్లియర్ కాలేదని నిరాహార దీక్ష ఇమ్మొలేషను చేసుకోవడానికి సిద్ధపడితే చివరకు పోలీసులు కలుగజేసుకోవడంవల్ల ఆగిపోయింది. ఆయన పెన్షను నెంబరు కూడా ఇస్తాను. పి.పి.ఓ. నెంబరు 14-ఎస్ ఎస్-00-2195. ఆయనకు సంబంధించిన యాంటిసిపేటరీ పెన్షను, గ్రాట్యుయిటీ, 3 మాసాల అడ్వాన్సు శాలరీ—ఇవన్నీ కలిపి 50 60 వేల రూపాయలవరకు ప్రభుత్వం నుంచి రావలసి ఉంది. ఈ డబ్బు ఇవ్వకపోవడంవల్ల ఆయన కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నది. కనీసం ఇప్పటికైనా లాంగ్‌స్టాండింగు, లాంగ్ పెండింగు కేసులన్నింటినీ ఒక టైమ్ లిమిట్ పెట్టి డిస్‌పోజ్ ఆఫ్ చేస్తామని చెప్పగలరా ? నేను చెప్పిన కేసుల లాంటి కేసులనైనా తొందరగా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—పూర్తి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—ఈ మధ్య కొన్ని వేల పెన్షను కేసులు ఆగిపోయి ఉన్నాయి. ప్రభుత్వం 55-58 సంవత్సరాలు మార్పు చేసిన విషయంలో కోర్టు స్టే వల్ల కొంతమందిని ఉద్యోగాలలో కంటిన్యూ చేయించారు, సుప్రీం కోర్టు ఆర్డరువల్ల కొంతమందిని తీసుకున్నారు. కొంత మందిని తీసుకోకుండా బైట వదలివేసి పూర్తి జీతాలు ఇస్తున్నారు. ఆ పూర్తి జీతాలు ఇస్తున్న వారికి బైట ఉన్న పిరియడులో టెస్టు పెట్టారట. ఉద్యోగంలో ఉన్నవారు వ్రాశారు. బైట ఉన్నవారు వ్రాయడానికి అవకాశం లేకపోయింది. ఆ టెస్టు వ్రాయలేదు కనుక, వారు పాస్ కాలేదు కనుక వారి

పెన్షన్ క్లెయిమ్సు సెటిల్ చేయకుండా వదలిపెట్టారు. వారిలో కొంతమంది చనిపోయారు, రిటైర్ అయిన తరువాత ఇప్పుడైనా టెస్టు పెడతామని అంటున్నారు. చనిపోయినవారు ఎలాగ వ్రాస్తారు ? రిటైర్ అయినవారు ఆ టెస్టు వ్రాయడంవల్ల ప్రయోజనం ఏమిటి ? మీరు ఉద్యోగం నుంచి బైటకు పంపించినవారిని, తిరిగి తీసుకోకుండా నిరాకరించిన వారిని, ఎవరికైతే పూర్తి జీతాలు ఇస్తున్నారో వారందరినీ టెస్టు పాస్ అయినట్లు ట్రీట్ చేసి ఇంక్రిమెంటు కలిపి ఆ పెన్షను సెటిల్ చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—పరిశీలిస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు :—పరిశీలించడం ఏమిటి ? చనిపోయిన వారిచేత టెస్టు వ్రాయిస్తారా ? రిటైర్ అయినవారికి ఇంకా టెస్టు ఎందుకు ?

(జవాబు లేదు)

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :—ఉద్యోగస్థులు పదవీ విరమణ చేసిన తరువాత వారి తాలూకు పెన్షను సెటిల్ కాకపోతే ఇటీవల వారికి యాంటిసిపేటరీ పెన్షను ఇస్తున్నారు. వారి తాలూకు బేసిక్ పేను ఆధారంగా చేసుకొని యాంటిసిపేటరీ పెన్షను ఇస్తున్నారు. విజయనగరం జిల్లాలో రిటైర్ అయిన ఉద్యోగులకు ఆ విధంగా ఇవ్వడం ఆపుచేశారు. దీనికి కారణం ఏమిటి? ప్రభుత్వ ఖజానా దివాళా తీసిందా ? తిరిగి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందా ?

శ్రీ పి. మహేంద్ర నాథ్ :—అనేక రకాల పెన్షన్సు ఉన్నాయి. యాంటిసిపేటరీ పెన్షన్సు ఉన్నాయి, గ్రాట్యుయిటీ ఉంది. ఏమైనా ప్రత్యేకంగా ఒక కేసుకు సంబంధించి ప్రశ్న అడిగితే సమాచారం సేకరించడానికి వీలుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :—మన రాష్ట్రంలో 58 సంవత్సరాలు పూర్తి అయి పదవీ విరమణ చేసి పోయేవారు మార్చి లోపల వేలాదిమంది ఉంటారని ప్రభుత్వ లెక్కలవల్ల తెలుస్తున్నది. మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందనే విషయం అందరికీ తెలిసినదే. అందువల్ల సత్వరం వారికి పెన్షను పే చేసేట్లు ఆర్డర్సు జారీ చేస్తారా ? ఎ. జి. ఆఫీసులో ఉన్నటువంటి స్టాఫ్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఈ కార్యక్రమం అమలు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఎవరైతే పెన్షను పొందడానికి అర్హులు అని నిర్ణయం జరిగిందో వారికి ఇప్పుడున్న ప్రొసీజరు ప్రకారం చెల్లించడం జరుగుతున్నది. వారు పదవీ విరమణ చేసిన రోజునే చెల్లించాలనే విషయం గురించి నేను ఇంతకుముందు మనవిచేశాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్) :—పెన్షను పొందడానికి అర్హులైనటువంటివారి విషయం గురించి మంత్రిగారు చెప్పారు. బైట ఉద్యోగస్థులు ఒక విషయం అనుకొంటున్నారు. రిటైర్ అయినప్పుడు మాకు

ఎంత సొమ్ము అవుతుంది? ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఉన్నవారికే జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది—లేనివారికి పెన్షనులు ఇచ్చే ఉద్దేశం అసలు ప్రభుత్వానికి ఉందా లేదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా వారికి తెలియ జేసేది ఏమంటె—ఆర్థిక పరిస్థితి గురించి దురుద్దేశంతో కొందరు చేస్తున్న ప్రకటనల గురించి ఇదివరకే ప్రభుత్వపరంగా తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతానికి అలాంటి పరిస్థితి ఏమీ లేదు. ప్రస్తుతం మనకు బడ్జెటులో పొందు పరిచిన మేరకు—పెన్షనుకు రు. 56 కోట్ల 67 లక్షలు, గ్రాట్యుటీ క్రింద రు. 18 కోట్ల 59 లక్షల 16 వేలూ, కమ్యూటేషన్ కోసం రు. 5 కోట్ల 76 లక్షల 50 వేలూ, ఫ్యామిలీ పెన్షన్ క్రింద రు. 27 కోట్ల 92 లక్షలూ ఎలవెన్స్ అన్ కంపేషినేట్ గ్రౌండ్సుకు రు. 2 కోట్ల 50 లక్షలూ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద రు. 60 లక్షలూ, మొత్తం రాష్ట్ర బడ్జెటులో పొందుపరిచినది రు. 112 కోట్ల 4 లక్షల 66 వేలు ఉన్నాయి.

## Export of Chillies

22—

* 7967-U-Q-Sarvasri P. Venkatapathi, B. Venkateswara Rao, N. Raghava Reddy, A. Narasimha Reddy, P. Ramaiah and M. Ramakrishna Rao:—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether any steps will be taken for the export of chillies to Foreign countries like Japan, by preparing paste for painting to ships in order to get support price for chilly crop;

(b) whether the Government is proposing to set up an industry in the State; and

(c) whether a party of representatives will be deputed to Foreign Countries in this regard?

వ్యవసాయ, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—

(ఎ) ఈ ఓడలకు రంగువేసేందుకు తయారు చేసే పేస్టు యిటువంటివి జపాన్‌కు పంపించే ప్రయత్నం లేదు.

(బి) ప్రస్తుతానికి యీ రాష్ట్రప్రభుత్వానికి అటువంటి ప్రతిపాదన యేమీ లేదు.

(సి) ఉత్పన్నం కాదు.

9-00 a.m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకెరకల్) :— మంత్రిగారి సమాధానం విన్న తర్వాత వారి మీద నాకు జాలి వేస్తున్నది. ఎందుచేతనంటే వారేమో

కమీషన రేట్ కు సమాధానం అన్నారు. వీరేమో లేనిది సమాధానం, మిరపకాయలు ధర రూ. 4 లు ఉన్న నాడు యీ ప్రశ్న వేసినాము శ్రీ రాజగోపాలరెడ్డిగారు ఆ స్థానంలో కూర్చున్నప్పుడు యీ ప్రశ్న వేస్తే యీ నాడు వసంత నాగేశ్వర రావుగారు చక్కగా వసంతంగా చెబుతున్నారు; లేదని. అది ఏప్రియల్ లో రూ. 4 లు ఉన్నది యీ నాడు అది రూ. 16 లు ఉంది. దానిని కొనేవాడు కొనలేక చస్తున్నాడు. వీరికి చీమ కుట్టినట్లు కూడా లేకుండా ఉంటే యీ ప్రభుత్వాన్ని యేమి అనుకోవాలి? మీరు కొనే వారికి చేస్తున్న న్యాయం యేమిటి? మీరు చెప్పే సమాధానానికి ఏడవాల్లో, నవ్వాలో అర్థం కాకుండా ఉంది. ప్రభుత్వానికి, దీనిని కనీసం పరిశీలిద్దామని, యీ ధర యెందుకు దిగుతోంది? ఎక్కుతోంది అనే జ్ఞానం లేకపోతే విచారించవలసి వస్తోందని మనవి చేస్తున్నాను

శ్రీ వసంత నాగేశ్వరరావు:—గౌరవనీయులైన సీనియర్ సభ్యులు శ్రీ రాఘవరెడ్డిగారు మిరపకాయలు పండించే రైతులు గురించి మాటాడుతూ ఉంటే నాకు ఒక రకంగా సంతోషంగా, గర్వంగా ఉంది. ఎందుచేతనంటే నేను కూడా మిరపకాయ పండించే రైతునే మీరు మిర్చి వేస్తారో లేదో నాకు తెలియదు. కాని నేను 0, 16 ఎకరాలలో మిర్చి వేసే రైతును. ఇంక విషయం వారు వేసిన ప్రశ్న ఒకసారి చదవాలి. ఇందులో నుంచి వచ్చిన వేస్టును, తయారు చేయడానికి సంబంధించి దీనిని జపాన్ ఎక్స్ పోర్ట్ చేసే అవకాశం ఉందా? అని అడిగితే, ఆ వేస్ట్ ను జపాన్ కు ఎక్స్ పోర్టు చేసే ప్రతిపాదన లేదని అన్నాను కాని మరియు ఇండస్ట్రియల్ డిపార్టుమెంటులో యీ రకమైన ఉత్పాదన లేదని అన్నాను కాని, యీ విషయంలో సాంకేతిక పరిజ్ఞానం కొరకు పంపించే విషయంలో లేదని అన్నాను కాని మిరపకాయల రైతుల బాధ, సంక్షేమం గురించి లేదని కాదు ఆ విషయం వారు వేసిన ప్రశ్నలో లేదు నేనేమీ సంతోషంగా లేను. వసంతంగా లేను. కృషిగా లేదు. నాకు మిరపకాయ రైతుల బాధలు, వ్యధలు, యేమిటో నాకు తెలుసు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, వారికి తెలుసు ఆ రైతులకు యేమి మద్దతు ధర యిప్పించినారో. దీనిని రూ. 4 లకు కొంటే యీ నాడు అది రూ. 16 లకు కొనేవాడు తింటూ ఉంటే వారికి బాధ ఉన్నట్లు లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—దానికి నేను చెబుతాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ పి. వెంకటపతి :—మిరపకాయ విషయంలో శత్రు పక్షం యేమిటి? మిత్ర పక్షం యేమిటి? ఇక్కడ స్పష్టంగా మనవిచేసేదేమిటంటే ప్రభుత్వం బాధ్యతారహితమైన సమాధానాలు చెబుతున్నదనే దానికి ఇంతకంటే ప్రత్యేకమైన నిదర్శనం అవసరం లేదు. ఈ విషయం క్రిందటి సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఆ నాటి వ్యవసాయశాఖా మంత్రిగారు యీ విషయం పరిశీలన చేస్తామని చెప్పినారు. దీనిని గురించి యేమైనా మాట్లాడితే కనస్ట్రక్టివ్ సజెషన్స్ చేయమంటారు. మేము కన్ స్ట్రక్టివ్ సజెషన్స్ చేసినాము. గుంటూరులో కొన్ని వేలమంది రైతులతో పెద్ద సదస్సు జరిగింది. దీనికి ఆ నాటి

వ్యవసాయ శాఖా మంత్రి తీరిక లేక రాలేకపోయినారు. మార్కెటింగ్ శాఖా మంత్రిగారు వచ్చినారు. మా జిల్లా మంత్రి వచ్చినారు. ఆవేదనతో పెద్ద తీర్మానం జరిగింది. దీనిని తీసుకొని వచ్చి యీ మంత్రులకు లేకపోతే ముఖ్య మంత్రిగారికి తెలుస్తుందని సమర్పించినాము. ఇప్పుడున్న వ్యవసాయ శాఖా మంత్రిగారికి కూడా సమర్పించినాము. ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు సభ్యులు సభలో నిశ్శబ్దంగా ఉండరు. అబ్కారీ విషయం వచ్చినప్పుడు మాత్రం నిశబ్దంగా ఉంటారు. ఈ సమస్య మార్చి, ఏప్రియల్ మాసాలలో క్వింటాల్ రూ. 300 లు రూ. 500 లు అమ్మినటువంటిది ఆగష్టు, సెప్టెంబరు నెలల్లో అది రూ. 1600, రూ. 1700 లకు అమ్మడానికి కల కారణాలు యేమిటి? ఇంతవరకు దీనిని నిల్వచేసుకోవడానికి రైతాంగానికి ఆర్థిక సౌకర్యం యేర్పాటు చేసినారా? వీరికి అడ్వాన్స్‌లు యివ్వమంటే, యిన్ని కోట్లు ఉన్నాయి అన్ని కోట్లు ఉన్నాయని చెప్పడం తప్ప యీ నాడు వారికి యేమీ యివ్వలేదు. పత్రికలలో వెలువడు తున్న సమాచారం ఆధారంగా, జపాన్‌లో ఓడలకు అవి చెడిపోకుండా రంగు పూయడానికి యీ మిరపకాయల నుంచి తయారయ్యే పేస్ట్‌ను వారు ఉపయో గిస్తున్నారని, అటువంటి సమాచారం ఉంది. అది నిజమేమో తెలుసుకోమని సూచన చేసినాము. అది యేమైందని అడగడం తప్పా? అది ప్రశ్నలో లేదని అంటున్నారు. వారికి యిచ్చే మెమోరాండంలో ఉంది. ఈ పేస్ట్ గురించి మాకు యిచ్చిన హామీ యేమయింది? అటువంటి అవకాశం ఉందా? లేదా? 90 రకాలుగా డెలిగేషన్స్ పంపిస్తున్నారు. ఈ మధ్యన అసెంబ్లీలో కమిటీ సమా వేశం అయినప్పుడు ఎం.ఎల్.ఏ లను యితర దేశాలకు గ్రూపులు, గ్రూపులుగా పంపిస్తామనేది తెలిసింది. ఆ విధంగా పంపించడం యెందుకు? ఇటువంటి పనులకు పంపిస్తే ఉపయోగం ఉంటుంది. కనుక యిటువంటివి పట్టించుకొనే బాధ్యత వారికి గుర్తు ఉండదు. ఇదేదో తొలిసారిగా వారు విన్నట్లు, దీనికి అమాయకంగా లేదని అనడం యీ రకమైన సమాధానం చెప్పడం సరియైనది కాదు. వారిని 15 ఎకరాలలో కాదు 1500 ఎకరాలలో మిర్చి వేసుకోమనండి వారికి దానిని నిల్వ ఉంచుకోవడానికి అవకాశం ఉందేమో కాని యీ నాడు మిర్చి రూ. 1600 లు అమ్ముతున్నారంటె దీనిని కొనేవారి పరిస్థితి యేమిటి? రైతుకు యేమైనా ఉపయోగంగా ఉందా అంటే వారికి కిలో రూ. 50 లు మాత్రమే పడుతున్నది. యీ సూచనలు యీ నాడే కాదు యెన్నోసార్లు చేసినాము. దీనిని గురించి మీరేమి చేస్తున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మిరపకాయల నుంచి వచ్చేటటువంటి పేస్ట్ ద్వారా జపాన్‌లో ఓడలకు రంగువేసే విషయం ఉందా? లేదా పరిశీలించ మని అంటే, క్యచ్చన్‌లో పైసెస్ బోర్డు ఒకటి ఉంది. వారికి ఒక ఉత్తరం వ్రాసినాము. అంతేకాని మీడియం యిండస్ట్రీని రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో పెట్టే ప్రతిపాదన ఉందా అంటే లేదని చెప్పినాను. యేమైనా సాంకేతిక నిపు ణులను వేసి జపాన్‌కు పంపిస్తారా అన్నారు? అది యిప్పటివరకు లేదు. నేను యీ సభ ద్వారా చెబుతున్నాను. పైసెస్ బోర్డు నుంచి మాకు జవాబు వచ్చిన తర్వాత అవసరం అయితే జపాన్‌కు యెవరినైనా టెక్నికల్ ఎక్స్‌పర్ట్సును యింకా

యెవరో ఒకరు ఎక్స్‌పర్ట్స్‌ను కాని మనం వెళ్ళేదానికి పరిశీలన చేస్తానని మనవి చేస్తున్నాను. ఇకపోతే యీ విషయం పైన లేదని, ఉత్పన్నం కాదన్నాను, కాని రైతులు వారికి ఉండే బాధలు మీరు చెప్పేది యేదైతే ఉందో అది, మీ మహజర్లు, సమావేశాలు తెలియనది కాని పట్టించుకోనని పరిస్థితి కాని లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— మంత్రిగారు ఉపన్యాసాలు చెబుతారేమిటి ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఉపన్యాసం వారు చెబుతూ నన్ను ఉపన్యాసం చెబుతున్నారంటున్నారేమటి ?

శ్రీ యస్. రాఘవరెడ్డి :— యిదే సభలో తమరి సన్నిధిలో రాజగోపాల 9-10 a.m.
రెడ్డి గారు యిచ్చిన సమాధానం విన్నారు. మిరపకాయ పంట గురించి వారు చెబుతూ రైతుకు గిట్టుబాటు ధర యిప్పిస్తామన్నారు.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాదు) :— కమర్షియల్ క్రాప్ అయినటువంటి మిరపకాయలకు హార్వెస్ట్ సీజనులో ధర తగ్గిపోవడం తరువాత ధరలు పెరగడం వలన మధ్య దళారీలు బాగా లాభాలు సంపాదించుకోవడం జరిగింది. ఎగ్రికల్చరు మినిస్టరు గారికి వ్యవసాయదారుల పట్ల సానుభూతి ఉంది. అది కేవలం సానుభూతిగానే ఉండకూడదు. దానిని వారు ప్రాక్టికల్‌గా పెట్టాలి. జపానులో ఓడలకు రంగు వేసేందుకు పేస్ట్‌గా తయారుచేసి పంపుతున్నారనేది అనుమానాస్పదముగా ఉంది. వారి సమాధానము విని, బయట దేశాలలో చాలా ధర ఉంటున్నది. అక్కడ ఏ షేప్‌తో పంపి వ్యాపారము చేయించవచ్చుననేది ఆలోచించాలి. పేస్టు రూపములో పంపాలా, లేక పౌడరు పంపాలా అనేది స్టడీ చేసి ఆ విధంగా బయట దేశాలకు పంపడానికి యస్. టి. సి. ద్వారా ప్రయత్నాలు చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. పౌడరు చేసి పంపిస్తే లాభమా, లేక మిర్చి ఐజ్ ఇట్ ఈజ్ పంపిస్తే లాభమా అనేది మంత్రిగారు ఆలోచించాలి. మీ దగ్గర ఇన్ఫర్మేషను ఉంటె. అవసరం అనుకుంటే చేస్తామని శాసనసభలో గత రెండు ఏండ్లుగా అంటున్నారు. అవసరమే కాబట్టి దీని గురించి ఎప్పుడు పరిశీలిస్తారు?

శ్రీ పి. వెంకటపతి :— ప్రశ్న యొక్క సారాంశము అర్థము చేసుకుని దానికి సమాధానం సరియైనది రాకపోతే మేము ఏమి చేయాలి? అధ్యక్షా, మీరు మాకు సహాయ పడాలి. క్వింటాల్ 1000 రూపాయలు అమ్ముతున్నారు. ఆ విధంగా ప్రభుత్వమైనా కొని రైతులకు లాభము చేకూర్చవచ్చు కదా! రైతులకు ప్రయోజనం చేస్తారా అని అడిగితే మంత్రిగారి దగ్గర నుంచి సమాధానం లేదు. మా కల్చరు, మంత్రిగారి కల్చరు అగ్రికల్చర్. మన అందరి కల్చరు గురించే మాట్లాడుతున్నాము. మంత్రిగారి సమాధానం ఎగ్రికల్చరర్సును పట్టించుకునేటట్లుగా లేదు.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :— ఈ ప్రశ్నలో ఒక కీలకమైన సమస్య ఇమిడి ఉంది. మిరపకాయలకు సపోర్టింగు రేటు యిప్పించడానికి ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా? మిరప పంటకు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది అని అడిగితే మంత్రిగారి సమాధానము అది లేదండి, ఇది లేదండి చెబితే ఎట్లాగు? రైతులు పండించే మిరపకాయలకు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలు మంత్రిగారు వివరిస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సభ్యులు రాఘవరెడ్డిగారు, వెంకటపతిగారు, రామయ్యగారు అడిగినటువంటి సప్లిమెంటరీలకు నాకు ఒక నిముషం సమయం యిస్తే నేను సావధానంగా సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. "అలుగుటయే ఎరుంగని అజాత శత్రువు" శ్రీ రాఘవరెడ్డిగారికి కష్టము కలిగింది. అడిగినటువంటి ప్రశ్న ఏమిటంటే జపానువంటి విదేశాలకు మిరప పేస్టును తయారుచేసి ఎగుమతి చేసేందుకు ఏదైనా చర్య తీసుకోవడం జరుగుతున్నదా. అటువంటి ఇండస్ట్రీ పెడుతున్నారా అని ప్రశ్నించితే పేస్టు ఎక్స్‌పోర్టు చేయడానికి ఇండస్ట్రీ పెట్టే ప్రతిపాదన లేదు అని నేను సమాధానంలో చెప్పాను. చిల్లీస్ క్రాప్స్ సంబంధించి మొట్టమొదట మన కేంద్ర ప్రభుత్వము పంటలకు సపోర్టింగు ధర నిర్ణయించే దాంట్లో మిరప పంట లేదు. స్పైసెస్ బోర్డు అని ఒకటి కొచ్చిన్‌లో ఉంది. చిల్లీస్ ఎక్స్‌పోర్టు విషయంలో కావలసినటువంటి ఆర్డరు తీసుకునే అధికారం యస్.టి.సి.కి ఉంది. ఈ యస్.టి.సి సెంట్రల్ గవర్నమెంటు ఆధ్వర్యంలో ఉంది. యస్.టి.సి వారు మద్రాసు నుంచి ఎక్స్‌పోర్టు చేస్తారు. యస్. టి. సి.ని గుంటూరు నుంచి కాని ఎక్స్‌పోర్టు చేయమని కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసినాము. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించే పంటల జాబితాలో మిర్చి పంట లేకపోవడము వలన యింత ధర ఉండాలని చెప్పడానికి వీలు లేకుండా పోతున్నది. పంటల జాబితాలో లేక పోవడం వలన ఈ విధంగా జరుగుతున్నది. మిర్చి పంటకు మద్దతు ధర లేకపోవడం వలన యస్. టి. సి. ఆర్డరు యిచ్చే వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉన్న మాట వాస్తవమే. కాబట్టి మిర్చి పంటను కూడా జాబితాలో చేర్పించి రైతులకు మద్దతు ధర వచ్చేటట్లు చూడవలసిన అవసరం, ఆ ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యస్. టి. సి. కి కేంద్ర ప్రభుత్వానికి వివరణగా వ్రాయడం జరిగింది, మద్రాసునుంచి ఎక్స్‌పోర్టు చేయడము కాకుండా, గుంటూరు నుంచి ఎక్స్‌పోర్టు చేయాలని యస్. టి. సి. ని కోరడం జరిగింది, ఆ ప్రయత్నం జరుగుతూ ఉంది. వేరే దేశాలలో పాకిస్తాన్, చైనాలలో కూడా ఈ పంట ఎక్కువగా పండి వరల్డ్ మార్కెట్‌లో ఎక్కువ కాంపిటీషనుగా ఉంది. 1985-86 సంవత్సరములోను, 1986-87 సంవత్సరములో 12 దేశాలకు ఎక్స్‌పోర్టు చేశాము. రాఘవరెడ్డిగారు, వెంకటపతిగారు మిర్చి ధర చాలా ఎక్కువగా ఉంది అని అంటున్నారు, ఈ సంవత్సరము 600 రూపాయలు నుంచి క్వింటాలు 1800రూపాయలు, 1700 రూపాయలుదాకా పోయింది. చిత్తశుద్ధితో మిర్చికి మద్దతు ధర గురించి జాబితాలోనే చేర్పించే ప్రయత్నం చేయడమే

కాకుండా మిర్చి పేస్టు తయారుచేసే ఇండస్ట్రీ ఆంధ్రదేశములో పెట్టేందుకు అవకాశాలు గురించి సాంకేతిక నిపుణులతోను, ఇతర పెద్దలతోను దీని పైన ఖచ్చితంగా పరిశీలన చేయిస్తాను.....

శ్రీ పి. వెంకటపతి :— ఈ విషయంలో మెమోరాండము రెండు మూడు దఫాలు యిస్తే యింతవరకు దాని గురించి పరిశీలించకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ వసంత నాగేశ్వర రావు :— మార్కెట్ కమిటీలలో దీని గురించి సరసమైన ధర రాకపోతే మిర్చికి సరసమైన ధర వచ్చేటట్లు దీనిని నోటిఫైడ్ క్రాప్ లిస్టులో చేర్పించి సరసమైన ధర వచ్చే విధంగా ఏర్పాట్లు చేసి ఆ విధంగా సవరణ చేయించుతాను

శ్రీ పి. వెంకటపతి :— మునుపు మంత్రిగారు చెప్పారు.

శ్రీ వసంత నాగేశ్వర రావు :— మునుపు నేను వ్యవసాయ శాఖ మంత్రిగా లేను. మిర్చి ధర గురించి 4 కోట్ల రూపాయలు మార్కెట్ కమిటీలు ఉంచడం జరిగింది. దీనిని ఈ సంవత్సరము మార్కెట్ కమిటీలలో చేర్పించి వీరికి మార్కెట్ యార్డు సౌకర్యము కల్పించేందుకు మిర్చికి సరసమైన ధర రాని పక్షములో మొదటి నెల వడ్డీ లేకుండా తతిమా రెండు నెలల 70 పైసలు వడ్డీతో దాచినటువంటి సరుకుకు 75 పర్సెంటు వరకు అప్పుగా యిప్పించే ఏర్పాట్లు మార్కెట్ కమిటీలలో మార్కెట్ కార్యక్రమాలలో జరిగేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా దీని గురించి సూపర్విజను జరుగుతూంది. మిర్చి పంట దేశములో సుమారు రెండున్నర లక్షల హెక్టారులలో వేస్తున్నారు. ఆ పంట వేస్తున్నటువంటి రైతాంగానికి ఎటువంటి నష్టము రాకుండా తప్పకుండా చర్యలు తీసుకుంటామని, అట్లాగే గౌరవ సభ్యులు యిచ్చినటువంటి సూచనలు కూడా స్వీకరిస్తాను. మిర్చి సపోర్టింగు ధర యిప్పించే విషయంలో అందరిది ఒకటే అభిప్రాయం. ఏకాభిప్రాయం, యిందులో భిన్నాభిప్రాయం లేదు. మిర్చి రైతాంగానికి న్యాయం చేకూర్చే విషయంలో భిన్నాభిప్రాయం లేదు. కూర్చుని ఏది చేయడానికి అంటే అది చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మా పరిధి దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్ :— మనకు ప్రతిసారీ క్వశ్చన్ అసెంబ్లీలో రావడం, స్పీచెస్ యివ్వడం, టైం కన్స్యూమ్ కావడం జరుగుచున్నది. కానీ ఫలితం కనిపించడం లేదు. మనకు కావలసింది ఫలితము. అది మెంబర్సు అందరూ అంటున్నది. ప్రతిసారి జవాబు వస్తున్నది. అస్యూరెన్స్‌లు ఇస్తున్నారు. ఫలితం ఏమీ లేదు. కన్సల్టేటివ్ కమిటీలున్నాయి. ఒక మీటింగ్ కూడా లేదు. కన్సల్టేటివ్ కమిటీలలో చక్కని అవకాశాలున్నాయి. అందులో ఎం.ఎల్.ఏ. లకు మంచి అవకాశం వుంది. డిస్కస్ చేస్తే ప్రాబ్లమ్స్ సాల్వ్ అవుతాయి. 9-20 a.m.

దేశములో అగ్రికల్చర్ ప్రొడ్యూస్ తరువాత పరిశ్రమలు రెండవ స్థానములో వస్తాయి. వ్యవసాయదారునికి గిట్టుబాటు ధర రాకుండా పోతున్నది. ప్రతి సంవత్సరం రైతు నష్టపోతున్నాడు. ఎపుడు ఈ పాబ్లెం సాల్వ్ అవుతుంది ? ఎక్కడా సరిగ్గా ఇంప్లిమెంట్ కావడం లేదు. తెచ్చిన లోన్సుపై వడ్డీ పెరుగుతున్నది. అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ ప్రయిస్ పైన, కాటగరీపై జీ—మార్కెట్ ఫెసిలిటీ పైన సమగ్రంగా డిస్కషన్ జరగాలి...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— డిస్కస్ చేసే ముందుగా దీనిమీద పూర్తిగా అధికారులతో, ప్రతిపక్ష పార్టీల నాయకులతో డిస్కస్ చేస్తే ప్రస్తుత మున్న పరిస్థితిపై ఒక అవగాహనకు రావడానికి వీలుంటుంది. అటుపైన డిస్కస్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— 17వ తేదీన మనము కూర్చొని ఒక మీటింగు పెడదాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ముందుగా ఆఫీసర్లతో డిస్కస్ చేద్దాము. చిన్న చిన్న ఇస్యూస్ వుంటే సార్టవుట్ చేయవచ్చు. దానిపైన కంక్లూజన్‌కు వచ్చిన తరువాత మీటింగ్ కన్వీన్ చేస్తే బాగుంటుంది.

శ్రీ మొహమ్మద్ జానీ (గుంటూరు) :— అది సొల్యూషన్ ఏ మాత్రం కాదు. 2 సంవత్సరాల నుండి దీనిపైన చర్చలు జరుగుతూ వుంటే ఇంతవరకు ఏమీ జరగలేదు. హౌస్‌లో డిస్కషన్ జరగాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, తమరు ఎట్లా నిర్ణయిస్తే దానికి కట్టుబడి వుంటాను.

మిస్టర్ స్పీకర్:— 17న మీటింగ్ పెట్టుకుందాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇదివరకు ఏప్రిల్‌లో ఈ సమస్య వచ్చినప్పుడు ఈ సంవత్సరం బ్రహ్మాండంగా పంట పండించినప్పటికీ క్వింటాల్ 400—500 రూపాయలు ధర రావడంలేదని, లక్షల రైతుల కుటుంబాలు దివాలా స్థితిలో వున్నాయి, ప్రభుత్వము ఎందుకు ఈ సమస్యను ఆలోచించలేదని చెప్పడం జరిగింది. మంత్రి గారు ఏది ఏమి చెప్పినా.... (బెల్)

మిస్టర్ స్పీకర్ :— 17న ఆఫ్టర్‌నూన్ రెండు గంటలు గాని నాలుగు గంటలు గాని డిస్కస్ చేద్దాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— 16,17న ఎలెక్టోరల్ రిఫార్మ్స్ మీద బి.ఎ.సి.లో డిస్కషన్ వుంది.

మిస్టర్ స్పీకర్ :— తరువాత పునరాలోచన చేద్దాము. హౌస్‌లోనే డిస్కస్ చేద్దాము.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి:— ఈ సంవత్సరము వేరుశెనగ పంటకు కూడా ధర . . . .

మిస్టర్ స్పీకర్:— అగ్రికల్చరల్ ప్రొడ్యూస్‌ను గురించి డిస్కషన్ వుంటుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— వ్యవసాయ పంటల ధరల గురించి ప్రభుత్వ బాధ్యతగా చర్చిస్తామని అన్నారు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మంత్రి గారికి ఒక సలహా చెబుతున్నాను. దయచేసి, సంక్షేమ కార్యక్రమాలకు పెట్టే డబ్బు చాల వరకు తిరిగి రాదు. అయితే ఈ కార్యక్రమం మీద పెట్టే డబ్బు వడ్డీతోసహా తిరిగి వస్తుంది. కనుక ఎన్ని కోట్లు ఈ కార్యక్రమం మీద పెట్టినా అది రైతుకు తప్పక సహాయం చేసినట్లవుతుంది. దాన్ని మంత్రి గారిని ఎక్సర్‌సైజ్ చేసుకొని రమ్మని అడుగుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— ఒక అంశం మీద ప్రశ్నవచ్చినప్పుడు చర్చ ప్రారంభమై ఆ అంశం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఆ అంశం జనరలైజ్ అయినప్పుడు, ఆ అంశం యొక్క ప్రాధాన్యత పోతుంది. నా మనవి ఏమిటంటే, మిర్చికి సంబంధించి వారి దగ్గర నుంచి సూటి సమాధానము రాకపోవడంతో ఈ ప్రశ్న వేసినముఖ్యోద్దేశము. వ్యవసాయ ఉత్పత్తులని చెప్పి, ఈ ఇష్యూని జనరలైజ్ చేస్తే, "మా సత్తా ఇంతే. మేము చేయగలిగింది ఏమీ లేదు" అని అంటారు చివరకు డెలిగేటివ్ పార్టీ రెప్రజెంటేటివ్స్‌తో కన్‌స్ట్రక్టివ్‌గా చర్చించిన మీదట, ఈసభలో చర్చ జరిగితే బాగుంటుంది అది గనుక జరుగక పోతే ఈ విధంగానేచర్చ జరుగుతూనే వుంటుంది.

మిస్టర్ స్పీకర్:— నేను పార్టీ డెలిగేట్స్‌తో డిస్కస్ చేద్దాం. అయితే డేట్ చెప్పండి ఇప్పుడే, ఎపుడు పెడితే బాగుంటుందో ?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— బి. ఎ. సి. లో ఆలోచిద్దాం.

మిస్టర్ స్పీకర్:— ఎస్.

### Embazzlement of Funds in Co-operative Central Bank, Eluru

23—

*8183-Q.—Sarvasri M. V. Mysoora Reddy and R. Chenga Reddy :—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that Sri G. Ganga Rao, General Manager of Eluru Co-operative Central Bank, West Godavari has embazzled an amount of 15 lakhs of rupees; and

(b) if so, the action taken against him

సహకారశాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :—(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

---

Q. No. 24 (*8342) was postponed.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురము) :— దాదాపు 20 లక్షల రూపాయలు కుంభకోణము జరిగిందని అంటే, మంత్రిగారు 'లేదని, తావు లేదని' సమాధానమిచ్చారు. ఎట్లయినా 'తావు' చూసే విధానము చూడాలి. 1974-77 పిరియడ్‌లో భద్రాచలం కోపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజరు గంగారావు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో బినామీ అప్పులు పెట్టించి, కాశీ పోయారు.
9-30 a.m. 1975లో భార్యా బిడ్డలు చనిపోయినట్లుగా పేపరులో పబ్లిష్ అయిన విషయం వాస్తవమేనా? రాజమండ్రి కోపరేటివ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణగారు బ్రతికి ఉండి తద్దినం పెట్టించుకున్న గంగారావుగారు రికార్డు మార్పు చేసి మరల బ్రతికించి ఆంధ్రప్రదేశ్ స్టేటు కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగిగా చేసిన దానిపై ఏమైనా విచారణ జరిపిస్తారా? వాస్తవమా? 1985-86 ఆడిట్ రిపోర్టు దాఖలా బ్యాంకులో కార్ల ఖర్చు పది లక్షలు రూపాయల పై జరినట్లు చూపించినారు. ఇంతకు ముందు దాదాపు ఒక లక్ష రూపాయి ఉన్నట్లు ఆడిట్‌లో తేలింది. దాని విషయం పై కూడా ఏమైనా విచారణ జరిపిస్తారా? మరి అటువంటి బ్యాంకులో బ్యాంకు మేనేజరుపై మీరు ఏమీ లేదంటున్నారు. దాదాపు సుమారుగా 20 ఆరోపణలు ఉన్నట్లున్నాయి. ఇది మేము చేసి కూడా దాదాపు సంవత్సరం అవుతుందేమో రామకృష్ణుడుగారు మంత్రిగా ఉన్నప్పుడు చేసినాము. ఆయన పాపము మంత్రిగా దిగిపోయినారు. దిగిపోయి ఈ ప్రక్కకు రాలేదుగాని అక్కడే ఉండిపోయారు. మరి ఇంత సమాచారము ఉంటే మీరు ఏమీ లేదని చెబుతున్నారు. ఇటువంటి సమాధానం వస్తే ము ఏమి చేయాలి? ఇది వాస్తవం కాదా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— అధ్యక్షా, ఈ బ్యాంకుకి సంబంధించి బ్యాంకు మేనేజరుకి సంబంధించి రెండు అప్లికేషన్సు రావడం జరిగింది. ఒకటి ఎంక్వయిరీ చేయడం జరిగింది. దాని ఫస్టు ఎంక్వయిరీ రిపోర్టు 28-3-1987 కి వచ్చింది. దాంట్లో అక్కడ జిల్లా కలెక్టరుగారు దానిని ఎంక్వయిరీ చేసి ఈ ఏలిగేషన్సు అన్నీ ఫాల్సు అని చెప్పి పంపడం జరిగింది. అప్లికేషన్సు కూడా ఎనానిమస్ పిటిషన్సు. రామకృష్ణుడు గోపాలరావు అనే ఇద్దరు ఇచ్చినారు. వారి ఎడ్రసులు లేవు. దాని తరువాత కలెక్టరు రిపోర్టులో 28-3-1987 లో అతని పైన ఎలిగేషన్సు లేవు అని వచ్చింది. తరువాత మళ్లీ తిరిగి ఆగష్టులో మళ్లీ ఒక పిటిషన్ రావడం జరిగింది. దాని పైన కూడా సంతకాలు లేవు. అయినప్పటికీ కూడా దాని పైన ఎంక్వయిరీచేయిస్తే సెకండు ఎంక్వయిరీ రిపోర్టు 1-9-1987లో వచ్చింది. మేనేజింగుడైరెక్టర్ ఆప్కాబ్‌కి వెళ్లి స్వయంగా విచారించి దాంట్లో ఈఎలిగేషన్సులో సరి అయినవి లేవు అని చెప్పడంజరిగింది. పోతే బ్యాంకు

పెర్‌ఫార్మెన్సు చూస్తే 1982-83 తరువాత ఇప్పటివరకు 13 కోట్లు నుంచి 42 కోట్ల వరకు దాని పరపతి పెరిగింది. లెండింగు కొరకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా లాభం చూస్తే 3 లక్షల, 60 వేలు ప్రాఫిట్ కావడం జరిగింది. డిపాజిట్టులు 7 కోట్ల నుంచి 17 కోట్ల వరకు పెరిగింది. తరువాత ఆడిట్ చూస్తే ఈ బ్యాంకు ఆడిట్ 1982-83, 1985-86 వరకు ఆడిట్ జరిగింది. 'ఎ' సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది, ఆడిట్ సర్టిఫికెట్. ఇన్ని ఉన్న తరువాత ఇంకా పరిశీలించాలి అని చెబితే ఏమి చేయాలి. మీరు స్పెసిఫిక్‌గా ఏమైనా వ్రాసి పంపిస్తే ఏమి ఉందో, తప్పనిసరిగా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అంత లాభం ఉందని ఇంత పోయినా పరవాలేదనా.

శ్రీ ఎన్. యతిరాజారావు:— నేను బ్యాంకు పెర్‌ఫార్మెన్సు గురించి మనవి చేశాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:—ప్రత్యేకించి ఈ ప్రశ్న వచ్చిందండి; బ్యాంకు పెర్‌ఫార్మెన్సు గురించి కాదు. కేవలం ఆ బ్యాంకు మేనేజరుగారిమీద కొన్ని అవినీతి ఆరోపణలు ఉన్నాయని వేయడం జరిగింది. ఆయన కాశీకి పోయినాడా అని అడిగినాను. పది లక్షల కారుకి ఖర్చులు అయినాయా అని అడిగినాను. వాటిని గురించి ఏమి చెప్పకుండా బ్యాంకు పెర్‌ఫార్మెన్సు గురించి చెబుతున్నారు. తిని దాచి పెట్టుకోవడమా టి.డి.పి. కల్చరు? మేము ఒకటి అడుగుతుంటే ఇంకో సమాధానం చెబుతున్నారు. ఎన్.టి.ఆర్. గారి బుక్‌లో ఉన్నట్లే ఉంది.

శ్రీ ఎన్. యతిరాజారావు:— ఇది మన పాత కల్చర్. కల్చర్ గురించి కాదు నేను మనవి చేసేది. రెండు సార్లు ఎంక్వయిరీ చేయడం జరిగింది. రామకృష్ణుడుగారు కూడా ఎంక్వయిరీ చేయించారు. రెండు సార్లు కలెక్టరుగారు ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఈ ఎలిగేషన్సు అన్ని ఫాల్సు అని చెప్పడం జరిగింది. ఎం.డి. ఆప్‌కాబ్ కి స్వయంగా వెళ్ళి విచారణ చేయడం జరిగింది, ఆయన 1-9-1987వ తేదీన రిపోర్టు పంపించినాడు. ఇవిఅన్ని బేస్‌లెస్ అని పంపించినాడు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :—నేను అడిగినదానికి సమాధానం రాలేదు. వారు బీటింగ్ ఎరౌండు ది బుష్.

శ్రీ ఎన్. యతిరాజారావు :—లేదండీ. అటువంటిదేమీ లేదు.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట్) :—ఈ ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వంలో రిప్రజెంటేషన్ కంప్లయింట్సు బ్యాంకుల విషయంలో ఇచ్చినప్పుడు ఎంక్వయిరీ చేస్తున్నారా, లేదా అర్థం కావడం లేదు. మన ఫార్మర్సు సర్వీస్ కోపరేటివ్ సొసైటీ, నందూరు, వరంగల్లు జిల్లాలో దానిమీద అనేకమంది రైతులు కంప్లయింట్సు యిచ్చారు. ప్రజాపరిషత్తులో ఇస్తే ఇంతవరకు ఎంక్వయిరీ కాలేదు. అక్కడ రికార్డులు

మేనిపులేట్ చేస్తున్నారు, మేనేజరు సుబ్బారావుతో కలిసి. దయచేసి ఇప్పటికైనా ఏమైనా ఎంక్వయిరీ చేయించి వారికి శిక్ష వేస్తారా ? అటువంటి కరప్టు ఆఫీసరు మీద చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు :—దీనికి సెపరేట్ నోటీసు ఇవ్వండి. వ్రాసి పంపించండి నేను తప్పనిసరిగా ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ మహమ్మద్ జాని :—ఈ గంగారావు అనే ఆయన తన హయాములో దాదాపు వందమందికి మించి బినామి పేర్లతో అప్పులు యిచ్చిన మాట ప్రభుత్వానికి తెలుసు. బినామి అప్పులు యిస్తున్నాడు అని అర్జీ పెట్టినా ప్రభుత్వం ఎందుకు ఏక్షన్ తీసుకోలేదు ?

శ్రీ ఎస్. యతిరాజారావు :—ఇప్పటివరకు మాకు వచ్చిన అప్లికేషన్సు రెండు సందర్భాలలో రావడం జరిగింది. వాటిపైన ఎంక్వయిరీ చేసిన తరువాత ఎంక్వయిరీలో ఏమీ లేదు అని చెప్పి జిల్లా కలెక్టరు, ఎం. డి. గారు రిపోర్టు పంపించడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జాని :—నేను ఎలిగేషన్సు చేస్తున్నాను. వంద మంది బినామీ పేర్లతో అప్పులు ఇవ్వడం జరిగింది, ఎంక్వయిరీ జరిపిస్తారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు :—మీరు లిష్టు ఇచ్చినట్లయితే ఆ సొసైటీల పేర్లు అవి వ్రాసి పంపితే ఎంక్వయిరీ చేయిస్తాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :—వేటి మీద ఎంక్వయిరీ చేయించినారో అది టేబిల్ మీద పెడతారా ?

శ్రీ మహమ్మద్ జాని:—ఆయన చేసిన ఎంక్వయిరీ రిపోర్టు స్పీకర్ దగ్గర పెట్టమనండి.

శ్రీ వి. శ్రీరాములు :— పరిజాందుస్సులో ఇచ్చిన కంప్లయింట్సు మంత్రికి రావా?

మిష్టర్ స్పీకర్ :—మీరు వారికి వ్రాసి ఇవ్వండి,

శ్రీ వి. శ్రీరాములు:—మేము ఇవి అన్ని వ్రాసి వారికి ఇస్తాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి):— ఈ ప్రశ్న ఒక బ్యాంకుకి సంబంధించింది గాని జనరల్ గా చెప్పాలి అంటే మన ఆంధ్రప్రదేశ్ లో ప్రతి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోను బినామి ట్రాన్సాక్షన్సు ఉన్నాయి. డిపార్టుమెంటుకి తెలుసు. దీంట్లో ఆఫీసర్లు కూడా చాల మటుకు ఇన్‌వాల్వు అయి ఉన్నారు. తెలియదు అనడం సమంజసం కాదు. ప్రతి బ్యాంకు స్పెషల్ ఆడిట్ చేయించి ఇటువంటి కేసులు డిటెక్టు చేస్తే ఈ బ్యాంకులు ఉపయోగపడతాయి. ఈ బ్యాంకులకు మనము ఎలక్షన్సు పెట్టి అధికారంలో కూర్చున్నంత మాత్రాన కాదు.

అటువంటి బినామి ట్రాన్సాక్షన్స్ వల్ల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫైనాన్సు ఇన్‌స్టిట్యూషన్సు నుంచి అప్పులు రావడంలేదు. ఆగిపోతున్నాయి. బినామి ట్రాన్సాక్షన్సు ఎక్కువ ఉన్నాయి. ఇవి అన్ని బ్యాంకులలోను ఉన్నాయి కనుక స్పెషల్ ఆడిట్ చేయించి వీటిని సార్టు అవుట్ చేసి డిటెక్టు చేసి వారి మీద చర్య తీసుకుంటే ఉపయోగపడుతుంది 40 పర్సంటు వరకు బినామి ట్రాన్సాక్షన్సు ఉన్నాయి. బోగస్ ఉన్నాయి.

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఈ రాష్ట్రం మొత్తం మీద 1545 యీ మిస్‌అప్రొప్రియేషన్‌కి సంబంధించిన కేసులు ఉన్నాయి. 7 కోట్ల 45 లక్షల రూపాయలు దీనికి సంబంధించి ఉన్నవి. ఇవన్ని మొత్తం 1983 ముందు జరిగినవి. వీటన్నింటిమీద మేము తీసుకునే చర్య ఏమిటంటే రాష్ట్ర స్థాయిలో వీటిమీద ఒక ఎంక్వయిరీ కమీషన్‌ను వేయడం జరిగింది. అందులో ఆనందరావు, ఐ.ఏ.ఎస్. కమీషన్ అధ్యక్షులు. సహకార సంఘాల చీఫ్ ఆడిటర్ మాధవరావుగారు చీఫ్ చార్టెడ్ ఎకౌంటెంట్ రవీంద్రనాధ్ టాగూర్ వీరు ముగ్గురితో రాష్ట్ర స్థాయి కమిటీ వేయడం జరిగింది. ఇక డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ. అధ్యక్షులుగా డి.ఎల్.సి.ఓ.మరియు డిస్ట్రిక్టు ఆడిటర్ సభ్యులుగా ఒకకమిటీని యేర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి బినామీ కేసులకు సంబంధించిన వివరాలు నోటిఫికేషన్స్ ద్వారా కోరుతున్నాము. గౌరవసభ్యులు రామచంద్రా రెడ్డిగారు ఏమైనా కంప్లెయింట్స్ ఉంటే ఆనందరావు కమిషన్‌కు పంపించమని కోరుతున్నాము. 9-40 a.m.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—ఎంతమంది యీ అప్పులు ఉన్నారో తెలియ డానికి గాను యిదివరకు మాదిరిగా ఆయా ప్రాంతాలలో డండోరా వేయిస్తే బినామీ ట్రాన్సాక్షన్స్ విషయంలో బయటపడుతుంది. అంతేగాని కంప్లయింట్స్ రావాలంటే కష్టము. మంత్రిగారు కమిటీలు వేసామని చెబుతున్నారు గాని ఆ కమిటీలు మా ప్రాంతాలలో మీటింగులు జరపలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— సభ్యులు కమిటీలకు ఇన్‌ఫర్‌మేషన్ పంపిస్తే ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II) :— ఇపుడు వచ్చిన ఏలూరు కేంద్ర సహకార బ్యాంకులోనే కాకుండా బినామీ కేసులు ఉన్నవి చాలా జిల్లాల్లో ఉన్నవి. గుంటూరు జిల్లాలో కారంపూడిపాడు మండలం కోఆపరేటివ్ అగ్రికల్చరల్ సొసైటీ ప్రెసిడెంటుమీద ఆరోపణలు ఉన్నాయి దానిమీద కలెక్టరు విచారణ చేసారు. కాని దానిమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోలేదు. అట్లాగే తూర్పు గోదావరి జిల్లా, తిర్లంపూడి మండలం వీరవానరం, ప్రెసిడెంటు మీద ఆరోపణలు ఉంటే వాటిమీద చర్యలు తీసుకోలేదు. కారణం ఏమిటి ?

శ్రీ ఎన్. యతిరాజారావు :—వివరాలు వ్రాతపూర్వకంగా తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటాము.

Mr. Speaker:—Question No. 24 is postponed at the request of the Member. For the remaining questions only one supplementary will be allowed.

Sugar Factories in Co-operative Sector

25—

*8055-Q -Sarvasri T. Bhadraiah, G. S. S. Shivaji, K. Yerrannaidu, S. V. China Appalanaidu and S. Venugopala Chary :—Will the Minister for Sugar and Wakfs be pleased to state :

(a) whether there are any proposal to establish new sugar factories under co-operative sector; and

(b) if so, the particulars thereof ?

చక్కెర, వక్ఫ్‌ల శాఖా మంత్రి (శ్రీ ఎన్. ఫరూక్):—

(ఎ) అవునండి.

(బి) చక్కెర సమాఖ్య సాంకేతిక నిపుణులు తయారు చేస్తున్న సాంకేతిక, ఆర్థిక సాధ్యత నివేదిక అందవలసివుంది.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):—మంత్రిగారు సమాధానంలో 'బి'కి సమాధానం చెబుతూ చక్కెర సమాఖ్య సాంకేతిక నిపుణులు తయారు చేస్తున్న సాంకేతిక, ఆర్థిక సాధ్యత నివేదిక అందవలసి వుందని అన్నారు. అంతే కాని కొత్త షుగర్ ఫ్యాక్టరీలు కడుతున్నది లేనిది, తెలుపలేదు శ్రీకాకుళం జిల్లా పాలకొండలో 1981 సంవత్సరంలో ఒక కొత్త షుగర్ ఫ్యాక్టరీ నిర్మించాలని రైతుల దగ్గర నుంచి సుమారు 10 లక్షల రూపాయలు షేర్ క్యాపిటల్ క్రింద కలక్టు చేశారు. గత సారి ముఖ్యమంత్రి గారు అయితేనేమి, సంబంధిత మంత్రి గారు అయితేనేమి యీ పాలకొండ షుగర్ ఫ్యాక్టరీని నిర్మిస్తామని అన్నారు. గత నవంబరు నెలలో ఒక టెక్నికల్ కమిటీ వారు అక్కడ షుగర్ ఫ్యాక్టరీ నిర్మించడానికి తగు వాతావరణం ఉందా లేదా అనేది పరిశీలన చేశారు. పాలకొండలో షుగర్ ఫ్యాక్టరీ కడితే ఆముదాలవలసలో షుగర్ ఫ్యాక్టరీకి దెబ్బ తగులుతుందనే ఆలోచనలో ఉన్నట్లు కనపడుతున్నది అందుకోసమే గత 4 సంవత్సరాల నుంచి యీ ఫ్యాక్టరీ నిర్మించలేదు. వంశధార నారాయణ, నరసాపురం మొదలైన రిజర్వాయర్ల మూలంగా పంటల సమృద్ధి ఉంటుంది కాబట్టి యీ రెండు ఫ్యాక్టరీలు ఉండవచ్చని రిపోర్టు వచ్చింది. కాబట్టి వెంటనే పాలకొండ షుగర్ ఫ్యాక్టరీ నిర్మాణం చేబడతారా ?

శ్రీ ఎన్. ఫరూఖ్ :—పాలకొండలో షుగర్ ఫ్యాక్టరీ నిర్మించడానికి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కాని దీనిమీద ఫీజిబిలిటీ రిపోర్టు అందాలి. షేర్ కాపిటల్ రైతుల నుంచి 3 లక్షల, 40 వేలు రూపాయలు వసూలు చేసింది ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా నారమ్స్ ప్రకారంగా షుగర్ ఫ్యాక్టరీ 2,500 టన్నులు షుగర్ క్రషింగ్ కెపాసిటీ ఉండాలి. 10 శాతం రైతుల నుంచి షేర్ కాపిటల్ క్రింద కంట్రిబ్యూషన్ రావాలి. అంటే దీనికి 2 కోట్ల రూపాయలు రైతుల నుంచి కంట్రిబ్యూషన్ రావాలి. రైతులు ఆ డబ్బును అందిస్తే ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎం. నాగారెడ్డి:—నేను ఒక సజెషన్ చేస్తాను. ఇపుడు మంత్రిగారు సమాధానం చెబుతూ యింకా షుగర్ ఫ్యాక్టరీలు పెట్టడానికి ప్రభుత్వం కన్సిడరేషన్‌లో ఉన్నాయన్నారు. అది సంతోషమే, కాని ఇప్పుడు ఉన్న ఫ్యాక్టరీలు కూడా నడిచేలా చూడాలి. ఎందుకంటే గౌరవమంత్రిగారి నియోజకవర్గంలోని నంద్యాల, ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలోని షుగర్ ఫ్యాక్టరీలు మూతబడి ఉన్నాయి. ఈ షుగర్ ఫ్యాక్టరీలను కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో యింకా ఫ్యాక్టరీలు పెడతామంటే ఎట్లాగు? అసలు రైతులను షుగర్ కేన్‌ను వేసుకోమంటారా లేదా అనేది చెప్పాలి. ఇపుడు షుగర్ ఫ్యాక్టరీలను నడిచేట్లు చూడకపోతే అవి హిస్టారికల్ మాన్యుమెంట్సుగానే ఉండిపోతాయి.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు సభ్యుల సలహాను నోటు చేసుకోండి.

Generating Capacity of Machkund Hydro–Electric Project

26—

*6498–Q.—Sri K. Nageswara Rao:—Will the Minister for Power be pleased to state :

(a) the estimated generating capacity of Machkund Hydro–Electric Project and the ratio in which power is being shared by the Andhra Pradesh and Orissa States ;

(b) whether any changes have been made in the ratio of power sharing between the two States ; and

(c) if so, the reasons therefor ?

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి) :—

(ఎ) 60 శాతం లోడ్ ఫ్యాక్టర్‌తో అంచనా వేసిన ఉత్పాదక శక్తి 100 మెగావాట్లు, 14–1–1946 తేదీ అసలు ఒప్పందం ప్రకారంగా మాచ్‌ఖండ్‌లో ఉత్పత్తి అయిన కడపటి విద్యుత్ శక్తిని 99 సంవత్సరాలపాటు ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలు వరుసగా 70 : 30 దామాషా రేటుతో వినియోగించుకోవడానికి హక్కు కలిగి వున్నాయి.

(బి) 1–4–1979 తేదీ నుండి అమలు జరిగే విధంగా ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య 15–12–1978 తేదీన కుదిరిన అనుబంధ ఒప్పందం ప్రకారంగా, మాచ్‌ఖండ్‌లో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుచ్ఛక్తిలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తమ వాటా నుండి 20 శాతాన్ని విక్రయించడానికి ఆమోదించింది. అయితే, సంవత్సరం మొత్తంలో మాచ్‌ఖండ్‌లో ఉత్పాదన మౌతున్న మొత్తం విద్యుచ్ఛక్తిలో 50 శాతాన్ని మించి ఎట్టిపరిస్థితులలో ఒరిస్సా ప్రభుత్వం తీసుకోరాదనే షరతుకు లోబడి ఆ ఒప్పందం ఉంటుంది.

(సి) మొట్ట మొదట 1946లో ఒరిస్సా రాష్ట్రం విద్యుత్ అవసరాలు చాలా తక్కువగా ఉండేవి. 1967–68 మధ్య కాలంలో వారి అవసరాలు

పెరిగాయి. పూర్వపు మద్రాసు ప్రభుత్వానికి మాచ్‌ఖండ్‌లో ఉత్పాదనమౌతున్న విద్యుత్‌లో బదిలీ చేసిన 20 శాతాన్ని తిరిగి తీసుకోవాలని వారు వివిధ రీతుల్లో కృషి చేస్తున్నారు.

9-50 a. m. శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :—అధ్యక్షా, 1946లో రెండు రాష్ట్రాలు కలిసి నిర్మించుకొన్న ప్రాజెక్టు ఇది. ఆనాడు ఆంధ్ర రాష్ట్రానికి 50 శాతం, ఒరిస్సా రాష్ట్రానికి 50 శాతం చొప్పున తీసుకొనడానికి ఒప్పందం కుదుర్చుకొన్నారు. తరువాత వారు మాకు ఇంత విద్యుచ్ఛక్తి అవసరంలేదు, 20 శాతం మీకు ఇస్తామని అనడం జరిగింది. అంటే 70 శాతం ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చి 30 శాతం ఒరిస్సావారు తీసుకొన్నారు. మనం తీసుకొన్న ఈ 20 శాతానికి ఎంత రాయల్టీ చెల్లిస్తున్నామో చెప్పాలి. ఆ తరువాత మాకు విద్యుచ్ఛక్తి అవసరం వుంది కాబట్టి మా 20 శాతం విద్యుత్తు మాకు ఇవ్వాలని వారు అంటే మళ్లీ 1978లో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. వారికి ఇచ్చిన 20 శాతం విద్యుచ్ఛక్తి విషయంలో మనం యూనిట్‌కు ఎంత వసూలు చేస్తున్నామో చెప్పాలి. ఇక 20 శాతం వాళ్లకు ఇచ్చే ఒప్పందం ఎన్ని సంవత్సరాలదాకా వుంది ?

శ్రీ ఎన్. రామిరెడ్డి :—ఒరిజినల్ ఒప్పందం ప్రకారం రెండు రాష్ట్రాలకు 50, 50 శాతం చొప్పున వుండింది. కాని వారికి అంత విద్యుత్తు అవసరం లేనందున 20 శాతం విద్యుత్తును 99 సంవత్సరాలపాటు మనకు ఇవ్వడానికి అంగీకరించారు, వారు ఇచ్చే విద్యుత్తుకు కిలోవాట్‌కు 20 రూపాయల చొప్పున రాయల్టీ ఇవ్వడానికి మనం ఒప్పుకొన్నాం. అది ఆపరేషన్‌లోకి వచ్చాక 30 సంవత్సరాలదాకా ఎగ్రిమెంట్ వుంటుంది, తరువాత రెన్యువల్ చేయడానికి కూడా అంగీకరించారు. ఆ రెన్యువల్ డేట్ 1985 వరకు వుండింది కాని అంతకు పూర్వమే, 1978లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకొని వారు ఇచ్చిన 20 శాతాన్ని తిరిగి వారికి విక్రయించడానికి ఒప్పుకొన్నారు. ఒక యూనిట్‌కు 8 పైసల చొప్పున ఇవ్వడానికి మనం అంగీకరించాము.

## Grants given by National Khadi Commission

27—

*8391-Q.—Sri Mohd. Jani:—Will the Minister for Small Scale Industries be pleased to state:

(a) whether National Khadi Commission has sanctioned any grant for Industries in our State; and

(b) if so, the grants given during 1987-88 ?

చిన్నతరహా పరిశ్రమలు, జౌళి శాఖా మంత్రి (శ్రీ కె. రామచంద్రరాజు):-

(ఎ) అవునండీ.

(బి) ఖాదీ, గ్రామ పరిశ్రమల కమీషను, ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డుకు 1987-88 సంవత్సరానికి రూ. 58.51 లక్షల పైకాన్ని కేటాయించింది.

శ్రీ మహమ్మద్ జాని :—ఈ 58.51 లక్షలు ఏ ఏ జిల్లాలలో ఖర్చు పెట్టారు ? ఎంతమంది లాభం పొందారు ? ఇకపోతే గుంటూరు జిల్లాలో నిధులు లేకపోవడంవల్ల గుంటూరు ఖాదీ బోర్డులో వందలాది అప్లికేషనులు పెండింగులో ఉన్నాయి అవి క్లియర్ చేయిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరాజు :— ఈ గ్రాంట్ 23 జిల్లాలకు కూడా కేటాయించడం జరిగింది. గుంటూరు జిల్లాకు 2 లక్షల 15 వేల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు గుంటూరు జిల్లా నుండి వచ్చిన అప్లికేషన్స్ అన్నింటికి గ్రాంట్ పరిధిలో సాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జాని :— 23 జిల్లాలకు ఇచ్చామన్నారు. ఏ ఏ జిల్లాలకు ఎంత భాగం ఇచ్చారు ? ఎంత మంది లాభం పొందారు ? గుంటూరు జిల్లాలో వందలాది అప్లికేషన్స్ పెండింగులో వుండడానికి గల కారణం ఏమిటి ? వాటిని క్లియర్ చేస్తారా ? అన్నది నా ప్రశ్న.

శ్రీ కె. రామచంద్రరాజు :—శ్రీకాకుళం జిల్లాకు లోన్ క్రింద 14 లక్షల 71 వేలు, గ్రాంట్ క్రింద 2 లక్షల 25 వేలు ఇవ్వడం జరిగింది...

మిస్టర్ స్పీకర్ :—వివరాలు టేబుల్‌పై పెట్టండి.

శ్రీ మహమ్మద్ జాని :— గుంటూరు జిల్లాకు 2 లక్షలు ఏ ప్రపోర్షన్‌లో కేటాయించారు ?

శ్రీ కె. రామచంద్రరాజు :—గుంటూరు జిల్లాకు లోన్ క్రింద 30 లక్షల 98 వేలు, గ్రాంట్ క్రింద 2 లక్షల 15 వేలు సాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జాని :—ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలలో ఎంతమందికి లాభం చేకూర్చారో చెప్పవచ్చుకదా ?

Mr. Speaker :— I am asking the Minister to place everything on the Table of the House. You must be satisfied.

## Supply of Beach Landing Fibre Boats

28—

*8097-Q.—Sarvasri M. V. Krishna Rao, G. A. Suryanarayana, T. Bhadrayya and R. S. D. P. Appala Narasimha Raju:—Will the Minister for Animal Husbandry and Fisheries be pleased to state :

(a) the number of Fishermen Co-operative Societies to which beach landing fibre boats were supplied so far ; and

(b) whether it is a fact that many of the said boats have become unserviceable ?

పశుసంవర్ధక శాఖా మంత్రి (శ్రీ ఆర్. సత్యనారాయణ) :—

(ఎ) 19 సంఘాలకు సరఫరా చేయడమయింది.

(బి) లేదండీ.

శ్రీ యం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురము):—అధ్యక్షా, ఫైబర్ బోట్స్ సప్లయి చేయడంలో సబ్సిడీ ఎంత ? రాష్ట్రంలోని ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీలన్నింటికీ ఫైబర్ బోట్స్ ఇచ్చే ప్రతిపాదన ఉందా? ఆ ప్రతిపాదన వుంటే ఎంతకాలంలో సప్లయి చేస్తారు ?

శ్రీ ఆర్. సత్యనారాయణ :—ఒక ఫైబర్ బోట్ 1 లక్షా 22 వేలు అవుతుంది. అందులో సబ్సిడీ 61 వేలు, రూపాయలు 54,900 లోన్‌గా ఇస్తారు. 10 సంవత్సరాలలో తిరిగి రాబట్టు కొంటారు. దానికి వడ్డీ 11.75 శాతం. ఇక 6,100 రూపాయలు బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ చెల్లించవలసి వుంటుంది. ఈ విధంగా మొత్తం లక్షా 22 వేలు అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని సొసైటీలకు ఈ పథకం విస్తరించాలనే ఆలోచనఉందని మనవిచేస్తున్నాను.

Role of Police Officers in cases under Essential Commodities Act

29—

*6670-Q.—Sarvasri Ch. Vidyasagar Rao, A. Narendra, B. Bal Reddy and N. Indrasena Reddy :—Will the Chief Minister be pleased to state :

(a) whether the third additional Metropolitan Session Judge cum-special judge for trial of cases under the essential commodities Act, observed that in most cases the superior police officers were not evincing any interest right from the stage of investigation till the conclusion of the trial ; and

(b) if so, what steps the Government propose to take in the matter ?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఎం. గోపాలకృష్ణ) :—(ఎ) అవునండీ.

(బి) రెండు కేసులలో అంటే సిమెంటు కల్తీ మరియు పామొలిన్ తరలింపు కేసులలో—(ఎస్.టి.సి. నెం. 42/85, 49/85) కేసులలో అప్పటి 3 వ అడిషనల్ మెట్రోపాలిటన్ జడ్జి—నిత్యావసర వస్తువుల చట్టం స్పెషల్ జడ్జి అయిన శ్రీ ఎ.వి. కోటేశ్వరరావు ఈ విధమైన అభిప్రాయాన్ని చూచాయగా వ్యక్తం చేశారు. కాని ఆయన ఉన్నత పోలీసు అధికారులు ఏ దశలో దర్యాప్తుకు సంబంధించి, లేదా విచారణకు సంబంధించి శ్రద్ధ చూపలేదో నిర్దిష్టంగా చెప్పలేదు. వాస్తవానికి విజిలెన్సు అధికార్లు దర్యాప్తు దశలోను, కేసుల విచారణ దశలోను ఎంతో శ్రద్ధ కనబరుస్తున్నారు. ఉన్నత పోలీసుఅధికార్లు

చాలమటుకు ప్రతి కేసు దర్యాప్తులోను, విచారణలోను తమంత తాముగా పాల్గొంటున్నారు. దాడి జరిపిన వెనువెంటనే, వారు ఆ వ్యాపార ఆవరణకు వెళ్ళి, దర్యాప్తుకు సూచనలిస్తారు. రికార్డులను పరిశీలించి, అర్హమైన కేసులలో ప్రాసిక్యూషనుకు ఉత్తరువు చేస్తున్నారు. ఆ జడ్జి వ్యక్తం చేసిన అభిప్రాయాలు సాధారణమైనవి గనుక, ఎటువంటి నిర్దిష్టమైన చర్య తీసుకోనవసరం లేదు. అయితే క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి, ప్రాసిక్యూషను సక్రమంగా జరిగేటట్లు చూడడానికి వీలుగా విమర్శలకు ఎటువంటి తావు యివ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆ అధికారులకు యిదివరకే ఆదేశాలు జారీ చేసింది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్):— అధ్యక్షా, నీతి నిజాయితీ పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం వ్యాపారస్థులపైన విజిలెన్స్ కేసులు పెట్టినందువల్ల భారత దేశంలోనే పేరు ప్రఖ్యాతులు గడించింది. కాని కేసులు పెట్టబడిన రిలో శిక్షింపబడిన వారు ఎంతమంది ఉన్నా బాధకారులేమో సజాయిషీపలని చెప్పుకొంటున్నారు. విజిలెన్స్‌లో పనిచేసే క్రిందస్థాయి అధికారులు ఒక్కొక్క వ్యాపారస్థుడి నుంచి వెయ్యి నుంచి 1500 రూపాయల వరకూ వసూలుచేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—(మంత్రిగారిని ఉద్దేశించి) బద్దం బాల్ రెడ్డిగారు చెప్పిన దానిలో కొంత వాస్తవం ఉంది. మీరు ప్రాసిక్యూషన్స్ చేయడం జరుగుతోంది కాని కన్విక్షన్స్ ఎక్కువగా జరగడంలేదు. మీ ఇష్టం వచ్చినచోట రెయిడ్ చేస్తున్నారు. సీజ్ చేస్తున్నారు, కాని ఫాలోఅప్ ఆక్షన్ జరగడంలేదు. కన్విక్షన్‌కు ఛార్జిషీట్‌కు మధ్య ఏమి లోపాయికారీ వ్యవహారం జరుగుతోందో ఆలోచించాలి. We are not going to justify the officers who are indulging in corruption. అది మనం చేసే అవసరం లేదు. ఇక్కడ మనం సమావేశాలు పెట్టుకొని చర్చిస్తున్నా అది తగ్గడం లేదు. You need not defend the officers. రోజూ చూస్తూనే ఉన్నాం, అవినీతి జరుగుతూనే ఉంది. అందువల్ల ఆ జడ్జిగారు చేసిన కామెంట్స్‌ను అంత ఈజీగా తీసుకోకుండా అసలు వాస్తవాలు ఏమిటో కనుక్కోండి.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— అధ్యక్షా, కొంతవరకు మీ అభిప్రాయముతో 10-00 a.m.
ఏకీభవిస్తున్నాను. వ్యాపారవర్గాలవారు కొంత మామూలు ఇచ్చే అలవాటు గతంలో ఉండడంవల్ల కంటిన్యూ అవుతున్నది. కాని ఈనాడు మేము 1983లో పట్టుకొన్న మొత్తం కేసుల్లో 61 శాతం కన్విక్షన్స్ ఇవ్వడం జరిగింది. 1984 లో 78 శాతం కన్విక్షన్ 1985 లో 79 శాతం; 1986 లో 80 శాతం కన్విక్షన్ ఇవ్వడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలోకూడా విజిలెన్సు కేసెస్ పట్టుకున్న సంఖ్యను బట్టి తెలుస్తున్నది - ఇంత పెద్ద సంఖ్య ఏ రాష్ట్రంలో లేదు. కొన్ని ప్రాంతాల్లో, కొన్నిచోట్ల వ్యాపారవర్గాలవారు ఇస్తున్నది, కొంత లబ్ధి పొందుతున్న మాట వాస్తవమే. దానిపై కూడా నిర్దుష్టమైన ఆరోపణలు ఇస్తే అధికారులపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :— ఎంక్వయిరీ చేయించండి ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అలాగేనండి.

Sri P. Ramchandra Reddy:—That report may be about the conviction, They won't pursue the matter. That may be 80%. May be confiscation by the Joint Collector.

Mr. Speaker:—We will get all the details.

Seizure of Food Grains by M.R.O., Sullurpet

30—

*8378-Q.—Sarvasri C. Vittal Reddy and G. Yadagiri Reddy:— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Mandal Revenue Officer of Sullurpet has seized 215 bags of grains at Kudiri Tippa (Kandriga) B.C. Colony near Sullurpet in Nellore District on 9-8-1987 while attempting to export to Tamilnadu ; and

(b) if so, the action taken in the matter ?

శ్రీ యం. గోపాల కృష్ణ :—

(ఎ) సుళ్లూరు పేట మండల రెవిన్యూ అధికారి 8-8-1987 తేదీ అర్ధరాత్రి తమిళనాడుకు దొంగ రవాణా చేయడానికిగాను నిల్వ ఉంచిన 217 బస్తాల ఐ. ఆర్. 20 ధాన్యాన్ని పట్టుకొన్నారు.

(బి) నిత్యావసర వస్తువుల చట్టంలోని 6-ఎ విభాగం క్రింద ఈ కేసు నెల్లూరు జాయింటు కలెక్టరు వద్ద విచారణలో ఉంది.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ఎవరండి ? వారి పేర్లు చెప్పండి? వారిని అరెస్టు చేశారా? కేసెసు జాయింటు కలెక్టరు దగ్గర నడుస్తున్నాయని చెప్పారు. అరెస్టు చేసి వెంటనే చర్య తీసుకోవడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎం. గోపాల కృష్ణ :—అధ్యక్షా, కుదిరి తిప్ప, (కంద్రిగ) ఇది ఒక బి.సి. కాలనీలో అర్ధ రాత్రి 8-8-1987న 217 బస్తాలు అక్కడి ఎం.ఆర్.వో. గారు సీజ్ అవుట్ చేసి పట్టుకున్నారు. కాని, ఆ గ్రామంలో నేరస్తులు ఎవరని ఎంక్వయిరీ చేస్తే ఎవరూ ముందుకు రాలేదు. కాబట్టి, దాన్ని అన్‌క్లెయిమ్ ప్రాపర్టీగా తీసుకోవడం జరిగింది. తరువాత 1-10-87 తారీఖున 7గురు వ్యక్తులు ఇది మా రైతుది, మా స్వంత ధాన్యమని జాయింటు కలక్టరు దగ్గర పిటిషన్ పెట్టుకోవడం జరిగింది. జాయింటు కలక్టరుగారు ఎంక్వయిరీ చేస్తున్నారు. రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుని చర్య తీసుకోవడం జరుగుతుంది.

Mr. Speaker :–Questions and answers are over.

## Business of the House

Mr. Speaker:–Mr. Srinivasul Reddy, I am permitting you to make a statement. I am going to a detailed ruling. After that, you can do it.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—మీరు ఓరల్‌గా చెప్పినా చాలుసార్.

Mr. Speaker:—I have finally decided to give a detailed ruling because it involved important points. After that, I will permit you to make a statement. So, there should not be any objection for you.

(ఇంటరప్షన్)

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి :—304 క్రింద ఏ.పి. డేరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌లో ఒక సంవత్సరంలో రూ. 6 కోట్లకు పైగా నష్టం కలిగింది. రాష్ట్రంలో ఉన్న పాడిపరిశ్రమదారులు ఇబ్బంది పడుతున్నారు. చర్చజరగాలని నోటీసు 304 క్రింద ఇవ్వడం జరిగింది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—ప్రివిలేజ్ మోషన్ గురించి....

మిస్టర్ స్పీకర్:—ఐ విల్ లుక్ ఇన్‌టు ఇట్.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి:—మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతులందరూ కూడా ఇబ్బంది పడుతున్నారు. అదే రకంగా భయపడుతున్నారు. సిటీలో ఉన్న వారికి ధర పెరిగింది. ఫ్యాక్టరీలో నష్టంవస్తుంది. దాని విషయంలో....

Mr Speaker:–You come to my chamber and make your case.

(శ్రీ ఎ. ధర్మారావు గారు ఒక లెటరును స్పీకరుగారికి సమర్పించడం జరిగింది.)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):—ప్రివిలేజ్ మోషన్ ఎగనిష్టు వై. ఎస్. రాజశేఖర రెడ్డి.

మిస్టర్ స్పీకర్:—ఐ విల్ లుక్ ఇన్‌టు ఇట్.

(ఇంటరప్షన్స్)

ఒకరు ఒకరు అడిగితే సమాధానం చెపుతాను. అష్టావధానం, శతావధానం చేసే ఓపిక నాకు లేదు. అర్డరుగా ఉంటే అందరికీ సచ్చచెప్పగలుగుతాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాదు).— రాష్ట్రంలో పవర్ షార్టేజ్ ఉంది. దాని వల్ల లక్షలాది కార్మికులు నష్టపోతున్నారు. లేఆఫ్‌లు ప్రకటించడం జరుగుతున్నది. ఇండస్ట్రీస్ మూతపడడం జరుగుతుంది. దాని గురించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? కొన్ని ఇండస్ట్రీస్—గుంతకల్ ఫ్యాక్టరీ, స్పిన్నింగ్ మిల్ లాకౌట్ చేశారు. క్రిషి ఇంజన్ ఫ్యాక్టరీవారు లాకౌట్ చేశారు. ఇవన్నిటితో కార్మికులకు ఆందోళనకరంగా ఉంది. 804 క్రింద ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—పవర్ గురించి ఐ హోప్ ఆల్ రెడి ఎడ్మిటెడ్ క్వశ్చన్.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:—మంచి నీటిని గురించి ఊరేగింపుగా వస్తున్నారు. నగర కాంగ్రెసు కమిటీ తరఫున నీటి గురించి మరియు నీటి రేట్లు పెంచారు, కృష్ణానది జలాలు తీసుకురావాలా అనే సమస్య పై ఊరేగింపుగా వస్తున్నారు.

శ్రీ మహ్మద్ జాని:—గత వారంలో జరిగిన గుంటూరు ఉపఎన్నికలో ప్రజాస్వామ్యం నిలువునా ఖూనీ చేసిన సంఘటన పై హోంమంత్రిగారు చీఫ్ మినిష్టరుగారు ఏకంగా అఫిషియల్ మెషినరిని మిస్‌యూజ్ చేసిన దానిమీద వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాము. దానికి కనీసం కారణాలు కూడా చెప్పకుండా మరి తిరస్కరించినట్లు నోటీసు పంపించారు. దానికి కారణాలు తెలియచేయవలసిందిగా మనవి చేస్తున్నాను. బాహాటంగా హోం మంత్రిగారు మా జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగాన్ని స్వంతంగా వాడుకున్న సంఘటన మీద అడిగాము. ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసిన సంఘటన.........

( యింటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ : — నతింగ్ గో ఆన్ రికార్డు, అయాం నాట్ ఎలౌయింగ్ ఎనీ తింగ్. రిజల్ట్సు కూడా వచ్చాయి దాని గురించి ఇంకా ఏమిటి ?

శ్రీ ఎ. ధర్మారావు :— మిస్‌యూజ్....

మిస్టర్ స్పీకర్ :— రికార్డుల్లోకి రాదు.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :— ఇంతకు మునుపు శాసనసభలో శ్రీ వేణుగోపాలచారి మీద, చంద్రబాబు నాయుడుగారి మీద లంచం ఇచ్చారని చెప్పి ఒక ఆరోపణ చేసినప్పుడు ఈ శాసన సభలో సిట్టింగ్ హైకోర్టు జడ్జి చేత విచారణ జరిపిస్తామని ఒక ఎస్యూరెన్సు ఇచ్చారు. దాని మీదట హైకోర్టు జడ్జి కాదు కదా, రిటైర్డ్ న్యాయమూర్తిని వేసినట్లు పేపర్‌లో చూసి ప్రివిలేజ్
10-10 a. m. మోషన్ యిచ్చాము.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం నేను చూస్తాను. అన్ని విషయాలకూ యిప్పుడు టైమ్ లేదండి. ఇది జీరో అవర్. మీకు యిచ్చిన అవకాశాన్ని మీరు దుర్వినియోగం చేసుకోకండి.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేస్తామని అన్న అర్థములో ప్రధాన మంత్రి చేసిన ప్రకటన గురించి ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల సందర్భంలో, ఆఖరుకు పోలీస్ సబ్ యిన్‌స్పెక్టర్లను కూడా బెదిరిస్తూ కేంద్ర హోం మంత్రి చేసిన ప్రసంగాల విషయంలో...

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ వైపు నుండి షేమ్ షేమ్ అంటూ కేకలు)

కూడా మీ దృష్టికి తీసుకు వచ్చాము. అవి ఏమైనాయని అడుగుతున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ :— సిగ్గు లేదు. సిగ్గు శరం రెండూ లేవు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, మేము రెండు మోషన్స్ యివ్వడం జరిగింది. ఒకటి ప్రివిలేజ్ మోషన్. నిన్న తమరు రూలింగ్ యిచ్చిన తరువాత కూడా హౌస్ ఎడ్జర్న్ చేసిన సందర్భంగా....

మిస్టర్ స్పీకర్ :— మేము రిసీవ్ చేసుకున్నాము. చూస్తున్నాము. కంటెంట్స్ కూడా చదవకుండా ఏమి చేయాలి? హౌస్ యొక్క బిజినెస్‌ను జరగనివ్వండి

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— రాష్ట్రానికి సంబంధించి, ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కేంద్ర పరిధిలో లేకపోయినా తమ హక్కుగా భావిస్తూ, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన విషయంలో కేంద్ర హోం మంత్రి శ్రీ బూటాసింగ్ వచ్చి చాలా అధ్వాన్న స్థితిలో స్టేట్‌మెంట్ యివ్వడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోస్తామని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మేము యిచ్చిన నోటీస్ ఏమి అయింది?

(ఇంటరప్షన్స్)

దాని మీద చర్చ జరగవలసిన అవసరం వుంది. ఇది కేంద్ర, రాష్ట్రాల సంబంధాలకు సంబంధించిన విషయం.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—I am not allowing anything. నేను అనుమతించే వరకు మాట్లాడకండి. జానీ గారూ, మీరేదో సిగ్గు, సిగ్గు అంటూ మాట్లాడారు. ఎవరి సిగ్గు వారికి వుంది. మీ సిగ్గు మీకు వుంది, వారి సిగ్గు వారికి వుంది. మీరు అలా మాట్లాడ కూడదు. నేను జానీ గారికి మైక్ ఇవ్వద్దన్నా. జానీ మాట్లాడడం మానడు కదా.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, మంత్రులే లేచి మాట్లాడుతుంటే, మేము ఏమి చేయాలి?

శ్రీ డి. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ పరిస్థితులలో, ఈ దేశంలో ప్రజాస్వామ్యం వుంటుందా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—Unless I permit, nothing will go on record.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, ఏ పార్టీ వారు మాట్లాడినప్పటికీ 'బుద్ధి లేదు' 'సిగ్గు లేదు' మొదలగు పదాలను ఎక్స్‌పంజ్ చేయండి.

డా. యం. వి. మైసూరారెడ్డి :—మాకు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వెంకటపతిగారు కూడా అక్కడి (తెలుగుదేశం పార్టీ) సంబంధంతో మాట్లాడుతున్నాడు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—I feel that I am exausted. Every time you are creating so much of commotion and noise in the House. How long this will continue. When I said that I am going to make an announcement...... ..

(Interruptions)

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, నేను కూడా 804 క్రింద నోటీస్ యిచ్చాను.

Mr. Speaker :—I have already disallowed it. I have also suggested that it has to come by some motion which I am entitled to allow. The best thing is, let a resolution be moved by a private member, I will consider.

Sri K. Vidyadhara Rao (Chintalapudi) :—Sir, I have given a resolution.

Mr. Speaker :—Please come to my chamber and find out the position.

Sri P. Ramachandra Reddy :—Sir, Mr. Buta Singh is the Home Minister of India. Parliament is there and the Telugu Desam Party is the Opposition Party there. Let that party raise the issue in Parliament. Why here ?

Mr. Speaker :—I have permitted to bring it as a private resolution.

Sri D. K. Samarasimha Reddy (Gadwal) :—Sir, I haye given a notice pertaining to the murder in Mahboobnagar on 11th Evening. It may be posted for to-morrow.

Mr. Speaker :—Please come to my chamber ; we will discuss. Even if I disallowed it, make out a case, I will allow it. వెంకటపతిగారూ, మీరు చెప్పిన విషయంలో నేను అడ్మిట్ చేశాను.

Sri V. Rambhupal Chowdary (Karnool) — Sir, Under K.C canal, the farmers are not getting water raby. ఇది వరుసగా మూడవ సంవత్సరం. రైతులకు సంబంధించిన విషయం కాబట్టి అడ్మిట్ చేయవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— మా ఛాంబర్స్‌కు వచ్చి మాట్లాడండని చెప్పిన తరువాత కూడా అదే చెబితే ఎలా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, మేము నోటీస్ యిచ్చాము.

Mr. Speaker : —Come to my chambers and make out a case. Even if I have already rejected, plead your case, I will allow.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :— సాయంత్రం డ్రాట్ మీద డిస్కషన్ 10-20 a. m.
ఉంది. గౌరవనీయులైన అగ్రికల్చర్ మినిస్టర్ గారితోపాటు, ఇరిగేషన్ మినిస్టర్ గారు కూడా వస్తే వారు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— హైదరాబాదు సిటీకి మంచి నీళ్ల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం ఇస్తాము అన్నారు ఇంతకుముందు. ఇంతవరకు పరిష్కారం కాలేదు. దీనికొరకు 304 క్రింద కూడా ఇచ్చాము. తెలుగుదేశం పార్టీ వారికి, కాంగ్రెస్ పార్టీ వారికి, అందరికి ప్రధానమైనది మంచినీటి సమస్య. అది కన్సిడర్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— నా ఛాంబర్‌కి రండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— సాయంత్రము డిస్కషన్ ఉంది. ఆర్.డి.ఎస్. కెనాల్ విషయం ఉంది రేపు రబీకి వాటర్ ఇవ్వడానికి అడిగాము. ఇరిగేషన్ మంత్రిగారిని ప్రిపేర్ అయి రమ్మనండి, మళ్లీ తెలియదంటే కాదు.

Mr. Speaker : —Yes. He will be prepared.

## MATTER UNDER RULE 304

re : Death of Mallela Babji in a lodge at Vijayawada.

శ్రీ వి. మోహనరంగారావు (విజయవాడ) :— అధ్యక్షా, గత నెల 30వ తారీఖున జరిగిన మల్లెల బాబ్జీ ఆత్మహత్య ఏదయితే ఉందో......

(ఇంటరప్షన్స్)

29 రాత్రి, 30న ఉదయం మాకు తెలిసింది. ఈ రాష్ట్రములో అత్యంత సంచలనాన్ని సృష్టించిన ఈ బాబ్జీది హోమిసైడ్ లేక సూయసైడ్ అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది. దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం యొక్క సమాధానం ఇచ్చి ఉంటే ఇన్ని అనుమానాలకు, అపోహలకు అవకాశం ఉండేది కాదు. దీనికి ప్రధాన కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద, దాని వెనకాల ఉన్న కొందరి వ్యక్తుల మీద కొన్ని ఆరోపణలు ఉన్నాయి. వారు

ఎక్కడ బయటకు వస్తారో అని జాప్యం చేశారని ప్రజలలో అపోహాలు, అనుమానాలు ఉన్నాయి. పోతే మల్లెల బాబ్జీ అనే వ్యక్తి ఎవరు అంటే అందరికి తెలిసిన వ్యక్తే. 1984 జనవరి 9న మహానాడులో గౌరవనీయ ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారిపై హత్యా ప్రయత్నం నేరం క్రింద ఆయన అరెస్ట్ కాబడ్డం, ఆ తరువాత నాటకీయంగా బైటపడడం అందరికి తెలిసిన విషయమే.

(ఇంటరప్షన్స్)

మహానాడు కాకపోతే సంవత్సరీకమో, సంవత్సరమో అనండి. జనవరి 9న జరిగిన కార్యక్రమంలో మల్లెల బాబ్జీకి వి. ఐ. పి. పాస్ జారీ చేసి నాదెండ్ల భాస్కర రావుగారి ప్రక్కన కూర్చోపెట్టి ఆగా నగారు పొడిచినట్లుగా ఒక నాటకం అల్లడం, అది కోర్టులో విచారణకు వచ్చినప్పుడు, ఆయనగారు తగిలిన వేలికి బేండేజ వేసి టి. వి. లో దానిని ఒక ప్రదర్శనలా చూపించి దానికి ఉపేంద్రగారు ఖండిస్తూ ఇది కాంగ్రెస్ వారి కుట్ర అని చెప్పి చెప్పారు.

(ఇంటరప్షన్స్)

వారు ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. గుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తడుముకొంటున్నారు. ఈ కేసులో నాటకీయంగా ఆరేడుమంది సాక్షులు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :— దీనికి రిలవెంట్ మాత్రమే చెప్పండి.

శ్రీ వి. మోహనరంగారావు :— దీనికి రిలవెంటే చెపుతున్నాను. లేక పోతే ఎక్స్పంజ్ చేయవచ్చు. నేను ఆధారాలు కూడా చూపిస్తాను. నేను ఆధారాలు చూపించాక వారు తలెక్కడ పెట్టుకుంటారో నాకు తెలియదు.

(Interruptions)

(Sri K. Vidyadhar Rao Rose to speak)

(Interruptions)

Mr. Speaker :– If 10, 15, 20 Members rose at a time and go on telling something, I will not be able to hear anything. You must take my permission first before you speak. I request you all to maintain silence I Will hear Mr. Vidyadhar Rao first. మీరు చెప్పదల్చుకున్నది ఏమిటి?

Sri K. Vidyadhar Rao :– The notice given by the Member pertains to the death of Mallela Babji. How is it relevant the events that have taken place in the Mahanadu and also the events that have come in the T. V. ?

శ్రీ వి. మోహనరంగారావు :— రిలవెంట్ గా లేకపోతే మీరు మొత్తం రికార్డుల్లోంచి తీసివేయవచ్చు. వారికి కూడా 304లో అవకాశం ఇచ్చారు. వారి వెర్షన్ చెప్పుకోడానికి అవకాశం ఉంది. ఈ రకంగా ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎవరూ భయపడలేదు. భయపడవలసిన అవసరం లేదు

శ్రీ వి. మోహనరంగారావు :—అలాంటి దానికి భయపడే రకాలుకాము మేము. బయట చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు :— నిన్న ఒక మెంబర్ మాట్లాడుతూఉంటే ఇంకొకరు మాట్లాడకూడదని వారే చెప్పారు. చెప్పిన వారే ఉల్లంఘిస్తున్నారు. నేను పూర్తి చేయకుండా డిస్టర్బెన్స్ ఏమిటి?

(Interruptions)

Mr. Speaker:— I request you all to co-operate with me. Otherwise, I cannot conduct the House.

శ్రీ కె. విద్యాధరరావు :— మీరు రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :— రంగారావుగారికి ముందే చెప్పడం జరిగింది. I have already told him.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : గౌరవ సభ్యుడు 304 రూల్ క్రింద మీ పర్మిషన్‌తో మాట్లాడుతున్నారు సభ్యులెవరైనా ఆయనని ఇంటరప్ట్ చేయడం మంచి పద్ధతి కాదు మీ పర్మిషన్ తీసుకొని ఎవరైనా మాట్లాడాలి. వారే, వారేదో మాట్లాడితే మాట్లాడారు. మంత్రులు, విప్‌లు కూడా లేచి అరవడం ఇదెక్కడి సంప్రదాయం, ఇదెక్కడి కల్చర్? 10-30 a. m.

( ఇంటరప్షన్ )

మంత్రులు, విప్‌లు ఈ రకంగా జోక్యం చేసుకొని ఇంటరప్టు చేయకూడదు. కనీసం పార్లమెంటరీ, జ్యుడిషియల్ ప్రాక్టీస్‌లలో వారు రిఫ్రెషర్ కోర్సులు తీసుకోవాలి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు సభాసంప్రదాయం లేకుండా అల్లరి చేసే వారెవరు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— రంగారావుగారూ, మిమ్మల్ని నేను ఆపడం లేదు. మీరు చెప్పేదానిని ఇంటరప్ట్ చేయడం లేదు. చెప్పేదానిలో పరిమితికండి.

సబ్జెక్టు మాటర్ ఇంపార్టెన్స్‌ని హైలెట్ చేయండి. ఆ ఈవెంట్స్ అందరికి తెలుసు. మీరు ఏమి చెప్పదలచుకొన్నారో నాకు తెలుసు. అది ఇప్పుడు అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. మోహనరంగారావు :— నేను చెప్పేది రెలవెంటే.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—అతను పూర్తిగా మాట్లాడిన తరువాత ఇర్రెలెవెంట్ అయితే రికార్డు నుంచి తీసేయండి. ముందు అతడు చెప్పేది వినండి.

మిస్టర్ స్పీకర్ :- నేను మళ్ళీ చెబుతున్నాను. 11-00 గంటలలోగా ఈ సబ్జెక్టు పూర్తి అవ్వాలి. హోం మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇంకా అర గంట టైం ఉంది. సమయాన్ని సద్వినియోగం చేసుకోకండి. క్లుప్తంగా చెప్పండి.

శ్రీ వి. మోహనరంగారావు :— ముఖ్యమంత్రి రామారావుగారి మీద హత్యా ప్రయత్నం జరిగినప్పుడు, ఉపేంద్ర ఉన్నారు, భాస్కరరావుగారున్నారు. కానీ వారెవరినీ విచారించకుండా, ముఖ్యమంత్రిగారిని మాత్రమే విచారించడం అంటే యథార్థాలన్నీ బయటకు వస్తాయన్న దృష్టితో ఆ విచారణలో నాటకీయంగా తప్పించి వదలేయడం జరిగింది. దాని మీద కోర్టుకి పోవడమైంది. దానిలో కన్విక్షన్ వస్తే మల్లెల బాబ్జి వాస్తవ విషయాలు బయటకు తెస్తాడనే ఉద్దేశంతో ఆయనకి క్షమాభిక్ష పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— ఈ ఫాక్ట్స్‌కి, మీరు చెప్పేదానికి సంబంధం ఏమిటి? అవసరం లేదు.

శ్రీ వి. మోహనరంగారావు :— మల్లెల బాబ్జి రాష్ట్రం మొత్తానికి తెలిసింది రామారావుగారి మీద హత్యా ప్రయత్నం చేసిన తరువాతే. 1984లో కూడా ఆయన ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. 1985లో విజయవాడలో ఆయన ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. కాని ఆ కేసు ఇదే సమయంలో ఒక వారం రోజులలో విచారణ జరపడం, ఎక్విటల్ కావడం జరిగింది. కాని విజయవాడలో జరిగిన తరువాత మేజిస్ట్రేట్, డి.డి. ఉన్నా, అనేకమంది సాక్షులున్నా వారందరిని వదిలేసి, అతడి తండ్రిని మాత్రమే విచారణ చేశారు. కేసు సెటిల్ చేసారు. అంటే మొదటి నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వం అతడిని రక్షించడానికే ప్రయత్నం చేస్తూ వచ్చింది. ఆయన వ్రాసిన లెటర్స్ ఉన్నాయని ఆయనతో కుదుర్చుకున్న ఒప్పందంకు భిన్నంగా అమలు చేయలేదు కనుక అదంతా బయటకు వస్తుందని ఈ ఏర్పాటు చేశారు. ఆయన చనిపోయేటప్పుడు తల్లిదండ్రులకు ఒక లెటర్ వ్రాశారు. అది పేపర్‌లో వచ్చింది. అగర్వాల్ కమిషన్‌కు ఒక లెటర్ వ్రాశారు. ఆ లెటర్ గురించి మీకు తెలియచేస్తాను.

(ఇంటరప్షన్స్)

ఈ కేసు కొట్టేసిన తరువాత, ఇదే రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటెలిజెన్స్ అధికారి ద్వారా గుంటూరు జిల్లాలో ఒక ఎస్. ఎం. ఆర్. హాస్టల్లో వేశారు. కొద్ది రోజులు పనిచేసిన తరువాత తీసేసారు. ఆయన మరణానికి కారణం స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. దానికి సమాధానం హోంమంత్రి గారిని చెప్పమనండి. వారి స్వార్థం కోసం చంద్రబాబునాయుడుగారు, ముఖ్యమంత్రి గారు, ఇంటెలిజెన్స్ అధికారులు ముగ్గురు కలిసి సంకుచిత మనస్తత్వంతో అతడిని వేధింపుతో వెలగాడగా అందులోంచి బయటపడ లేక గత్యంతరం లేక ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. ఆయన వ్రాసిన లెటర్ సారాంశం మీకు తెలియచేస్తాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:— The letter will not form part of the proceedings; and whatever has been read will not form of proceedings.

శ్రీ వి. మోహనరంగారావు :— అధ్యక్షా, గత నెల 15వ తేదీన పోలీసువారి బాధ పడలేక ఆయన.....

Sri P. Chandrashekar:—The document is supposed to be in the custody of the judicial officer, and which cannot be revealed by any member. How could the Member (Sri Mohan Ranga Rao) could lay his hands upon this document which is in the custody of executive magistrate.

If at all he has any document, that could be read out only with the consent of Hon'ble Speaker.

I request the Speaker not to allow him to read and whatever portion has been read may not go on record.

The matter is subjudice; the document is in the custody of magistrate, therefore, we very much suspect the person who holds this document now in his hand.

శ్రీ వి. మోహనరంగారావు:—డాక్యుమెంట్ ఎందుకు వచ్చిందన్నారు. సామర్థ్యం లేకపోవడం వల్ల బయటకు వచ్చింది. గతనెల 15వ తేదీన పోలీసులు హెరాస్ చేస్తే, విధిలేక, గత్యంతరం లేక, హైదరాబాదులో దాక్కున్నారు.

Mr. Speaker:—It is about the mysterious death of Babji. So, only connected matter will come up, not otherwise.

శ్రీ వి. మోహనరంగారావు:—బాబ్జీ మరణానికి కారకులెవరో బయటకు రావాలి. అది పరిధానాంశం. ఒక అమాయకుడు రాష్ట్ర ప్రభుత్వం అధినేత, చంద్రబాబునాయుడుల వల్ల చనిపోయాడు.

10-40 a. m. చనిపోయే ఎవడి పేరు వ్రాయవలసిన అవసరం లేదు. ఒక కామన్‌మ్యాన్ వెరీ ఈజీగా ముఖ్యమంత్రిగారిని కానీ, చంద్రబాబునాయుడిని కానీ కలుసుకోవాలంటే కలుసుకోగలడా? ముఖ్యమంత్రిపైన హత్యా ప్రయత్నం చేసినవ్యక్తి కలుసుకొంటున్నాడూ అంటే దాని వెనకాల కాన్‌స్పిరెసీ ఉన్నదా లేదా? అర్థం అవడం లేదు ఒక కామన్ మ్యాన్ ముఖ్యమంత్రిని కలుస్తున్నాడూ అంటే వాళ్ల బ్రతుకు ఎక్కడ బయటకు తీసుకువస్తాడో అని భయంతో తప్పని సరిగా, గత్యంతరం లేక ఇంటర్‌వ్యూ ఇస్తున్నారు. వేరే దారి లేక ధనం కూడా ఇచ్చి దీనిలో ఇరుకున్నారు. కాబట్టి మా ఉద్దేశ్యం ఒక్కటే. మల్లెల బాబ్జీ మరణిస్తేనే ఆ కుటుంబానికి రక్షణ ఉంటుందని, సేఫ్టీ ఉంటుందని నా చావుతో........

( ఇంటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ :—ప్లీజ్ బీ సీటెడ్. మనం డిస్కషన్ చేసేటప్పుడు ప్రతి దానికి అపార్థం వస్తుందనీ, భయపడవలసిన అవసరం లేదు. కాబట్టి ఎవరు ఏమి మాట్లాడుతున్నారో వినేదానికి నేను ఉన్నాను. Who is going beyond jurisdiction or who is meddling with the document, that I would see. It is a serious discussion, మాట్లాడిన తరువాత కాన్ఫిడెన్షియల్ అవునో కాదో మాట్లాడుతాను. కాన్ఫిడెన్షియల్ కాబట్టి దానిని మీరు ఎక్కడినుంచీ తీసుకువచ్చారు, సోర్స్ ఏమిటి అని అడుగుతాను మీరు ఏదో డాక్యుమెంట్ తీసుకురావడం, అది చదవడం అసంభవం ....

( ఇంటరప్షన్ )

లెట్ మి కంప్లీట్ ఇట్.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ : ఇది ఏమీ మాకు అర్థం కావడం లేదు. క్షమించాలి. విషయం ఏమిటి ? వారు ఏమి చెబుతున్నారు? వీళ్లు ఏమి అబ్జెక్షన్ చేస్తున్నారు మాకు అర్థమే కావడం లేదు. కనీసం విషయం తెలుసుకొంటామని ప్రయత్నం చేసినా ఫలించడం లేదు. ఆయన మాట్లాడేది తప్పు కావచ్చు. నిజం కాకపోవచ్చు. వీళ్ళు ఎందుకు అబ్జెక్షన్ చెబుతున్నారు ? మాకు విషయాన్ని తెలుసుకొనే అవకాశం కల్పించండి. మాట్లాడే వాళ్ళను మాట్లాడనివ్వండి. అది నిజమో, తప్పో మాకు ఊహించుకోవడానికి అవకాశం కలగాలి. అదికూడా లేకుంటే ఎలా ? కొంచెం శాంతంగా..

Mr. Speaker :–Let us know the legal aspects.

శ్రీ వి. మోహనరంగారావు:—ఏ చిన్న సంఘటన జరిగినా విజయవాడలో పేపర్‌కి ఇవ్వడం అలవాటు. కానీ ఈ ఒక్క విషయంలో మాత్రం పేపర్‌కి ఇవ్వడానికి ధైర్యం చాల లేదు. కారణం పెద్దవాళ్లు దీనిలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు కాబట్టి. రెండవది, కలక్టరుగారికి ఫలానా రోజు ఊరేగింపుగా వచ్చి మెమోరాండం ఇస్తామని చెబితే ఆయన ఉంటాను అని చెప్పికూడా ఆయన

వెళ్ళిపోయారు. ధైర్యం చాలక వెళ్ళిపోయాడు. నిజాయితీ ఉంటే ఈ లెటర్సు, డాక్యుమెంట్సు ఏవయితే ఉన్నాయో అవి బయటకు తెచ్చి బహిరంగ పరిస్తే ఎవరు ముద్దాయిలో, ఎవరు దోషులో . . . . . .

మిస్టర్ స్పీకర్ :—డాక్యుమెంట్సు బయటకు తెచ్చి మీరు చదివిన తరువాత దానికి వాల్యూ ఏముంది ? Only when in the proper custody there will be its value. అదే మేము చెప్పేది. మీ రెస్క్యూకే వస్తున్నాను.

శ్రీ వి. మోహనరంగారావు :—మేము చంద్రబాబునాయుడు పేరు చెప్పాము కానీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పేరు చెప్పలేదు. మాస్టర్ బ్లాక్ ఆడించాడు కాబట్టి, ఆయన పేరు ఉంది కాబట్టి మేము చెప్పాము. వేరే పేర్లు చెప్పలేదు. కాబట్టి ఈ లెటర్సు బహిరంగపరచి బయటకు తెచ్చి ఎవరు ముద్దాయిలో వారిని బయటకు తెండి. బహిరంగ విచారణ జరిపించండి. సి.బి.సి.ఐ.డి. విచారణ కూడా లాభంలేదు. అది వారి కంట్రోల్ లో ఉంటుంది కాబట్టి. ధైర్యం ఉంటే బయటకు రమ్మనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (కోవూరు) :—నాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :—పార్టీవైజ్ అయిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. ఐ మస్ట్ గివ్ ప్రిఫరెన్స్ టు ది ఫ్లోర్ లీడర్స్.

Sri V. Rambhupal Chowdary :–Sir, give me permission.

Mr. Speaker :–It is for the party leaders to decide whom they would like to permit to speak.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—మేము ఏమి కావాలి ? నేను అడ్జర్న్‌మెంటు మోషన్ ఇస్తే 304గా కన్వర్ట్ చేసారు. ఇది అన్యాయం కాదా ? టైం లిమిట్ కూడా పెట్టారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు: —అధ్యక్షా, నా పేరు ఉంది.

మిస్టర్ స్పీకర్:— నేను మొదలే డిసైడ్ చేసుకోమని చెప్పాను. ఎవరు ముందు మాట్లాడాలి అనేది.

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—పార్టీలని ఏముంది ? 304 క్రింద నోటీసు ఇచ్చాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :— అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అన్నారు.

మిస్టర్ స్పీకర్:— ఒక పద్ధతి ప్రకారం పోతున్నాము. దానిని డివియేట్ చేయవద్దు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ఫస్ట్ సిగ్నేచర్ నాది. మినిస్టరు గారి రిప్లయి అయిన తరువాత నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— చూస్తాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:— అధ్యక్షా, ఆ గౌరవ సభ్యులకు ప్రభుత్వం తాలూకా డాక్యుమెంటు ఎలా వచ్చింది? ఎలా తీసుకున్నారు? కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంటుని అఫిషియల్స్ లీకేజ్ చేసారా? అది తెలుసుకోవాలి. ఆ డాక్యుమెంట్సు కూడా కలెక్టు చేయాలి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ మహ్మద్ జాని:— ప్రభుత్వముయొక్క అసమర్ధతవల్ల వచ్చి ఉంటుంది, లంచగొండి ప్రభుత్వం వల్ల వచ్చి ఉంటుంది.

( ఇంటరప్షన్సు )

శ్రీ కె. ఎర్రన్నాయుడు : —మీరు వ్రాస్తే వచ్చిందేమో ఇప్పుడు రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ మల్లెలబాబ్జీ విషయం గురించి పత్రికలలో స్టేట్ మెంట్స్ అన్నీ కూడా పరిశీలించినట్లయితే చాలా వాస్తవికమయిన విషయాలు అవగాహన అవుతోంది. పత్రికలలో రిపోర్టు అయిన విషయాలను మనం పరిగణనలోకి తీసుకొన్నట్లయితే ఇది పూర్తిగా హత్య జరిగింది అని చెప్పి నా ధృఢమయిన అభిప్రాయం సభకు తెలియజేస్తున్నాను. దానికి కారణాలు ఏమిటి అని పరిశీలించినట్లయితే—80వ తేదీన విజయవాడ పోలీసులు డెడ్ బాడీని తీసుకురావడం జరిగింది. డెడ్ బాడీని పోలీసులు రికవరీ చేసుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని రాష్ట్రం మొత్తం మీద సంచలనం సృష్టిస్తే ఇంత వరకూ కూడా లోకల్ పోలీసులు కానీ ప్రభుతం తరపున కానీ ఎవరి తాలూకా ప్రమేయం వల్ల ఇది జరిగిందో ఇంతవరకూ ఈ కేసు గురించి పత్రికలలో ఏమీ ప్రకటన రాలేదు. వాస్తవానికి ప్రతి రోజూ ఇలాంటి ప్రకటనలు చూస్తున్నాము. ఈ విషయం పరిశీలించినట్లయితే—ఇంతకుముందు విజయవాడ పట్టణంలో పోలీసులద్వారా కొన్ని లాకప్ డెత్స్ జరిగాయని చెప్పి పత్రికలలోవచ్చాయి. మనం చూసాం. దీనిని బట్టి చూస్తూంటే మరిలోకల్ పోలీసులుకూడా ఇందులో ఏమయినా పాత్ర వహించారా అనేది నాకు పత్రికా ప్రకటనల బట్టి అనుమానం వస్తున్నది. ఈ సంఘటన 80వ తేదీన జరిగితే ప్రముఖ పత్రికలు రెండు ఆంధ్రప్రభ, ఉదయం పత్రికలలో గుంటూరు జిల్లా ప్రజాపరిషత్తు ఎన్నికల రోజున పెద్ద లెటర్సుతో ప్రకటించాయి. గుంటూరు జిల్లా ప్రజాపరిషత్తు ఎన్నికలు 8వ తేదీన పోలింగ్ జరిగితే దానికి రెండు రోజుల ముందు ఈ సంఘటన జరగడం ఆ లోకల్ పేపర్లో ఆ ప్రకటన జరిగింది. అంటే ఏమిటి? విజయవాడ పట్టణంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. ఎంతోమంది మర్డర్ కేసులు జరిగాయి ఎంతో మంది ఇన్వాల్వ్ అయిన విషయం మనం చూస్తున్నాము, విజయవాడ పట్టణంలో

ఉంటే ప్రముఖ రాజకీయ నాయకుల హస్తం ఉందేమో అని నాకు దృఢ విశ్వాసం ఈ సభ ద్వారా వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యంగా మల్లెల బాబ్జీ తాలూకు తల్లి దండ్రులకు, సిస్టర్ కి పోలీసులు ఒక ఉత్తరాన్ని చూపించి నప్పుడు అది బాబ్జీకి సంబంధించిన రైటింగ్ కాదని సిస్టర్ చెప్పినట్లు ప్రెస్ రిపోర్ట్సులో చూసాము. సూయిసైడ్‌కి సంబంధించిన లెటర్ చూపిస్తే కాదని చెప్పినట్లు స్పష్టంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక వార్త కూడా వచ్చింది. మల్లెల బాబ్జీతండ్రి డేవిడ్ డెడ్ బాడీని ఖననంచేసేటప్పుడు తలమీద గాయం ఉన్నట్లు, కడ్లగుండా రక్తం వచ్చినట్లు స్పష్టంగా చెబుతున్నారు. ఇటీజ్ ఎస్.ఐ. విట్‌నెస్. ఇది ఆత్మహత్య అనడానికి వీలులేదు. కాబట్టి తప్పకుండా హత్య జరిగింది. దీనికి కారణం ఎవరూ అనేది ప్రభుత్వం పరిశోధన చేసి ఆ వ్యక్తులను పట్టుకోవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు ఏదో ఈ పార్టీకి ఆపాదించడం, బురద చల్లడానికి ప్రయత్నం చేసారు ఇంతకు ముందు ఒకసారి సూయిసైడ్ జరిగిందని చెప్పారు. జరిగేటప్పుడు డైయింగ్ డిక్లరేషన్ గూడా యిచ్చారని తెలిసింది. ఒకసారి 1984 లో ముఖ్యమంత్రి గారి మీద దాడి చేస్తే 1985 లో సూయిసైడ్ చేసుకొన్నట్లుగా డైయింగ్ డిక్లరేషన్ కూడా ఇచ్చారు. ఆ డైయింగ్ డిక్లరేషన్ మీద—ఈ తెలుగుదేశం ప్రభుత్వం మీద మా నాయకుల మీద ఏదో ఆపాదించినట్లు ఏదయినా ఉన్నదా ? ఒకవేళ ఏదయినా అటువంటిది ఉంటే 1985 లో డైయింగ్ డిక్లరేషన్ ఉండి ఉంటే చంద్రబాబునాయుడు గారికి కానీ తెలుగు దేశం పార్టీకి గానీ అవకాశం ఉండే ఉంది. డైయింగ్ డిక్లరేషన్ విషయం కూడా ఈ సభకు తెలియజేయాలి. ఎందుకంటే 1984 వ సంవత్సరం ఇన్సి 10–50 a.m.
డెంట్ తరువాత సంవత్సరమున్నర కాలం అయింది కాబట్టి దీనికి తెలుగుదేశ ప్రభుత్వందే ప్రమేయము ఉన్నట్లయితే ఆ డైయింగ్ డిక్లరేషన్‌లో తప్పకుండా వుంటుంది. అప్పుడు కూడా సూయిసైడ్ చేసుకొన్నారు కాబట్టి. ముఖ్యంగా ఈ బాబ్జి 15 రోజుల క్రితము అనగా 20వ తేదీన - ఇప్పుడు ఇది ఆత్మహత్య అంటున్నారు కాబట్టి, ఆత్మహత్య కాదు, ఇది హత్య. ఎవరు చేశారు అనే దాని గురించి నా అభిప్రాయాలు చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—పాయింట్ అఫ్ ఆర్డర్. ఇప్పుడు మనం దీని విషయంలో ఎంతయినా డిస్‌కస్ చేసుకోవచ్చు కానీ మనం ఒక కన్‌క్లూజన్‌కు వచ్చేటట్లు డిస్‌కషన్ చేసుకోకూడదని ఇంతకు ముందు మనం చాలాసార్లు చెప్పుకొన్నాము. అయితే ఆ రకమైన కన్‌క్లూజన్‌కు వచ్చినట్లయితే అది ఇంటర్‌ఫియరెన్స్ మీద జుడిషియరీ అవుతుంది. కాబట్టి మీరు ఏది అవసరమో, ఏది అనవసరమో చెబితే బాగుంటుంది. నేను చెబితే వాళ్లు హర్ట్ అవుతారు, వీళ్లు హర్ట్ అవుతారు.

మిస్టర్ స్పీకర్ :— నేను మొదటే చెప్పాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల రోజుననే ఈ ప్రకటనలు జరగడం, తరువాత ఈ ఇన్సిడెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి జరుగుతున్నదా, ఈ వాస్తవాల గురించి స్థానిక శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక అడ్వకేట్, కాంగ్రెస్ కార్యకర్తలు కాపీ అప్లికేషన్ వేయడం జరిగింది. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తూ వుంటే, ఆ విషయాలు తెలుసుకోవాలని కోర్టు ఇట్ ఈజ్ ఇన్ 174 క్రింద మనకు రిజిష్టర్ చేశారు. ఒకవేళ ఇన్వెస్టిగేషన్ విషయంలో కోర్టుకు వెళ్ళేప్పుడు పబ్లిక్ కాపీలు అప్పుడు పెట్టుకోవచ్చు. ఇవి పబ్లిక్ డాక్యుమెంట్స్ కాబట్టి తీర్పు చెప్పారు. కాపీలు ఇవ్వలేదు. ఆ కాపీలు తీసుకోవాలని థర్డ్ పార్టీకి అంత కుతూహలం ఎందుకు వచ్చిందో ? అంటే దీనిని కూడా లోకల్‌గా పొలిటీషియన్స్ ఆత్మహత్యగా సృష్టించారనేది కూడా అనుమానం రావడానికి అవకాశం వుంది. అంటే ఇవన్నీ ఇన్వెస్టిగేషన్ చేయించాలని కోరుతున్నాను. ఇంతకు ముందు విజయవాడలో ఎన్నో మర్డర్స్ జరిగాయి. మరి దానికి కారకులు ఎవరో ఈ సభలో వుండే వారందరికి తెలుసు. ఎన్నో కేసులు కూడా పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—మనం ఏమి చెబుతున్నామో అది రిలవెంట్ అవునా, కాదా అనేది ఆలోచించాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—అధ్యక్షా, ఈ చనిపోయిన వ్యక్తి దుర్గాలాడ్జిలో రూమ్ నంబరు 14 లో ఫ్యాన్‌కు వ్రేలాడదీయబడి వుండడం జరిగింది. మరి ఇది ఆత్మహత్య అని, హత్య అని నేను చెప్పడం లేదు. ఎందుకంటే మనకు తెలియనప్పుడు ఆత్మహత్య హత్య, అని ఏదో ఒకటి చెప్పలేము. మరి దుర్గాలాడ్జి అతని తాలూకూ రెడ్డి అనే యజమాని స్ట్రాంగ్ సపోర్టు ఆఫ్ లోకల్ కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఎ అది కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. అతను ప్రతి రోజు వచ్చేపోయే కష్టమర్స్‌కు రెండు రూపాయలకు మడత మంచాలు అద్దెకు ఇచ్చేవాడు. కానీ 2వ తేది రాత్రి మాత్రము ఎవరికి కూడా మడత మంచాలు అతడు అద్దెకు (ఏదయినా డిస్టర్‌బెన్స్ జరుగుతుందేమో అని) యివ్వలేదు. ఈ విషయంలో వాళ్ళ తాలూకూ ప్రోద్బలము వుందేమో అని నేను అనుమానము వ్యక్తం చేస్తున్నాను. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకోవాలి. లోకల్‌గా దీని మీద ధర్నాలు చేయడం, కాపీలు కావాలనడం చూస్తూ వుంటే తప్పకుండా ఇది హత్య అని తెలుస్తున్నది. ఇప్పుడు లెటర్ మీరు చూసారు, ఇవన్నీ మనం పరిశీలించినట్లయితే దీనికి బలమైన ఆధారాలు లోకల్‌గా వుండే కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతో ఇది జరిగి ఆత్మహత్యగా సృష్టిస్తూవున్నారేమో అని అనుమానంగా వున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని దీని మీద డీటెయిల్డు ఎంక్వయిరీ జరిపి, ఈ హత్యకు కారకులైన వారిని శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మల్లెల బాబ్జీ మరణం చాలా అనుమానాస్పద పరిస్థితులలో, అనేక సందేహాలకు తావు ఇచ్చే విధంగా జరిగినట్లు పత్రికల ద్వారా తెలిసింది. ఆ అభాగ్యుడు మానసిక దౌర్బల్యంతో బాధపడుతూ, అనవసరంగానో అవసరంగానో మానసిక బలహీనతకు గురి అయి మరణానికి కారణం అయి వుంటుందనేదే స్పష్టంగా కనబడుతున్నది. హత్య జరిగిందా, ఆత్మహత్య జరిగిందా అనేది నిర్ధారణ ఈ సభలో ఇప్పుడు చేయడం సాహసం అవుతుంది, అనుచితం అవుతుంది. ఏది ఏమయినప్పటికి అనేకమంది రాష్ట్రంలో హత్యలు చేయబడుతున్నారు. అనేకమంది స్త్రీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయాల గురించి ఇంత పెద్ద స్థాయిలో చర్చకు ఎన్నడూ ఆస్కారం రాలేదు. సాంఘిక వ్యవస్థలో అనేకం జరుగుతూ వున్నాయి. బాబ్జీ మరణం ఇంత సంచలనానికి కారణం అయిందంటే దీనికి బ్యాక్ గ్రౌండ్ కొంత వుంది. నేను మళ్ళీ చెప్పనక్కరలేదు. మీకందరికి తెలుసు. ఆయన ఒకానొక సందర్భంలో ఒకటి, రెండు సార్లు ఆత్మ హత్యకు ప్రయత్నం చేసుకొన్నాడు ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రిపైన చెయ్యి చేసుకొనే వాడు. ఆ విధంగా రాజకీయ నాయకుల సంబంధాలతో ముడిబడి వున్న చరిత్ర కలిగిన వాడు. అలాంటి వాడు అనుమానాస్పద పరిస్థితులలో అక్కడ చనిపోయినాడు. ఉత్తరాలు కూడా వ్రాసినారని చెబుతున్నారు. ఆ ఉత్తరాలు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ గారి కస్టడీలో వున్నాయని చెబుతున్నారు. ఈవాళ అదే వుత్తరం చదువుతున్నానని ఒక గౌరవ సభ్యుడు చదివారు. దీనికి నేను అంతగా ఇప్పుడే విలువ ఇవ్వదలచుకోలేదు. పోలీసులు ఇప్పటికి పెద్దగా ఏమీ చర్య తీసుకోలేదు. కోర్టుకు రాలేదు. చార్జిషీట్ ఫైల్ చేయడానికి వీలు లేదు. ఎవరు అక్యూజ్డో తెలియడం లేదు. కాబట్టి కనీసం దీని వెనుక వున్న ఉత్తరాలు ఏమిటనేది, ఆయనకున్న మానసిక బాధలు ఏమిటి, ఏ పరిస్థితులలో ఏమి జరిగింది, ఎవరికి ఏ మోతాదులో బాధ్యతలు వుండి ఉంటాయనే విధంగా ఈ కలుషిత వాతావరణాన్ని, అనుమానాస్పద పరిస్థితులను స్పష్టం చేయడానికి జుడీషియరీ ఎంక్వయిరీ వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జుడీషియరీ ఎంక్వయిరీ అనేకం వేశాము. ఈ విషయంలో కూడా ఒక జడ్జిని వేసి ఎంక్వయిరీ చేయించాలి. ఈ అనుమానాస్పద కేసులను ఎంక్వయిరీ చేయిస్తే మన రాజకీయ జీవితంలో పరిశుభ్రత ఏర్పాటు చేసుకోడానికి ఆస్కారం వుంటుంది. ఏ విధంగా ఉత్తరాలకు విలువ వుందో పరిశీలిస్తారు. ఇప్పుడు తీర్మానాలకు తొందర పడకుండా జుడీషియరీ ఎంక్వయిరీ చేయించి ఒక నిర్ణయానికి ప్రభుత్వం రావాలని, అప్పుడే అందరికి సమాధానాలు దొరుకుతాయని, అంతటితో ఆ సమస్యకు పరిష్కారం అవుతుందని అభిప్రాయపడుతున్నాను.

## ANNOUNCEMENT FROM THE CHAIR

re: Observing silence on the death anniversary day of Shri Pott Sreeramulu-(December 15th)

11-00 a.m. Mr. Speaker:--To-day is the 15th December, the death anniversary day of Shri Potti Sreeramulu. So, let us observe two minutes silence to mark the respect to him, which is being done throughout the State.

(The House observed silence for two minutes, all the Members standing)

## MATTER UNDER RULE 304

re : Death of Mallela Babji in a lodge at Vijayawada

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఇది మొదట నిర్ణయం కావలసినది సూయిసైడా లేక మర్డరా అని గౌరవసభ్యులు కోరుతున్నారు. ఎవరు నిర్ధారణ చేయాలి? ఎవరు ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు? సిబిసిఐడి చేస్తున్నారా? రెగ్యులర్ పోలీసు చేస్తున్నారా? మీరు ఎవరూ చేయకపోతే సిబిఐ దిగిరావాలి. ఏమి నిర్ధారణ చేశారు. అధికారపక్ష సభ్యులు పోలీసు మీద ఆరోపణలు చేస్తున్నారు. పోలీసులు ఏదో ప్రతిపక్షముతో లాలూచీకి వచ్చినట్లు అర్థము వచ్చే విధంగా మాట్లాడుతున్నారు. ఇంత లోపల ఇటువంటి డెసిషన్‌కి రావడానికి పోలీసు మీద నమ్మకం లేకపోవడమా? ఇది ఎంతవరకు సబబుగా వుంది? ప్రభుత్వాధిపతులు, పోలీసులు కుమ్మక్కయి పొరపాటు చేస్తున్నారు అంటే ప్రజలకు ఇప్పుడు ప్రతిపక్షములో వున్న నాబోటి వారికి ఎక్కడ నమ్మకం కలుగుతుంది? ఇది సూయిసైడ్ అయి వుంటే it is not an offence. ఆత్మహత్య చేసుకొనడానికి ప్రయత్నం చేసి బ్రతికి వుంటే వారిమీద కేసు రిజిస్టర్ చేసి ఛార్జిషీటు పెట్టాలి. ఆత్మహత్యా ప్రయత్నం ఒక నేరము. ఆత్మహత్య నేరం కాదు. వారు చచ్చి పోయ్యారు. చచ్చిపోయిన వాని మీద ఛార్జిషీటు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. శవం మీద ఛార్జిషీటు పెట్టడము ఏమిటి? దుష్కర్మ కాకపోతే? దుష్కర్మ ఏమంటే శవం మీద ఛార్జిషీటు పెట్టాము. రిజిష్టర్ చేశాము. ఇది సబ్‌జుడీస్ అంటున్నారు. సబ్‌జుడీస్ అంటే 6 కోట్ల ప్రజలు నవ్వాలా? ఏడ్వాలా? ఇది సబ్‌జుడీస్ కాదు. అందువల్ల బాబ్జిగారు వ్రాసిన....

మిష్టర్ స్పీకర్ :—ఎవరు చెప్పారు ఆయన శవం మీద ఛార్జిషీటు పెట్టారని?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—రిజిష్టర్ చేశారు. వాస్తవాలు చెప్పాలి.

మిష్టర్ స్పీకర్ :—ఛార్జిషీటు పెట్టారని ఎవరూ చెప్పలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సబ్ జుడిస్ కాకపోతే డాక్యుమెంట్స్ ఎందుకు దాచిపెట్టాలి ? ఎందుకు బయట పెట్టరు? ఛార్జిషీటు ఎవరిమీద పెట్టాలి. If the matter is not sub-judice, let them reveal the document. Why should they keep them under the custody of the Magistrate ?

Mr. Speaker :—Who said that ? I am also following the proceedings. You are telling something which was not told by anybody.

Sri Nallapureddy Srinivasul Reddy:— Sir, let me complete it without any interruptions. తమరు క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తే దెబ్బతిని పోతాను.

మిస్టర్ స్పీకర్ :—సభలో జరిగినదానిని వక్రీకరిస్తే లాభం లేదు. నేను దానికి పార్టీని.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—లీగల్ యాస్పెక్ట్ డీల్ చేస్తున్నాను. ప్లాట్ ఫారమ్ స్పీచ్ చేయడం కాదు. ఎవరైతే ప్లాట్ ఫారమ్ స్పీచ్ యివ్వదలచుకున్నారో వారు యిటు రావాలి. మీరు క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుంటే 2 నిముషాలలో పూర్తి చేస్తాను. ఇప్పుడు అది సబ్ జుడీస్ కాదు. డాక్యుమెంట్సు బయట పెట్టాలి. ఈ డాక్యుమెంట్స్ గురించి అనుకొన్న విషయం.. It is alleged, (I am underlining the words "It is alleged") that the diseased Mr. Babjee has written two documents. Why should they keep them under the custody of the Magistrate who is an Executive Magistrate ? ఆయన చనిపోయేటప్పుడు వదిలిపెట్టి పోయారా ? లెటర్స్ రూపములో ఉన్నాయా ? ఎవరికి సంబోధించారు ? ఊరికే వ్రాసి పెట్టారా ? స్టేటుమెంటు మాదిరి మరణ వాంగ్మూలంగా భావించాలని అన్నారా 6 కోట్ల ప్రజలు ఎదురు చూస్తున్నారు. దానిలో ఏమి భాష వుంది ? ఎవరిమీద ఆరోపణలున్నాయి ? అని. ఆత్మహత్యకు కారణమేమిటి ? తెలుసుకోవలసిన బాధ్యత శాసనసభకు లేదా ? 6 కోట్ల ప్రజలకే కాదు. 294 మంది శాసన సభ్యులకు లేదా ? న్యాయం చెప్పండి. ఇప్పటికి చెప్పలేదు. ఇది సబ్ జుడీస్ కానపుడు ముందు ఏమి అన్నారు అంటే మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు వుందన్నారు. సబార్డినేట్ జడ్జి దగ్గర వుందన్నారు. ఇవన్నీ పేపర్సు అన్నవి. దానిని ప్రభుత్వం ఎందుకు ఖండించలేదు ? ముఖ్యమంత్రి ఎందుకు ఖండించ లేదు ? హోమ్ మినిష్టర్ ఎందుకు ఖండించలేదు ? ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ దగ్గర ఎందుకు పెట్టారు? ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎం.ఆర్.ఓ. అనేది మరచిపోకూడదు. ఎం.ఆర్.ఓ. మండల స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టరు జిల్లా మెజిస్ట్రేట్. జిల్లా కలెక్టరు అనుమతితో అయినా ఆ డాక్యుమెంట్స్ బయట పెట్టలేదు. మండలాధికారి ఏమంటున్నారు ? ఎవిడెన్స్ ఆక్టులో వున్న ప్రొవిజన్స్ కి భిన్నంగా ఉంటుంది బయట పెడితే అంటున్నారు. ఏ ప్రొవిజన్స్ కి

భిన్నంగా ఉంటుంది? ఫొటోస్టట్ కాపీ ఎందుకు బయట పెట్టకూడదు? ఆత్మ హత్య చేసుకొని చనిపోతే చార్జిషీటు పెట్టవలసిన అవసరం లేదు. ఎవిడెన్స్ దీనికి కావాలి.

My submission is, he is also a Mandal Revenue Officer. He is not only a Mandal Magistrate but he is also a Mandal Revenue officer, under the control of the R.D.O; Collector, C.L.R.; Secretary to Revenue and the Minister for Revenue. Now the Chief Minister is incharge of the Revenue portfolio. He is now the sub-ordinate to the Chief Minister; let us not forget that.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—వారు మాట్లాడినపుడు నేను ఇంటరప్ట్ చేయలేదు. వారు కూడ నేను మాట్లాడుతున్నపుడు ఇంటరప్ట్ చేయకూడదు.

మిస్టర్ స్పీకర్:—మీరు ఇటు నిలబడ్డప్పుడు మీరేచెప్పారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అన్న సందర్భాలున్నాయి.

11-10 a.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఐ టేక్ స్ట్రాంగ్ అబ్జెక్షన్. మీరు ఇంత ఉన్నత స్థానములో వుండి అధ్యక్షా, తమరు అధ్యక్షస్థానంలో వుండి "మీరు అట్లా అన్నారు" అని అనకూడదు. ఇక అసలు విషయానికి వస్తాను. ఆ డాక్యుమెంట్స్ అతను స్వంతంగా వ్రాశాడా, తల్లి దండ్రులను, బంధువులను ఇంటరాగేట్ చేశారా? అతను స్వహస్తాలతో వ్రాసినదీ లేనిదీ తెలుసుకోటానికి హ్యాండ్ రైటింగ్ ఎక్స్పర్ట్స్‌కు ఎందుకు చూపలేదు? పోస్ట్‌మార్టమ్ రిపోర్టు వచ్చిన తరువాత దానిని ఎందుకు త్రొక్కిపుంచారు? ఎవరిని కాపాడటానికి త్రొక్కిపుంచారు?

మిస్టర్ స్పీకర్ :—అది ఫయిల్ అయింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—పోస్ట్ మార్టమ్ రిపోర్టు మీదగ్గర వుందని మాకు ఎలా తెలుస్తుంది? మీకు ఎందుకు ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారి రిపోర్టులోనే పోస్ట్‌మార్టమ్ రిపోర్టులో ఏమి వున్నదో జిస్ట్ ఇచ్చారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—దీనిలో వున్న విషయం, అందరూ అనుకొనే విషయం, పెద్ద విషయం, పెద్ద కుటుంబం విషయం అందులో ప్రస్తావించబడింది. నేను పేర్లు కూడా చెప్పడం లేదు.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారి కుటుంబీకుల పేర్లు దానిలో వున్నాయని 6 కోట్ల ప్రజానీకం అనుకుంటున్నారు. కనుక ఆ డాక్యుమెంట్స్‌ను బయట పెట్టాలి, నాకు పోలీసు అధికారి రామమోహనరావుగారిపై నమ్మకం వుంది. ఆయన స్వయంగా

విచారణ చేయాలి. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటుదగ్గర కాగితాలు వుండటానికి వీలు లేదు. వాటిని రిప్లేస్ చేసే ప్రమాదం వుంది, అదిరించి, బెదిరించి ఎవిడెన్స్‌ను తారుమారు చేసే ప్రమాదం వుంది. రామమోహనరావుగారు స్వయంగా వెళ్ళి విచారణ చెయాలి. ఆయన చేయకపోతే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ వారి ద్వారా చేయించాలి.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారి కుటుంబీకులు ఇందులో ఇన్‌వాల్వ్ అయితే ఆరుకోట్ల ప్రజానీకం చూస్తూ వూరుకొంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, 1984 వ సంవత్సరం నుండి మల్లెల బాబ్జి పేరు అప్పుడప్పుడూ పేపర్లో చూస్తూ వస్తున్నాము. వారిని రాజకీయాలతో లింక్ అప్ చేస్తూ వార్తలు రావడం మనం చూస్తూవున్నాము. చివరకు అతడు రాజకీయాలకు ముడిపడే చనిపోవడం జరిగింది. అతను చనిపోయిన తరువాత పత్రికలలో అనేక స్టేటుమెంట్స్ రావడం కూడా చూశాము. అతను ఆత్మహత్య చేసుకున్నాడని కొందరు, చంపబడ్డాడని కొందరు చెప్పడం వింటు న్నాము, చనిపోయేముందు ఉత్తరాలు వ్రాశాడన్నారు. జీవితం ఏవగింపు కలిగి చనిపోయాడని. రాజకీయవేత్తలు మోసం చేశారని, వేరే ఎవరో చంపారనీ ఉత్తరాలు క్రియేట్ చేశారనీ ఇలా రకరకాల అనుమానాలు పత్రికలలో రావడం చూశాము. ఈ రోజు ఇక్కడ ఉపన్యాసాలని అటువైపు వారు మర్డర్ చేయబడ్డాడనీ, ఇటువైపువారు ఆత్మహత్య చేసుకున్నాడనీ అంటున్నారు. అతను చనిపోయిన తరువాత కొన్ని అనుమానాలు వస్తున్నాయి. అతను చనిపోయిన తరువాత ఏ సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు ? ఎవరు పంచనామా చేశారు? పంచనామా చేసినప్పుడు గవర్నమెంటు అధికారులే కాకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా వున్నారా ? చనిపోయిన వ్యక్తికి సంబంధించిన వస్తువులను ఉత్తరాలను సీజ్ చేసినప్పుడు ఆ ప్రైవేటు వ్యక్తుల సంతకాలు తీసుకున్నారా లేక ఎవరి సంతకాలూ తీసుకోకుండా వారంతట వారే సీజ్ చేశారా ? ఇప్పుడు ఆ ఉత్తరాలు ఎవరి వద్ద వున్నాయి? ఈ వివరాలు తెలియాలి. అతను ఆత్మహత్య చేసుకున్నాడని కేసు నమోదైనట్లయితే ఆ కాగితాలు బహిర్గతం చేయటానికి వున్న ఇబ్బంది ఏమిటి ? హత్య అయితే ఎవరెవరి పేర్లు నమోదు అయి వున్నాయి? కేసు కోర్టు ముందుకు పెడితే కోర్టు ద్వారా పేర్లు రిలీజ్ చేసిన సందర్భాలు వున్నాయి, 6 కోట్ల ప్రజలు అనుమానంగా వున్నారు కనుక వాటిని బహిర్గతం చేయండి. ఆ కాగితాలను బహిర్గతం చేయండి. వాటిని ఈ సభ ముందు పెట్టండి, లేదా అధ్యక్షా, మీ ఛాంబర్‌లో పెట్టి ప్రతిపక్షాల నాయకులకు చూపే అవకాశం కల్పించండి. కేవలం లోకల్ పోలీసు, మేజిస్ట్రేటు విచారణ చేస్తే న్యాయం జరగదు కనుక, జ్యుడిషియరి ఎంక్వయిరీ జరిపించండి. 1984లో ముఖ్యమంత్రిగారిపై హత్యా ప్రయత్నం జరిగినప్పటి నుండి ఈ రోజు వరకూ జరిగిన మొత్తం ఇన్సిడెంట్స్‌పై ఎంక్వయిరి జరిపించండి. జ్యుడీషియరి ఎంక్వయిరి జరిపి అసలు విషయాలు బయటకు తెప్పించండని మనవిచేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, మల్లెల బాబ్జి మరణంపై అనేకంగా అనుమానాలు వచ్చాయి కనుక మనం ఇక్కడ చర్చించవలసిన అవసరం కలిగింది. దీనిపై మాట్లాడుతున్నప్పుడు అధికార సభ్యులు అభ్యంతరాలు పెట్టడం వల్ల వారికి సంబంధం వుందేమోనన్న అనుమానం కూడా కలిగే అవకాశం వుంది కనుక వారు అభ్యంతర పెట్టటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు వాస్తవాలు బయటకు రావాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరి జరపాలి. ఈనాడు అధికార సభ్యులే పోలీసుల మీద ఆరోపణలుచేయడం జరిగింది. అధికార పార్టీ వారే పోలీసు అధికారులపై ఆరోపణలు చేస్తున్నారంటే పోలీసులపై ప్రభుత్వానికి ఎంత గ్రిప్ వున్నదో తెలుస్తున్నది. ఎన్నో కేసులలో పోలీసులకు ప్రొటెక్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఈ కేసులో వారిపైననే ఆరోపణలు చేస్తున్నారంటే ఎవరినో దృష్టిలో పెట్టుకుని, వారిని ఏదో చేయాలనే ప్రోగ్రాం పెట్టుకున్నట్లుగా అనిపిస్తున్నది. ఇది న్యాయం కాదు.
11-20 a.m. కాబట్టి పోలీసు ఆఫీసరా లేకపోతే ఎవరో రాజకీయాలతో సంబంధం వున్న వ్యక్తా - యిండైరక్ట్‌గా కాంగ్రెస్ మీద కూడ ఆరోపణలు చేయడం జరిగింది. కాంగ్రెసా, తెలుగు దేశమా, పోలీసా అనే సమస్య మీద పోకుండా నిష్పక్షపాతంగా విషయం బయటకు రావాలి. చచ్చిపోయినవారు రారు. వాస్తవం తెలుసుకోడానికి సిటింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి విషయాన్ని బయట పెట్టాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :- అధ్యక్షా, ఏది వున్నా పీనుగు మీద రాజకీయాలు నడుస్తున్నవి గాబట్టి జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఒప్పుకొని విచారణ జరిపించి వాస్తవాలు బయట పెడితే ఎవరికి అనుమానాలు వేయడానికి వీలుండదు. అందుకే జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—Sir, one important aspect we have to consider. Mallela Babji is an N. T. R. fan, Sir, that, we have to take into account. అంతేగాకుండా 9 జనవరి నాడు యిన్సిడెంటు జరిగినప్పుడు నేను అక్కడనే వున్నాను I was totally present లాల్ బహద్దూర్ స్టేడియంలో వున్నాను. 30 నాడు అతను చనిపోయిన తరువాత డిశంబరు 1 నాడు ఫ్యునరల్ ప్రొసెషను జరిగినప్పుడు అక్కడ వున్నాను.

ఒక గౌరవ సభ్యులు :—మీరు అక్కడ ఎందుకు వున్నారు ?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—జిల్లా పరిషత్తు ఎన్నికల సందర్భములో అక్కడ వున్నాను. ఆనాడు ముఖ్యమైనటువంటి నాయకులు వాదెండ్ల భాస్కర రావు గారు, కె. జానారెడ్డి గారు, పి. ఉపేంద్ర గారు, పి. వి. ఆర్. కె. ప్రసాదు గారు.

Mr. Speaker :—They closed the matter. Why do you want to take and metioned all of them. You talk about the present case.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ఇదం కూ నాటకీయంగా జరిగిందని చెప్ప డానికి చెబుతున్నాను.

Mr. Speaker.–No, No, please. Then you were also NTR fan.

( Interruptions )

( Bell )

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ఒక విషయాన్ని మనము గమనించాలి ముఖ్యంగా విజయవాడ పట్టణములో ఏ చిన్న క్రైయిమ్ జరిగినా, ఎట్టి క్రైయిమ్ జరిగినా ప్రెస్‌లో రిపోర్టు అవడం జరుగుతుంది. ఈ మల్లెల బాబ్జి విషయములో అలాంటిది జరగలేదు. దానిని ఎకౌంట్‌లోకి తీసుకోలేదు. ఆ లెటర్సు అనబడే వాటిని వెంటనే మీ కస్టడీలోకి తీసుకోవలసిన అవసరం వుంది, మీ కస్టడీలో భద్రపరచిన తరువాత జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరు తున్నాను.

Sri D. K. Samara Simha Reddy :— Sir, we are dealing with a death of a person. The death may be as a natural or unnatural. If it is natural death, nobody, need be worried about the natural death. But once it is an unnatural death, the question posses before everybody will be – whether that is a homicidal or suicidal. If it is suicidal death, certain provisions of the criminal procedure code governs the proceedings. If it is homicidal death,....then, certain other provisions take care of in the Criminal Procedure Code. Yourself and most of the practicing advocates are aware of it.

Sir, the most surprising thing here is - the documents pertaining to an unnatural death - which have been sent - alleged to have been sent under section 174 of the Criminal Procedure Code to the custody of the Executive Magistrate. Whether those documents proof or otherwise have to be decided in the regular criminal procedure. Everyone of us are aware of that. Before that, whether that document comes within the ambit of section 32 or not - is a question. Once it is said to be a document received at the side of the dead-body - which is said to have been unnatural. Sir, definitely, that is a document coming within the perview and ambit of sec. 32. Once it is death document - it is surprising for me to note that the document copy has been denied. Sir, as practicing advocates everyone is aware. Even those are not advocates, they are also aware.

The First Information Report and the statements, as well as the dieing declaration - once they are in the Court custody. Even the case diaries also, we can have copies of them. Now, we do not have any documentary proof by way of certified copy before us. Actually, the certified copies should have been produced immediately. I do not
11-30 a.m. know the reason why it was not done. Because we have to depend everything upon the paper statements. All the paper statements give suspicious versions. I am sure Sir, copy of that is with the Home Minister to-day. Even the D. G. P., has also got a copy of it. Let the Home Minister produce it before you. I would even request the Hon'ble Speaker to take the copy from Mr. Mohan Ranga, have it with you and check it up. The people who are responsible for not initiating the proceedings under the provisions of the Act should be dealt with immediately however big or small they may be. It is the bounden duty of the Executive Magistrate to give a copy of it when a certified copy was applied for. The first culprit, I can say, is the Executive Magistrate, who has created all sorts of confusion. You please obtain a copy of it from the Home Minister and have it in your custody. That is important. Or else, let them place the copies before all the Hon'ble Members so that we can see. If we go deep into the case, so many things crop up. Most of the things are said to be irrelevant. But, a reading of the letter, as my friend has read it, gives us such a picture that it is a law and order situation that is prevailing here.

Mr, Speaker:—It gives a story and all those things.

Sri D. K. Samarasimha Reddy:—Under such circumstances, I request that this document must be immediately produced before the court and a regular enquiry, as requested by Mr. Rajeshwar Rao a judicial enquiry, must be ordered so that all the Members and all the people, whether it is six crores or seven crores from 1983 it is six crores or whatever it is, they know the truth about it. That is my submission.

Mr. Speaker:—Let us forget about it for a moment. Suppose the MRO refuses to give a certified copy, what is the remedy for a citizen ? After all, apart from the Members, the citizens have got a right to know the contents.

Sri D. K. Samarasimha Reddy:—That remedy is being pursued.

Mr. Speaker:—Neither the Members nor the citizens are helpless. We need not be apprehensive or scared by certain extraneous things. As citizens, we have....

Sri D. K. Samarasimha Reddy:—That is the reason why it has been moved in this august House.

Sri P. Ramachandra Reddy:—It is an academic question asked by the Hon'ble Speaker. The entire trouble arose because of the refusal of the MRO to give a certified copy. It is a court for all purposes. He is responsible. In criminal case copy must be given. No part of the criminal procedure is secret. It is a public document. Any document on which you are going to rely is a public document. The MRO has bungled.

Mr. Speaker:—He has exercised his authority and he has refused.

Sri P. Ramachandra Reddy:–Wrongly. My observation is, he is responsible for all the trouble in the society. The Sessions Judge is competent to give a direction. He is under the Sessions Judge. I have no information whether the advocate has approached the Sessions Judge or not in this case. Already we have spent sufficient time on this. The statement of the Minister must have been useful than speaking on the speculations. I know the position under Rule 304, but some times, with the consent of the House, the Minister should be allowed to make the statement first.

Mr. Speaker:—That consensus was there.

Sri P. Ramachandra Reddy:—This case is going to be tried by a Court of Law. Let us not speak in such a way that it damages the case itself My friends sitting on the other side alleged certain things and suspected the Police. It will damage.

Mr. Speaker;—Nobody will tamper. If anybody tampers we are here.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—ఒక వేళ టాంపర్ చేయబడితే ఏమి చేస్తారు చెప్పండి.

Mr. Speaker:—Why do you doubt at this stage that it is going to tampered.

డాక్టరు ఎం. వి. మైసూరా రెడ్డి:—న్యాయం నాలుగు పాదాల నడుస్తున్నది.

మిష్టరు స్పీకర్:—మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మీకు సాంప్రదాయం అయిపోయింది. దానికి కొన్ని లిమిట్సు ఉండాలి. స్పీకరుమీద నమ్మకం

ఉండదు, జడ్జిమీద నమ్మకం ఉండదు. You should have some sort of limitation. You are shifting your standards. We are not helpless. Law is there to take its own course.

When you say the property is found on the deadboby of a person, they belong to whom ? Those properties were found on the deadbody of the person.

Sri P. Ramachandra Reddy:—To the kith and kin.

Mr. Speaker:—If that contains some defamatory statement effecting his family, how can you compel anybody to disclose it. There are certain aspects. First you have to determine whose property it is. All the properties found on the body of the dead person belong to the family of the deceased.

(Interruptions)

11.40 a.m. శ్రీ టి. సీతారాం (అముదాలవలస):— అధ్యక్షా, సభలో అనేక పక్షాల నుంచి వారి తాలూకు అభిప్రాయాలు ఈ కేసు గురించి చెప్పారు. కొందరు ఆత్మహత్య అని కొందరు హత్య అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: మీరు ఈ సందర్భంలో మీ కంక్లూజన్సు చెప్పండి.

శ్రీ టి. సీతారాం — మాకు ఉన్న సమాచారం ప్రకారం అది స్వచ్ఛంద మైన మరణం అని తెలుస్తున్నది.

మిస్టర్ స్పీకర్:— కొన్ని పాయింట్స్‌గా చెప్పండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఆయన విప్‌గా మాట్లాడుతున్నారు — హత్య అని వచ్చిన తరువాత ఎంక్వయిరీ చేయించాలి కదా ?

( ఇంటరప్షన్స్ )

శ్రీ టి. సీతారాం:— ఆరు కోట్ల ప్రజలు అనుమానంతో ఉన్నారు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:— దానికి ఏమి చర్య తీసుకోబోతున్నారు. చెప్పండి — ఆత్మహత్యా, హత్యా అనేది మంత్రిగారు చెబుతారు.

డా. కె. శివప్రసాదరావు:—అధ్యక్షా, ముందు క్లుప్తంగా ఈ సంఘట నకు సంబంధించిన వివరాలు చెప్పి తరువాత చర్చలో పాల్గొన్న అనుమానాల గురించి చెపుతాను.

డా. కె. శివప్రసాద్ రావు:—29-11-87 తేదీ ఉదయం 7-10 గంటలకు మల్లెల బాబ్జి శ్రీ దుర్గా లాడ్జిలోని రూము నెం. 14లో దిగాడు. ఆయన ఉదయం సుమారు 10.00 గంటలకు రూము బాయి ద్వారా తన బ్రేక్‌ఫాస్టు తెప్పించుకున్నారు.

అప్పుడు, ఆయన తెల్ల కాగితం, పెన్ను కావాలని అడిగారు. వాటిని ఆయనకు అందజేయడం జరిగింది. ఆ తర్వాత, ఆయన బయటికి వెళ్ళి ఒక మాత్ర వేసుకున్నారు. తాను విరేచనాలతో బాధపడుతున్నానని, తాను ఏ భోజనం చేయనని రూము బాయి ద్వారా రాత్రి సుమారు 8-30 గంటలకు, ఎంక్వయిరీకి తెలియజేశారు. రెండవ ఆట సినిమాకి వెళ్ళి, అర్ధరాత్రి రూముకి తిరిగి వచ్చారు.

30-11-87 తేదీ ఉదయం, స్వీపరు తలుపుకొట్టగా, ఎటువంటి సమాధానం రాలేదు. దరిమిలా, రూము బాయి, ప్రొప్రయిటర్ ఆ రూము లోపల నుంచి తలుపు గడియ పెట్టివున్నట్లు కనుగొన్నారు. అపుడు ప్రొప్రయిటర్ రూము కిటికీ తెరచి, మల్లెల బాబ్జి బెడ్ షీట్‌తో సీలింగు ఫ్యానుకు వేళ్లాడుతూ వుండడం చూసారు. విజయవాడ శివ టౌను పోలీసు స్టేషనులో రిపోర్టు చేయడం జరిగింది. ఆ కేసును క్రిమినలు ప్రొసీజరు కోడులోని 174 వ సెక్షను క్రింద నెం. 2886/87 నేరంగా రిజిష్టరు చేయడం జరిగింది. లోపల నుంచి తలుపు గడియ పెట్టివున్నట్లు ఎస్. ఐ. కనుగొన్నారు. అపుడు ఆయన ఆ భవనం టెర్రస్ పై వున్న సిమెంటు బ్లాక్‌తో బలవంతంగా రూము తలుపును తెరిచారు. మల్లెల బాబ్జి బెడ్‌షీట్‌తో సీలింగు ఫ్యానుకు వేళ్లాడుతూ వుండడం కనుగొన్నారు. రూములో వున్న టేబల్ మీద ఫుల్‌స్కేప్ పేపరు మీద వ్రాసిన ఒక లెటర్, మరో చిన్న లెటర్‌ను కనుగొనడం జరిగింది. రూము లాక్ పేపర్ వెయిట్‌గా ఆ పేపరు మీద పెట్టివుంది. దాని ప్రక్కన విరిగిన మూతతో ఒక ఖాళీ బ్రాందీ సీసా వుంది.

ఎస్. ఐ. 30-11-87 తేదీన 15-00 గంటల నుంచి 17-30 గంటల వరకు పంచనామా నిర్వహించారు. లాడ్జి రిజిస్టరుతోపాటు పంచాయతీదార్ల సమక్షంలో ఆ రెండు లెటర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడలోని ఫోరెన్సిక్ సైన్సు ప్రొఫెసరు డాక్టరు కృష్ణప్రసాదు శవ పరీక్ష జరిపారు. ఉరిపోసుకోవడం మూలంగా ఊపిరి ఆడక మరణం సంభవించిందని రిపోర్టులో తెలియ చేయడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు ఆ శవాన్ని మల్లెల బాబ్జిగా గుర్తించారు.

నేరం జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకున్న రెండు లెటర్లను మండల రెవిన్యూ అధికారి వద్ద వుంచి, మిగిలిన 17 వస్తువులను తిరిగి ఇచ్చి వేయడం జరిగింది.

7-12-87 తేదీ గౌరవ ఎం.ఎల్.ఏ. శ్రీ వి. యం. రంగారావు ఆ రెండు లెటర్ల ప్రతులను కోరుతూ మండల రెవిన్యూ అధికారి కోర్టులో ఒక పిటీషన్‌ను దాఖలు చేసారు. మండల రెవిన్యూ అధికారి 9-12-87 తేదీన ఆ పిటీషనును త్రోసి పుచ్చారు. భారతీయ సాక్ష్య చట్టంలోని 74-సి. 1 (ii) సెక్షను ప్రకారం, ఈ దస్తావేజులు ప్రయివేటు దస్తావేజులని, ప్రభుత్వ దస్తావేజులు కావని ఆయన తెలియచేసారు.

ఈ కేసు దర్యాప్తులో వుంది. కెమికల్ ఎగ్జామినర్, హ్యాండ్ రైటింగ్ ఎగ్జామినర్ నివేదికలు అందవలసి వుంది. ఆ నివేదికలు అందిన అనంతరం తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. చర్చలో పాల్గొన్న సభ్యుల అనుమానాలకు సమాధానం చెపుతాను. రంగాగారు విచారణలో జాప్యం జరుగుతున్నది అన్నారు—విచారణలో జాప్యం జరగడం లేదు, జాప్యం జరపాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికి లేదు. 1984 జనవరి 5వ తేదీన జరిగిన ఒక సంఘటన గురించి వారు చెప్పడం జరిగింది. 5–1–84 సాయంత్రం 8–15 గంటలకు ఆ సంఘటన జరిగిన మాట వాస్తవం. మల్లెలబాబ్జి గౌరవనీయ ముఖ్యమంత్రి గారి మీద హత్యా ప్రయత్నం చేయడం జరిగింది. దానికి కారణం–అంతకు ముందు, మల్లెలబాబ్జి ఎన్టీఆర్ అభిమానిగా ఉండడం, తెలుగుదేశం పార్టీకి తన శక్తి మేరకు సహాయం చేయడం, తరువాత ముఖ్యమంత్రి ఆఫీసుకు వచ్చి ఇంటర్‌వ్యూ కోరడం జరిగింది. ఇంటర్‌వ్యూ లభించకపోవడంవల్ల . . . . . .

శ్రీ బి. బాల్‌రెడ్డి :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్–మంత్రి 9–1–1984 అని చెప్పడానికి బదులు 5–1–1984 అంటున్నారు ఏమిటి ?

డా. కె. శివప్రసాదరావు :–9–1–84 అని గౌరవ సభ్యులు చెప్పారు గాని అది 5–1–84 న జరిగింది. తనకు ఇంటర్‌వ్యూ లభించనందుకు నిరసనగా క్యాస్టు సర్టిఫికేటు చింపడం, అప్పటి నుంచి ఎన్టీఆర్ పై కక్ష పెంచుకోవడం, హత్యా ప్రయత్నం చేయడం, ఆ కేసులో ఒక సంవత్సరం శిక్ష పడటం కూడా జరిగింది. మరణ కారణం ఆత్మహత్య గానీ ఏమి గానీ—గౌరవ సభ్యులు చెపుతున్నారు–ప్రాథమిక విచారణలో అవి ఏమీ తెలియడం లేదు, దొరికిన ఉత్తరాల గురించి వారు సారాంశం తెలిపారు. లెటర్స్‌లోని సారాంశం తెలియకనే ఎమ్ ఆర్.ఓ. దగ్గర పిటిషన్ వేయడం జరిగింది. వారికి లెటర్స్ యివ్వడం జరగలేదు. ఆ లెటర్స్‌లోని సారాంశం ఎలా చెపుతున్నారో తెలియదు. ఎర్రన్నాయుడుగారు ఇందులో పోలీసు హస్తం కూడా ఉందని అన్నారు. ప్రాథమిక విచారణలో పోలీసు కన్నైవెన్స్ ఏమీ లేదని తెలుస్తున్నది ఏమైనా పూర్తి విచారణ చేయిస్తాము. ఆ రోజు లాడ్జిలో మడత మంచాలు ఎవరికి ఇవ్వలేదని చెప్పారు. మడత మంచాలు ఎవరికి ఇచ్చారో తెలియదు గానీ అతను ఆక్యుపై చేసిన రూముకు పక్కల్న, ఎదురుగా ఉన్న రూమ్సు ఖాళీగా ఉన్నాయని తెలియజేస్తున్నారు. రాజేశ్వరరావుగారు వ్యక్తం చేసిన విషయంలో – మల్లెల బాబ్జి మానసికంగా బలహీనుడు అని, బాల్యం నుంచి చదువులో గానీ ఏ వృత్తిలో గానీ అభివృద్ధి చూపక ఆత్మహత్యలు చేసుకోడానికి ప్రయత్నం చేయడం, పనికి పెట్టుకున్న వారు బయటికి పంపించడం, మానసికంగా దురలవాటులు ఉన్నాయని తెలుస్తున్నది శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పారు – చార్జి షీటు వేయడానికి అభ్యంతరం ఏమిటి అని సూసైడ్ అని వారు ముందుగా చెపుతూనే సూసైడ్ కాదు మర్డర్ అని

అనుమానం వ్యక్తం చేశారు. కనుక తొందరలో పూర్తి విచారణ చేయవలసిన అవసరం ఉంది. అంతవరకు ఈ లెటర్స్ బహిర్గతం చేయడం జరగదు. ఎమ్. ఆర్. ఓ. దగ్గిర ఉత్తరాలు ఉండడం సమంజసం కాదు, ఎమ్. ఆర్. ఓ., ఆర్. డి. ఓ., కలెక్టర్ క్రింద ఉంటారు, వారంతా రెవిన్యూ మంత్రి ఆఫీసులో ఉంటారని అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు తమ బాధ్యతలు నిర్వహించడంలో నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తారు గానీ మంత్రులు చెప్పారని ఆ విధంగా చేయరు. పోస్టుమార్టం నివేదిక రాలేదు అన్నారు. అధ్యక్షా, అది మీ దగ్గిర ఉంది, అది మీకు కూడా ఇచ్చాము.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—పోస్టుమార్టమ్ రిపోర్టు యెవరికి యిచ్చినారు ? 11-50 a.m.

డా. కె. శివప్రసాదరావు :—స్పీకర్ గారికి. గౌరవనీయులైన శ్రీ ఇంద్రసేనా రెడ్డి గారు యే సెక్షను క్రింద కేసు పెట్టడం జరిగిందని అన్నారు. వారికి యింతకు ముందే తెలియచేయడం జరిగింది. సెక్షన్ 174, సి.ఆర్.పి.సి నం. 296/87 క్రింద విజయవాడ త్రిటౌన్ పోలీసు స్టేషన్‌లో యీ కేసు రిజిష్టరు చేయడం జరిగింది. గౌరవనీయులైన శ్రీ నర్సింహారెడ్డిగారు, రాఘవరెడ్డిగారు దీనికి జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే బాగుంటుందని అన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకొనేదానిలో కాని దోషులను శిక్షించే విషయంలో కాని ప్రభుత్వం యేమాత్రం వెనుకాడదు. అందువల్లనే యిప్పుడు ఉన్నటువంటి డాక్యుమెంట్స్ వివరాలన్నీ అక్కడ ఎగ్జిక్యూటివ్ మేజస్ట్రేట్ కస్టడీలో ఉంచడం జరిగింది. అక్కడ యీ హేండ్ రైటింగ్ ఎక్స్‌పర్ట్సు నుంచి నివేదిక రావలసి ఉంది. అక్కడ చనిపోయిన వ్యక్తి ప్రక్కనే ఉన్న బ్రాందీ సీసాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఆయన యేమైనా త్రాగిన మత్తులో ఉన్నారా అనే విషయంగా యివన్నీ దృష్టిలో పెట్టుకొని అందుకు సంబంధించిన కంటెంట్స్ యివన్నీ వారంట్ ఎక్స్‌పర్ట్స్‌కు పంపించడం జరిగింది. వారి నివేదిక రావలసి ఉంది. ఈ మధ్యలో ఈ విచారణను సి.బి.సి.ఐ. డిపార్టుమెంటుకు పంపించడం జరిగింది. ఈ నివేదిక అంది విచారణ పూర్తి అయిన అనంతరం చార్జుషీట్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—దీనిమీద జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే ప్రజలకు మీమీద అనుమానం పోతుంది కదా. లేనివి అన్నీ ఒక పీనుగు రాజకీయాలు వేస్తూ ఉంటే మీరు దీనిని జుడీషియల్ ఎంక్వయిరీకి వేసి మీమీద అనుమానాలు పోయి వాస్తవాలు బయట పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేస్తే మంచిది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, నా పాయింట్ ఆవ్ సబ్‌మిషన్ యేమిటంటే గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారితో మాట్లాడేటప్పుడు దీనిమీద జుడిషియల్ ఎంక్వయిరీకి యెందుకు అడుగుతున్నానంటే యిందులో విషయం చిన్నది, అంత ప్రాముఖ్యం లేదని వారి దృష్టిలో లేకపోవచ్చును, కాని

ఇది రాష్ట్రవ్యాపితంగా ప్రాధాన్యత సంతరించుకున్నది. రెండవది అధికారపార్టీకి సంబంధించిన వ్యక్తులకు ప్రమేయం ఉన్నట్లు బాహాటంగా ప్రచారంలో ఉంది. కాబట్టి యీ ప్రభుత్వం పరిశుభ్రంగా పరిపాలన చేస్తున్నదని చెప్పుకోవాలంటే అది జుడీషియల్ ఎంక్వయిరీ ద్వారానే సాధ్యం అవుతుంది. వేరే విధంగా పి.బి.సి.ఐ.డి.సి. ద్వారా సంపూర్ణంగా ఎంక్వయిరీ జరగదు. అది న్యాయంకాదని ఆ విధంగా జుడీషియల్ ఎంక్వయిరీ ఆలోచించాలని కోరుతున్నాను.

( యింటరప్షన్స )

మిస్టర్ స్పీకర్ :— నేను యెవరినీ మాట్లాడడానికి ఆపడం లేదు. దీనికి ఒక పద్ధతి ఉంది. ఇది యిన్వెస్టిగేషన్ స్టేజ్‌లో ఉంది. ఇక్కడ చర్చిస్తే నిందలు మోపడానికి అవకాశం ఉంది. కాని యిది యిన్వెస్టిగేషన్‌కు ఎఫెక్టు అవుతుంది. బేసిక్ లా సారాంశం అది. అందువల్ల యిక్కడ నే నిర్ణయం చేసుకుంటే యెట్లా అవసరం ఉంటే నేనే ఎలా చేస్తాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చిందని మంత్రిగారు అన్నారు. ఆ రిపోర్టులో యేమి ఉందో తెలియదు. చెప్పలేదు. సమాధానం చెబుతున్నారు. అక్కడ పోలీసువారు యేమి చెబుతున్నారంటే ఆత్మహత్య అంటే ఉరి పోసుకొని చస్తే వాని నాలిక బయటకు రావాలి. అసలు ఆ ఫ్యాన్ ఎత్తు యెంత ఉంది ? వాని కాళ్ళు భూమికి దిగినాయా? లేక పైకి ఉన్నాయా నా అనుమానాలు క్లియర్ చేయాలి కదా ?

శ్రీ మహమ్మద్ రజబలి :— నా పాయింట్ అఫ్ ఆర్డరు యేమిటంటే మినిష్టరుగారు సమాధానం యిచ్చినారు. ఈ అనుమానాలు తొలగించడానికి ఆయన కాలు యెట్లా పోయింది, ముక్కు యెట్లా ఉంది అన్నది కాదు, అటు వైపు ఆర్గ్యుమెంటు చేసేది ఆపి దీనికి జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే బాగుంటుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— నేను తమ ద్వారా మంత్రి గారికి రెండు విషయాలు చెప్పవలసి ఉంది. గత నాలుగు రోజులుగా పత్రికలలో రకరకాలయిన కథలు వస్తున్నాయి. నిన్న సాయంత్రం ఆంధ్రపత్రికలో పోలీసుల స్వార్థానికి బాబ్జి బలి అనో లేక న్యూస్ టైములో, ఆంధ్రప్రభలో బాబ్జి హత్య చేయబడినాడనేది మీ దృష్టికి వచ్చిందా ? మీరు యిన్వెస్ట్‌గేషన్‌లో, వారు ఆత్మహత్య చేసుకున్నారా ? లేక హత్య చేయబడినాడా అనేది విచారణలోకి పోతున్నారా ? ఎందుచేతనంటే హత్య చేయబడినాడని వారు చెబుతున్నారు. ఈ విధంగా ఉన్నప్పుడు ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కాళ్ళు రెండూ మోకాళ్ళ వరకు నేలకు అనుకొని ఉన్నాయని పత్రికలద్వారా తెలుస్తోంది. దీనికి అనాడు ఉత్తరాలు యేవైతే ఉన్నాయో. వారు ఆ లాడ్జికి వెళ్ళినారని, అంతకు ముందు ఒక శాసనసభ్యుని ద్వారా విజయవాడ పట్టణం తిరిగినారని కొంతమంది చెప్పడం జరుగుతోంది. నేను యెవరినీ అపాదించడం లేదు. ఇది హత్యా ? లేక

ఆత్మహత్యా? లేక దీనిని ఆత్మహత్యగా చూపించడంకోసం యీ ఉత్తరాలు ప్రయత్నపూర్వకంగా వ్రాసినారా ? లేదా? ముఖ్యమంత్రి రామారావు గారికి హత్యాప్రయత్నం చేసిన దగ్గర నుంచి.......

(ఇంటరప్షన్స్)

దీనికి సమగ్రమైన విచారణ జరగడం లేదు. అందువల్ల మీ ఉన్నతాధికారులు ఐ.జి.పి. లెవెల్‌లో ........

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— మీరు జుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోండి.

శ్రీ టి. సీతారాం:— అధ్యక్షా, యిప్పుడు మంత్రిగారు పోస్టుమార్టమ్ రిపోర్టు ఉందని ఉన్నారు. ఆ మల్లెల బాబ్జి శరీరం మీద, చాతిమీదనా, కాని తొడమీద కాని బ్లడ్ మరకలు అటువంటివి యేమైనా ఉన్నాయా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— అవన్నీ జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే వస్తాయి కదా?

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:— నేను ఎవరినీ ఎతా చేయడం లేదు.

డా. కె. శివప్రసాదరావు:— గౌరవ సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లు యిది ఆత్మహత్యా? హత్యా అనేది పేపర్లలో చూడడం జరిగింది. వాటి మెరిట్స్, డీమెరిట్స్‌లోకి వెళ్ళడం విచారణ పూర్తి అయ్యే దాకా సాధ్యం కాదు. సీతారాం గారూ కూడా అనుమానాలు వ్యక్తం చేసినారు. అది పోస్టుమార్టమే అనే కాని యాంటీ మార్టం కాదని నివేదికలో వచ్చిన వాస్తవం.

(ఇంటరప్షన్)

శ్రీ టి. సీతారాం:— అనుమానాలు క్లియర్ కావడానికి మాట్లాడడానికి తమరు అవకాశం యివ్వకపోతే యెట్లా?

మిస్టర్ స్పీకర్:— మీరెవరు? ఆ అనుమానాలు క్లియర్ చేయడానికి. ఆ బాధ్యత యిన్వెస్టిగేషన్‌ది.

(ఇంటరప్షన్)

శ్రీ టి. సీతారాం:— మీరు హవుస్ హవుస్ కమిటీకి అడగండి అవసరం అయితే.

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారూ, యీ జుడీషియల్ ఎంక్వయిరీ గురించి చెప్పండి. అది జుడీషియల్ ఎంక్వయిరీ ద్వారానా లేక వేరే పద్ధతి ద్వారా చేస్తారా ?

డా. కె. శివప్రసాదరరావు:— ఇందులో పూర్తి విచారణకు సి.బి.సి.ఐ.డి ఐ. జి. ర్యాంక్‌లో అప్పాయింట్ చేయడానికి అభ్యంతరం లేదు. అట్లాగే జుడీషియలు ఎంక్వయిరీగా లేకపోతే హౌస్ కమిటీనా అనేది తమరు యేది ఆదేశిస్తే దానిని అమలుజరపడానికి యీ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

12-00 noon Sri A. Dharma Rao:–Accordjng to the Home Minister, a case under Section 174 CR.P.C. was registered and FIR was sent. When FIR is sent, any material object or material papers along with the case have to be sent to the judicial magistrate. Here why were they sent to the executive magis'rate? They have to be kept with the judicial magistrate alone. That is the normal and general procedure. There is a deviation from the procedure in the case.

(Interruption by Sri T. Seetaram.)

Sri A. Dharma Rao:–I eannot answer these ignorant questions. There must be some legal knowledge. I expect the Hon'ble member to know something about law. You have to know the Cr.P.C., the Evidence Act, the I.P.C. and the procedures of law. There is no use of muscle power and lung power here.

(Repeated interruption by Sri T. Seetaram)

Mr. Speaker:-You are the whip. More responsibility lies on you. You should not disobey the directions of the Speaker. You are supposed to carry out the orders of the Speaker. ఒక సభ్యుడు మాట్లాడుడూ ఉంటే మీరు ఎందుకు మధ్యలో లేచి మాట్లాడుతారు? నేను యిక్కడ ఉన్నాను కదా? మీరు మధ్యలో ఎందుకు లేచి మాట్లాడుతారు. మీరు కూడా పొజిషనులో ఉన్నారు. మీరు ముఖ్యమంత్రిగారికి అటు ప్రతిపక్షాలకు లింకుగా ఉన్నారు. మీరు ఎందుకు ఇన్‌వాల్వ అవుతారు? యిది స్యూసైడా, హాత్యా యిట్లాగు ఇంప్లికేషన్సు ఉన్నాయి. ఆఫీసర్సు ఏమి చెబుతారు. I am here to look after the interests of the entiers House ఎవిడెన్సు ఏక్టు ఉంది. చట్టాల పరిధిలో మనం వ్యవహరించుకుంటూ పోవాలి దానిని మించి పోయే అవకాశం లేదు. మీ విమర్శలు, మీ దాఖలాలు కమీషను ముందు గాని, ఎంక్వైరీ ముందుగాని పెట్టవచ్చు-ధర్మారావు గారూ మీరు అడిగిన దానికి ..

I have given you chance. Ultimatly the Cr. P.C. has to take its own course. Cr.P.C. is there. We have the evidence Act. Ultimately, it is not the Government to answer all these things. If the Executive Magistrate does not exercises righ's, you have got the District Magistrate or the High Court: You can pull those agencies and see that he discharges his duties. They have to interfere with the regular powers of the District Magistrate. How do you expect the Government

The Home Minister has left it out to be whether judical enquiry or House Committee.

Sri Kodela Siva Prasada Rao :--Any enquiry. In Hon. Speaker directs it, we are prepared to it.

Mr. Speaker :– Whether it is a fit case-judicial enquiry. Now I adjourn for half-an-hour.

(The House then adjourned at 12.05 p m. for Coffee breake)

The House Reassembled at 12–40 p.m.

(Mr. Deputy Speaker in the Chair)

Mr. Deputy Speaker:—All papers on the Agenda are deemed to have been laid on the Table of the House. 12-40 p.m.

Papers Laid on The Table

G.O.Ms.No. 378, 383, 391, 397, 398, 399, 400, 422, 600, 621 7, 622, PR&RD (Mandals - I) dated: 22/6, 25/6, 27/6, 27/6, 29/6, 29/6, 3/7, 17/10, 7/11 & 7/11 of 1987.

"Copies of the following notifications with which certain rules have been made as required under sub-section (2) of section 92 of A. P. Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986

| S. No. | G. O. No. and Date. | Date of publication in the Gazette. |
|---|---|---|
| 1. | G.O.Ms.No. 378 PR&RD (Mandals-I) Dept., dt. 19 6-1987. | 22-6-1987 |
| 2. | G.O.Ms.No. 383, PR&RD (Mandals-I) Dept., dt. 20-6-1987 | 25-6-1987 |
| 3. | G.O.Ms.No. 391 PR&RD (Mandals-I) Dept., dt. 24-6-1987 | 27-6-1987 |
| 4. | G.O.Ms.No. 397 PR&RD )Mandals-I) Dept.., dt 24-6-1987 | 27-6-1987 |
| 5. | G.O.Ms.No. 398 PR&RD (Mandals-I) Dept., dt. 25-6-1987 | 27-6-1987 |
| 6. | G.O.Ms.No. 399 PR&RD (Mandals-I) Dept., dt. 25-6-1987 | 29-6-1987 |

| Sl. No. | G.O.No. and Date. | Date of Publication in the Gazette. |
|---|---|---|
| 7. | G.O.Ms.No. 400 PR&RD (Mandals-I) Dept., dt. 25-6-1987 | 29-6 1987 |
| 8. | G.O.Ms.No. 422 PR&RD (Mandal-I) Dept. dt. 1-7-1987 | 3-7-1987 |
| 9. | G.O.Ms.No. 600 PR&RD (Mandals-I) Dept. dt. 15-10-1987 | 17-10-1987 |
| 10. | G.O.Ms.No. 621 PR&RD (Mandals-I) Dept., dt. 3-11-1987 | 7-11-1987 |
| 11. | G.O.Ms.No. 622 PR&RD (Mandals-I) Dept., dt. 3-11-1987 | 7-11-1987 |

G.O.Ms. No. 929, Rev. (E) Dept., Dated 26-9-1987

"Copy of the amendment issued in G.O.Ms.No. 929, Rev. (E) Dept. dated 26-9-87 to the Andhra Pradesh Distillery Rules, 1970 and Andhra Pradesh Brewery Rules, 1970 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968."

G.O.Ms.No. 970, Rev., dated 8-10-1987

"Copy of the Andhra Pradesh Entry of Goods into Local Area Tax Rules, 1987 issued in G.O.Ms.No. 970, Rev., dated 8-10-87 as required under sub-section (3) of section 31 of the Andhra Pradesh Entry of Goods into Local Area Tax Act, 1987."

## BUSINESS OF THE HOUSE

శ్రీ వి. మోహన్ రంగారావు :— స్పీకర్ గారి చాంబరులో స్పీకర్ గారిని కలిసి మాట్లాడినప్పుడు ఉదయం మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగిస్తామని అన్నారు. తమరు దయచేసి దానిని గురించి ఎనౌన్స్ చేయండి.

శ్రీ సి. చంద్రశేఖర్ :— పూర్తిగా తొలగించమంటే ఎట్లా? వారు స్పీకర్ గారి చాంబరులో ఏమి మాట్లాడారో, వారు ఏమి అన్నారో ఇక్కడ సభలో తెలియజేయకుండా, 'తొలగించండి' అని అంటే ఎట్లా? తొలగించడానికి వీలు లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇదివరకే స్పీకరుగారు రూలింగు ఇచ్చారు

## GOVERNMENT MOTION

re : Cotton Transport Act, 1923 (Central Act III of 1923) —in pursuance section 8.

Sri Vasantha Nageswara Rao :—Sir, I beg to move :

"That in pursuance of section 8 of the Cotton Transport Act 1923 (Central Act III of 1923) (hereinafter referred to as the said Act) that the following draft Notification which it is proposed to make in exercise of the powers conferred by section 3 and 7 of the said Act, be approved." (Draft Notification circulated separately).

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That in pursuance of section 8 of the Cotton Transport Act, 1923 (Central Act III of 1923) (hereinafter referred to as the said Act) that the following draft Notification which it is proposed to make in exercise of the powers conferred by section 3 and 7 of the said Act, be approved." (Draft Notification circulated separately)

The Motion was adopted.

## GOVERNMENT BILLS

1. The A.P. Local Bodies' Electoral Reforms Bill, 1987

Sri K. Ramachandra Rao :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Local Bodies' Electoral Reform Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Local Bodies' Electoral Reforms Bill, 1987."

The Motion was adopted and the Bill was introduced.

2. The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987

Sri Vasantha Nageswara Rao :—I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987".

The Motion was adopted and the Bill was introduced.

3. THE A. P. UNIVERSITY ACTS (SECOND AMENDMENT) BILL, 1987

Sri D. Satyanarayana :—Sir with your permission, on behalf of the Minister for Education, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Second Amendment) Bill, 1987".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Second Amendment) Bill, 1987".

The Motion was adopted and the Bill was introduced.

4. THE ANDHRA PRADESH SPORTS AUTHORITIES BILL, 1987

Sri J.R. Pushpa Raju :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Sports Authorities Bill, 1987".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Sports Authorities Bill, 1987".

The Motion was adopted and the Bill was introduced.

## STATUTORY RESOLUTION

re : Disapproval of the A.P. Mandala PrajaParishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Ordinance, 1987 (A.P. Ordinance No. 6 of 1987.)

Sri M. Omkar :—Sir, I beg to move :

"This House disapproves the Andhra Pradesh Mandala Praja Parishad, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Ordinance 19 7 (A.P. Ordinance No. 6 of 1987) promulgated by the Governor on the 8th September, 1987."

Mr. Deputy Speaker :—Resolution moved.

## Government Bills

The A.P. Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987. (L. A. Bill No. 56 of 1987)

Sri K. Ramachandra Rao :— Sir, I beg to move: "Andhra Pradesh Mandala Praja Parishads Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ కె. రామచంద్రరావు :— అధ్యక్షా, అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వ యంత్రాంగమును ప్రజల దగ్గరకు తీసుకొని పోవలెననే సదుద్దేశముతో మాండలిక రాజ్యాంగ విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం గౌరవ సభ్యులకు విదితమే. ప్రప్రథమంగా ఈ మాండలిక రాజ్యాంగ విధానాన్ని ప్రవేశపెట్టి చట్టాన్ని చేసుకొన్న ఘనత ఈ శాసన సభకే దక్కింది. అయితే ప్రస్తుతం పెట్ట దలచుకొన్న అమెండ్ మెంట్ చాలా చిన్న అమెండ్ మెంట్. స్టాపు పాటరన్ విషయంలో ఒక చిన్న సాంకేతిక సవరణ మాత్రమే ఇందులో పొందుపరచడం జరిగింది. సమితులను తీసివేసి, మండల్ ప్రజా పరిషత్తులకు ఎన్నికలు జరపడం గౌరవ సభ్యులకు తెలుసు. ఇదివరలో పంచాయితీ సమితి చట్టములో మానేజరు సూపరిన్ టెండెంట్ పోస్టులకు ప్రొవిజన్ వుండింది. మండల్ ప్రజాపరిషత్తులు వచ్చిన తరువాత వాటి అవసరం లేదని తీసివేయడం జరిగింది. ఇపుడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ అబ్జర్వేషన్ ప్రకారం సెక్షన్ 80 లో ఆ ప్రొవిజన్ ను ఇపుడు మరల పెట్టుకొంటున్నాము. అయితే మండల పరిధి చాల చిన్నది కాబట్టి, అధికార వికేంద్రీకరణ దృష్టిలో పెట్టుకుని యూనిట్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ చిన్నదిగా

ఉండాలనే దృక్పథంతో ఒక సమితి ఏరియాలో మూడు నుంచి నాలుగు వరకు మండలాలను మనం ఏర్పాటు చేసుకున్న విషయం దానికి గైడులైన్సు ఇచ్చిన విషయం సభ్యులందరికి తెలిసినదే. అయితే ఈ సందర్భంగా సమితిలో ఉన్న స్టాపింగు పాటర్న్ మండలాలలో ఉంచడం సమంజసం కాదని అధిక వ్యయభారముతో కూడిన సమస్య అనే ఉద్దేశంతో దానికి సరిపడ మండలు చిన్న యూనిట్ గా ఆ యూనిట్ కి సరిపడ కొత్త స్టాపింగు పాటర్న్ ఉండాలని ఒక జి. ఓ. ద్వారా స్టాపింగు పాటర్న్ ఇచ్చిన విషయం కూడా గౌరవ సభ్యులకు అందరికి తెలిసినదే. దాంట్లో మినిస్టీరియల్ స్టాఫ్ కి సంబంధించినంతవరకు మేనేజర్ పదవి అవసరం లేదు సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు ఎల్.డి.సి.లు, టైపిస్టు మున్నగు వారు ఉంటే సరిపోతుంది అని వివరాలతో కూడినటువంటి జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. అయితే పంచాయతి సమితిలో పనిచేసే మేనేజర్లు ట్రిబ్యునల్ కి పోవడం, ట్రిబ్యునల్ లో మరి చట్టములో మేనేజరు పదవి ఉన్నంతవరకు వాళ్ళను ఆ మేనేజరు పోస్టులను కూడా మండలులో కూడా క్రియేట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇది అధిక వ్యయభారముతో కూడినదే కాకుండా సమంజసమైన వాస్తవంగా పని ఉండే సమితులుకాక ప్రతి మండలములో మేనేజరు పోస్టును పెట్టమని ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం సమంజసం కాదు అనే ఉద్దేశంతో వర్క్ లోడు కూడా అంత లేదని స్టాపింగు పేటర్న్ ని సవరించాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుని సుప్రీమ్ కోర్టులో అప్పీలు వేయడం జరిగింది. సుప్రీము కోర్టులో ఈ వ్యవహారం నడుస్తూ ఉంది. అయితే దరిమిలా చట్టములో మేనేజరు పదవి ఉండటంవల్లనే ఈ చిక్కు వచ్చినందువల్ల అది తీసివేయాలనే ఉద్దేశంతో సెక్షన్ 80 లో సబ్ సెక్షన్ (5) కి ఇది తీసివేయడానికి తెచ్చిన సవరణ తప్ప దీంట్లో ప్రధానమైన సమస్య ఏమీ లేదు. కనుక దీనిని గౌరవ సభ్యులు అందరు సహృదయతో ఆలోచన చేసి సెక్షన్ 80 లో సబ్ సెక్షన్ (5) డిలిట్ చేయడానికి ఆ మేనేజరు సూపరింటెండెంటు పదవులను చట్టములో లేకుండా తీసివేయడానికి ఇది ఉద్దేశించిన బిల్లు కాబట్టి ఒక టెక్నికల్ గా వచ్చినటువంటి సాంకేతికపరమైన ఇబ్బంది తప్ప ఇంక పెద్ద సవరణ కాదు. అందువల్ల సభ్యులందరు ఏకగ్రీవంగా దీన్ని ఆమోదించాలని ఈ సభా ముఖముగా సవినయంగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— అధ్యక్షా, పంచాయతీ సమితి జిల్లా పరిషత్తు ఎత్తు పోయిన తరువాత ఈ మండల ప్రజా పరిషత్తు చట్టము వచ్చిన తరువాత అది ప్రవేశ పెట్టినప్పుడే గౌరవ మంత్రిగారికి చెప్పినాము. దీనిని సెలెక్టు కమిటీకి పంపండి సెలెక్టు కమిటీనుంచి వచ్చిన తరువాత అక్కడ అంతా క్షుణ్ణంగా చర్చించిన తరువాత దీనిని పాస్ చేసుకుంటే బాగుంటుంది అని చెప్పినాము. తొందరపాటుతో లెజిస్లేషన్ పాస్ చేస్తే ప్రతి సెషనులోను మరల

ఒక ఎమెండుమెంటు తేవడం జరుగుతుంది. ఈ చట్టము వచ్చినాక ఇది నాలుగవ సారి ఎమెండుమెంటు తీసుకురావడం దీనికి బదులు ముందుగా సెలెక్టు కమిటీకి పంపి అక్కడ మొబిలైజు చేసి చేస్తే తరువాత ఇన్ని ఎమెండుమెంట్సు అవసరమయ్యేవి కాదు. అది మంచి సంప్రదాయము. ఈ రోజు మనం లెజిస్లేషన్ పాస్ చేసిన తరువాత అవి కోర్టులో కొన్ని క్లాజులు స్ట్రైక్ డౌన్ అవడం మరల ఆర్డినెన్సుల ద్వారా ఏమెండుమెంట్లు చేయడం తరువాత వాటిని రెక్టిఫై చేసుకోవడం ఇది మంచి సాంప్రదాయం కాదు. ఒక్కొక్కసారి మనం చర్చించినది ఒకటి ఇక్కడ మంత్రులు కన్‌సీడ్ అయినది ఒకటి ఇంప్లిమెంటేషనులో వచ్చినది మరొకటి అయి అనేక ఇబ్బందులు రావడం మనం గమనిస్తూనే ఉన్నాము. కాబట్టి ఏదైనా లెజిస్లేషన్ చేయదలచుకుంటే మొదలే అన్ని విషయాలు సమగ్రంగా ఆలోచించి కాంప్రహెన్సివ్‌గా బిల్లు ఉండడానికి దానిని సెలెక్టు కమిటీకి పంపి అక్కడ ఒక వారము రోజులు చర్చించిన తరువాత అందరి అభిప్రాయాలు పబ్లిక్ ఒపీనియన్ దాంట్లో కూడుకున్నప్పుడు అవి జుడీషియల్ స్క్రూటినీకి తట్టుకుని నిలబడగలుగుతాయి. ఉదాహరణకు గ్రామ పంచాయతి చట్టము తీసుకోండి. కార్పొరేట్ కంపెనీలో పని చేసేవారు గవర్నమెంటు కంపెనీలలో పనిచేసే వారికి అనర్హత ఉండె. మండల ప్రజాపరిషత్తు చట్టము చర్చలో ఉన్నప్పుడు అపోజిషన్ మెంబర్సు రిక్వెస్టువల్ల దానిని పంచాయతీరాజ్ మినిష్టరు గారు డ్రాప్ చేసినారు. కన్‌సీడ్ అయినారు. కార్పొరేట్ బాడీ, పబ్లిక్ సెక్టారు బాడీలో ఉన్న ఎంప్లాయీస్ నిలబడగలుగుతారు అన్నారు. జిల్లాప్రజాపరిషత్తు మండల ప్రజాపరిషత్తు ఎన్నికలలో అటువంటివారు నిలబడి గెలిచినారు. ఇప్పుడు హైకోర్టులో ఎలక్షను పెటీషన్సు పడి ఉన్నాయి. వాటిలో చాల భాగము దీనిని గురించే ఉన్నాయి. ఎందుకంటే మండల ప్రజాపరిషత్తు చట్టములో ఇది డిస్‌క్వాలిఫికేషన్సు లిస్టులో ఇది లేదు. కాని గ్రామ పంచాయతీస్థాయిలో ఇది క్లియరుగా లేదు. అందువల్ల అక్కడ మరల ఇది డిస్‌క్వాలిఫికేషన్ అయినది. వేగ్‌గా ఉండడంవల్ల తొందరపాటు లెజిస్లేషన్ వల్ల ఈ ఇబ్బంది వచ్చినది. ఇప్పుడు సర్వీసుకి సంబంధించి మీ ఇబ్బందులు మేము గమనించాము. ఇట్లా పీస్ మీల్ లెజిస్లేషన్‌గా కాకుండా కాంప్రెహెన్సివ్‌గా ఉంటే బాగుండేది. ఇది మన మీద ఈ హౌసుమీద రిఫ్లెక్టు అవుతుంది. సమస్య ముందుకు వచ్చినప్పుడు మీరు భవిష్యత్తును సరిగా ఆలోచించలేరు అని మన పైనరిఫ్లెక్టు అవుతుంది. అప్పటికప్పుడు బిల్లులు తీసుకువచ్చి అప్పుడే పాస్ చేసుకోవాలనుకోవడంవల్ల ఈ ఇబ్బంది వస్తున్నది. లాస్ స్ట్రైక్ డౌన్ అవుతున్నాయి. పంచాయతి రాజ్ వ్యవస్థను గురించి భారత దేశంలో అందరికి నేర్పగలిగినంత ఇన్‌ఫర్మేషన్ మన దగ్గర ఉంది. మనకు భారత దేశంలోనే మంచి పేరు ఉంది. అటువంటప్పుడు ఇంత చిన్న చిన్న విషయాలు చేయడం వల్ల మనకు డిస్‌క్రెడిట్ వస్తుంది. ఈ బిల్లును మేము వ్యతిరేకించడం లేదు. మేము సపోర్టు చేస్తున్నాము. ఈ ఇష్యూ మేము కన్సీడ్

అవుతాము, మనకు చాలా అనుభవాలు ఉన్నాయి. మనకు అనుభవం కల ఆఫీసర్లు ఉన్నారు. ఆ అనుభవాలను ఆచరణలో పెట్టాలంటే నెమ్మదిగా చేసుకోవాలని వారి ఆటెన్షన్ డ్రా చేస్తూ ఈ బిల్లును మేము కూడా బలపరుస్తున్నాము.

1-00 p.m. శ్రీ పి. వెంకటపతి: —అధ్యక్షా యీ ఆంధ్రప్రదేశ్ మండల్, ప్రజా పరిషత్తులు మరియు జిల్లా అభివృద్ధి సమీక్షా మండలులకు సంబంధించిన బిల్లును తీసుకవచ్చిన కారణాలు యిపుడు రామచంద్రా రెడ్డిగారు చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను, రామచంద్రా రెడ్డి గారు చెప్పినట్లుగా ఏ చట్టానికైనా పదే పదే యీ విధంగా సవరణలు చేయడం కంటే ముందుగానే బిల్లు తీసుకువచ్చినపుడు అన్నీ ఆలోచించుకుంటే మంచిది. బిల్లు తీసుకువచ్చే ముందే ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకుంటే యిట్లా తొందరగా ప్రవేశ పెట్టకముందు, ప్రవేశ పెట్టిన తరువాత సవరణలు చట్టానికి తీసుకురావడం జరిగి ఉండేది కాదు. ఈ బిల్లును సిద్ధాంత రీత్యా వ్యతిరేకించేది బ్రహ్మాండంగా బలపరచవలసింది కూడా యిందులో ఏమీ లేదు. ఇప్పుడు ముఖ్యంగా ఈ పంచాయతీలకు ఎన్నికలు ఎపుడు పెడతారు? ఈ విధంగా ఈ కాల పరిమితులు పొడిగించుకుంటూ సంవత్సరం గడిచిపోయింది. ఇదివరకే 6 నెలలు చొప్పున రెండు సార్లు యీ గడువును పొడిగించారు, గతసారి యీ బిల్లు తీసుకువచ్చినపుడు మంత్రిగారు తప్పకుండా ఎన్నికలు పంచాయతీలకు జరుపుతామన్నారు. అంతకుముందు కూడా అట్లాగే చెప్పారు? ఇపుడు ఎలక్షన్స్ పంచాయతీలకు ఎపుడు జరుపుతారు? 1988 జాన్యువరిలోనా, ఫిబ్రవరి నెలలోనా అనేది మంత్రిగారు చెప్పాలి. వారు ఒక హామీని యీ డేట్ లోపల ఎన్నికలు జరుపుతామని సభలో ప్రకటించాలి. ఈ పంచాయతీలను 4, 5 చిన్న వాటిని పెద్ద వాటిని కలుపుతామని చెప్పి ఒక గందరగోళ పరిస్థితిని సృష్టించారు. అందువల్ల యీ బిల్లును బ్రహ్మాండంగా బలపరచవలసిన అవసరం లేదు, వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ఇది ఎట్లాగూ యీ సభలో పాసు అవుతుంది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ మండల్ ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు మరియు జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల 1987 బిల్లును పంచాయతీరాజ్ శాఖామాత్యులు ప్రవేశ పెడుతూ మన రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించినట్లు చెప్పారు. కాని నిజంగా మనం ఆలోచన చేస్తే మండల్ ప్రజాపరిషత్తులకు జిల్లా ప్రజాపరిషత్తులకు ఏమీ ఆర్థిక వనరులు లేవు అధికారాలు కూడా వారికి ఏమీ లేవు. అక్కడ పరిస్థితి చూస్తే అక్కడ పరిపాలన అంతాకూడా స్థంబించి పోయింది. అక్కడ కొద్దిరోజులు పోతే జీతాలు యివ్వడానికి కూడా డబ్బు లేదు. ఈ పంచాయతీలకు ప్రభుత్వం ఏవిధమైన డబ్బు

కేటాయించడం లేదు. మేము యిదివరకే చెప్పిందేమిటంటే ఆర్థిక వనరులు లేకుండా యీ పంచాయితీలు బాగుపడవని కనీసం ప్రతి పంచాయతీకి 10 లక్షల రూపాయలైన ప్రభుత్వం కేటాయించాలని చెప్పడం జరిగింది. అట్లాగ డబ్బు యిచ్చినపుడు మాత్రమే భారతదేశంలో చరిత్రను సృష్టించినట్లు అవుతుంది. ఆర్. ఎల్. జి. పి. క్రింద, ఎన్. ఆర్. ఇ. పి. క్రింద సెంట్రల్ గ్రాంట్సు ఉన్నాయి. అయినా జిల్లా పరిషత్తులకు చెరువులు, కుంటలు రిపైర్ చేసుకోవడానికి కూడా డబ్బు ఉండడం లేదు. అందువల్ల రిపైర్స్ జరగడం లేదు. కేటాయించిన రెండు మూడు లక్ష రూపాయలూ కూడా ప్రభుత్వ పంచాయతీలకు ఇన్‌స్టాల్‌మెంట్సులో యిస్తున్నారు. అందువల్ల గ్రామాలలో యీ చెరువులు, కుంటలు రిపైర్స్ లేక అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. అంతేకాకుండా యీ మండల్, జిల్లా పరిషత్తులలో అవినీతి ఎక్కువ అవుతున్నది. దీనిని అరికట్టాలి. ఈ మధ్య యీ ప్రభుత్వం ఒక జీ. ఓ. యిచ్చారు అదేమంటే 30 కిలో మీటర్ల దూరంలో స్వగ్రామం ఉంటే బదిలీ చేయా అనేది అందులో పెట్టారు. కాని తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటే అటువంటి ఏమీ లేదు. వేల సంఖ్యలో టీచర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇపుడు స్పెషల్ టీచర్సును పెట్టారు. ఆ స్పెషల్ టీచరు పేరుతో డబ్బులు కాజేసున్నారు. ఈ శిక్షణ పొందిన టీచర్సు నుంచి వారికి ఉద్యోగాలు యిస్తామని చెప్పి స్పెషల్ టీచర్సు దగ్గరనుంచి వేలకు వేల రూపాయలు తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ఉండే అవినీతి పద్ధతిని అరికట్టాలి. రెండవ విషయం ఏమిటంటే సి. పి. వెల్సు విషయంలో హరిజనులకు గత సంవత్సరం 20 వేల రూపాయలు యిస్తే దానిని యిపుడు 14,000 రూపాయలకు తగ్గించారు. చీఫ్ ఇంజనీర్లు కూర్చొని ఆ విధంగా 14,000 రూపాయలకు తగ్గించడం జరిగింది. హరిజనులకు వెల్సు త్రవ్వుకోవడానికి అదనంగా డబ్బు యివ్వవలసింది పోయి యీ విధంగా డబ్బు తగ్గించడం భావ్యం కాదు. ఈ విధంగా చీఫ్ ఇంజనీర్లు వెల్సుకు 14 000 లకు తగ్గించిన దానికి సంబంధించినా దగ్గర జీ. ఓ. కూడా ఉంది. కాని ఈ మైనర్ ఇరిగేషన్ స్కీములకు అసలు డబ్బు లేదు. మైనర్ ఇరిగేషన్ 1–10 p. m. టాంకులు రిపేరు కావడం లేదు. మనం అనవు డబ్బులు సమకూర్చేవరకూ జిల్లా ప్రజాపరిషత్ కార్యక్రమాలు జరగవని నేను మొదటే చెప్పాను. అందువల్ల 10 లేక 14 లక్షల రూపాయలమేరకు అదనంగా నిధులు కేటాయించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ సవరణకు మేము వ్యతిరేకం కాదు. కాని ఈ సమస్యలు మన ముందు ఉన్నాయి వాటిని పరిష్కరించకుండా ఇది చరిత్రాత్మకమైందని అంటే సరైంది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు:—అధ్యక్షా, ఈ రోజు పంచాయతీరాజ్ మంత్రి గారు ప్రవేశ పెట్టిన అమెండ్‌మెంట్ చిన్నదే అయినప్పటికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య వ్యవస్థకు కట్టుబడి వుంటామని చెప్పిన ప్రభుత్వం ఏ విధంగా నడుస్తున్నదో స్పష్టంగా కనబడుతున్నది. ఎందుకంటే 1983 కన్నా ముందు ఆర్డినెన్సుల రాజ్యమని అప్పటి ప్రభుత్వాలను నిందించి రాజ్యానికి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ పేట ఉద్యమాలు చేసిన ఈ ప్రభుత్వం ఈ పంచాయతీరాజ్ బిలు లేక ముందు ఆర్డినెన్సు తెచ్చింది. ఈ సెషన్‌కు ముందు దాదాపు 6 ఆర్డినెన్సులు తేవడం జరిగింది అదే విధంగా 1986–87లో అప్పటికే దాదాపు 15 ఆర్డినెన్సులు తెచ్చారు 1983 నుంచి అప్పటిదాకా లెక్క చూస్తే ఆర్డినెన్సులు అవడంలో ఈ ప్రభుత్వం సెంచరీ కొట్టింది. గత ప్రభుత్వం 5 ఏళ్ళ పాలనలో 3 ఆర్డినెన్సులు తెస్తే ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలోనే వాటి సంఖ్య సెంచరీ దాటింది ఈ రకంగా ప్రజాస్వామ్య ప్రభుత్వమని చెప్పిన ప్రభుత్వం ఆర్డినెన్సుల ద్వారా రాజ్యమేలే పద్ధతి చూస్తే ఏ మనాలో అర్థం కావడం లేదు. ఈ బిలు చిన్నదే అయినా దీనిని అర్థం చేసుకోవలసివుంది. ఎందుకంటే మంత్రిగారు ఇచ్చిన వివరణలో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం సూపరింటెండెంట్/మేనేజర్ అన్న డిసిగ్నేషన్ వుండడంవల్ల కొంత ఇబ్బంది కలిగిందని అన్నారు మేనేజర్, సూపరింటెండెంట్ అనే బదులు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్నారు మేనేజర్, సూపరింటెండెంట్ అన్న డిసిగ్నేషన్ వుండడంవల్ల ప్రభుత్వంపై ఏమైనా ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఉంటాయా? ఇది నాకు అర్థం కాలేదు. రాష్ట్రం లోని దాదాపు 884 పంచాయతీ సమితులలో పని చేసున్న ఉద్యోగుల డిసిగ్నేషన్ ఈ విధంగా వుండడంవల్ల ప్రభుత్వానిపై ఏ విధమైన భారం పడుతుందో నాకు అర్థం కాలేదు మన రాష్ట్ర ప్రభుత్వం అనేక డిపార్టుమెంటులలో హుందాగా వుండడానికి ఉద్యోగుల డిసిగ్నేషన్‌ను మార్చడం జరిగింది. ఉదాహరణకు ఇంజనీర్ల విషయం తీసుకొంటే అసిస్టెంట్ ఇంజనీరు డిసిగ్నేషన్‌ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగామార్చారు, జూనియరు ఇంజనీర్ డిసిగ్నేషన్‌ను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా మార్చారు. వాళ్ళ స్టేటస్‌ను పెంచడానికి, డిగ్నిటీని, డెకోరమ్‌ను మెయింటెయిన్ చేయడానికి ఆ రకంగా చేయడం జరిగింది ఈనాడు మండల ప్రజా పరిషత్‌లలో పని చేసే మండల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ పరిస్థితి అటెండర్లకన్నా అధ్వాన్నంగా ఉంది. ఈనాడు జిల్లా ప్రజా పరిషత్‌లలో డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.ఏ.ఎస్. ఆఫీసరును వేశారు. టీచర్లు వారి స్వంత రెవెన్యూ డివిజన్‌లో వుండకూడదని వేరే రెవెన్యూ డివిజన్‌లలోకి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ ట్రాన్స్‌ఫర్‌లో ఏ విధంగా అవకతవకలు జరుగుతున్నాయో ఇదాకా విఠల్‌రెడ్డి గారు చెప్పారు.

రాజేశంగౌడు గారు వారి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గారు ఎన్ని సార్లు ఎన్ని వందల మందిని రెవెన్యూ డివిజన్ బయటకు ట్రాన్స్‌ఫర్ చేశారో చెప్తారు. తరువాత కేన్సిల్ చేశారనుకోండి. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లకు కూడా ముద్రవేసే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ జి.ఓ. లను సరిగా అమలుచేసే పరిస్థితి ఈనాడు లేదు. ఇకపోతే ఆనాడు పంచాయతీరాజ్ బిల్లును సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయమని పెద్దలు రాజేశ్వరరావు గారు, రామచంద్రారెడ్డి గారు చెప్పినా వినకుండా తొందరపడి చట్టం చేశారు, అయిపోయింది, ఫలితంగా కేవలం ఒక సంవత్సరం పీరియడ్‌లో ఇప్పటికి దానిని నాలుగుసార్లు ఎమెండ్ చేశారు. ఇది తొందరపాటు చర్య కాదా ? ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా అనేక తొందరపాటు చర్యలు తీసుకొంది. ప్రభుత్వం తీసుకొన్న తొందరపాటు చర్యల వల్ల, తెచ్చిన ఆర్డినెన్సుల వల్ల, ఎమెండ్‌మెంట్స్ వల్ల ప్రజలు, ఉద్యోగులు మొదలైన వారు కోర్టులకు వెడితే ఇప్పటికి 28 సార్లు కోర్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులిచ్చిన విషయం ప్రజాస్వామ్యపద్ధతులలో నడుస్తున్న ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఉద్యోగులు ఏదైనా సమస్యపై హైకోర్టుకు వెళ్ళకుండా చేశారు, వారి సమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారా ? అయితే ప్రభుత్వం తనకు ఇష్టం లేని తీర్పులను పోసర్ చేయడం జరుగుతోంది. ఇది మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఇష్టం వచ్చిన వాటిని అమలుచేసే, ఇష్టం లేని వాటిని పోసర్ చేసే సంస్కృతిని మీరు కూడా పాటించవద్దని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈ మండల ప్రజాపరిషత్ వ్యవస్థలో తగు అధికారాలు వున్న ఆఫీసర్స్ వుంటే తప్ప లాభం లేదు. సూపర్‌వైజర్/మేనేజర్ డిసిగ్నేషన్స్ ఎందుకు మారుస్తున్నారో నాకు అర్థం కావడం లేదు, ఒకవేళ దీనివల్ల ఏదైనా అదనపు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుంటే మార్చండి, మాకు కూడా అభ్యంతరం లేదు. ఇక మండల ప్రజాపరిషత్‌లలో మీరు ఏర్పాటు చేసిన సిబ్బంది సాపోదు. మీరు ఇచ్చిన లెక్క ప్రకారం ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్స్, ఒక టైపిస్టు—వీళ్లను మాత్రమే ఇవ్వడం జరిగింది. అక్కడ అటెండర్లు, వి.డి.ఓ.ల కొరత వుంది. మీరు గ్రామాధికారుల వ్యవస్థను రద్దు చేసిన తరువాత ల్యాండ్ రికార్డ్స్ వ్రాసే నాథుడు గ్రామాలలో లేకుండా పోయాడు. అక్కడ సరైన వ్యవస్థ లేదు. విలేజ్ అసిస్టెంట్‌లను కొందరిని ఏర్పాటు చేశారు. ఇక మీరు ఒక్కొక్క మండలానికి ఒక వి.డి.ఓ. ను మాత్రం ఇవ్వడం జరిగింది. మండలానికి ముగ్గురి చొప్పున అయినా ఏర్పాటు చేస్తే కొంత సంతృప్తికరంగా వుంటుంది కాబట్టి ఆ స్టాఫ్‌ను కూడా పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ ఎమెండ్‌మెంట్‌ను సమర్థిస్తూ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేని పక్షంలో ఉద్యోగుల డిసిగ్నేషన్ మేనేజర్/సూపరింటెండెంట్ అని వుంటే అందులో తప్పు ఏమీ లేదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట్) :— అధ్యక్షా, ఈ బిలుపై మిత్రులు రామచంద్రారెడ్డి గారు చెప్పిన వివరణతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. చిన్న సమస్య మీద స్టాట్యుటరీ రెజల్యూషన్‌ను మూవ్ చేయడానికి కారణం ఏమిటంటే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చినంత మాత్రాన ఆర్డినెన్స్ తీసుకువచ్చి వెను వెంటనే చేయవలసిన ఆగత్యం ఏమీ నాకు కనిపించడం లేదు. మీరు సుప్రీం కోర్టుకు పోయారు, బాగానే ఉంది. రెండవ వైపున ప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఉన్నాయి ఇందాకా మిత్రులు శ్రీరాములుగారు చెప్పినట్టు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులలో దాదాపు 95 శాతం తీర్పులను మీరు రద్దు చేసి ఇక్కడ మాకు సమాచారం ఇస్తున్నారు. 1-20 p.m. అటువంటప్పుడు దీన్ని ఆర్డినెన్సు రూపంలో కాకుండా మామూలుగా బిల్లు రూపంలో తీసుకువస్తే బాగుండేది. పైగా దీన్ని ప్రకటించింది ఎప్పుడు అంటే, మొన్న డిసెంబరు 11వ తేదీన. తరువాత, ఈ విధంగా ఆర్డినెన్సులను అత్యవసరమైన, అసాధారణమైన పరిస్థితుల్లో ఉపయోగించవలసిన ఈ ఆయుధాన్ని ఏదో ఒక రూపంలో ఇంకా కొనసాగుతుందని చెప్పడానికి నేను అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాను. అటువంటి స్థితిలో లెజిస్లేషన్ మూవ్ చేశాము. దీని స్పిరిట్ చూస్తే, నేను బలపరుస్తున్నాను, అదే పరిస్థితుల్లో కొన్ని వాస్తవాలు మీ దృష్టికి తెస్తున్నాను. మొదటిది—అన్ని మండలాలకు మీరు అన్నట్లుగా ఒక సీనియర్ ఏసిస్టెంటును, ఇద్దరు జూనియర్ ఎసిస్టెంట్లను, ఒక టైపిస్టును భర్తీ చేశారా? నాకు తెలిసినంతవరకు చాలా మండలాలలో ఈ స్టాఫ్ లేదు. దాని వల్ల మండల స్థాయిలో విధుల నిర్వహణలో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇంతకన్నా ఎక్కువ స్టాఫ్ అనవసరం ఈ స్టాఫ్ సరిపోతుంది. కాని అది అయినా వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. రెండవది-ఎలక్షన్స్‌లు జరిగాయి దాదాపు 8 మాసాలు కావస్తున్నది. ఒక మండల ప్రజాపరిషత్తు అధ్యక్షుడి ఊరికి పోతే మాకు మంచినీటి బావి బోర్ వెల్ కావాలంటే మంజూరు చేసే అవకాశం లేకుండా పోయింది ఇళ్ళు కట్టించడం సంగతి వేరే. కనీసం మంచినీరు కోసం బోర్ వెల్ వేయడానికి ఒక్క పైసా లేని స్థితిలో ఈనాడు అవి ఉన్నాయి. అందుకని ఆర్థికంగా వారికి కావలసిన ఫండ్స్ అన్నీ మీరు వెంటనే రిలీజ్ చేయకపోతే లాభం లేదు. ఇది ఇలా ఉండగా, మొత్తం మీద మండల స్థాయిలో డబ్బు లేకున్నా, పని లేకున్నా లంచాలు తిని జనాన్ని పీడించడం మాత్రం జరుగుతున్నది. ఈ అవినీతిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల అందుబాటులోకి రావడానికి చేయబడిన ఈ మండల వ్యవస్థ మంచిదే. కాని ఆ రోజు అసలు చట్టాన్ని చేసేటప్పుడు కొద్దిగా జాగ్రత్త తీసుకోవడం, ఎన్నో రకాల సవరణలు చేసి నవ్వులపాలు కావలసిన అవసరంలేదు. ఇప్పుడు మంచిపని చేశారు. అన్ని హంగులు

అమర్చకపోతే అసంతృప్తి, వ్యతిరేకతలు జనం నుంచి ఎదురు అవుతాయి. కాబట్టి, ఇప్పటికైనా ఆలస్యం అయింది, చాలా త్వరపడి కావలసిన హంగులు ఏర్పాటుచేసి నిజంగా ప్రజలకు అందుబాటులో ఉన్న పరిపాలనా వ్యవస్థగా రుజువు అయ్యేటట్లు చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు):—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మాత్యులు గారు ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును నేను బలపరుస్తూ రెండు సూచనలు చేస్తున్నాను. గతంలో ఉన్న పంచాయతీ సమితులు పెద్దవి కావడం వల్ల బి.డి.వో.లు, మేనేజర్లు ఆ విధంగా స్టాఫ్ ఉండేవారు. ఇప్పుడు మండల ప్రజా పరిషత్తులో ఏరియా ఆఫ్ ఆపరేషన్ తక్కువ అయింది కాబట్టి, సీనియర్ ఎసిస్టెంట్లు, జూనియరు ఎసిస్టెంట్లు ఉన్నారు. కాని ఎం.డి.వో.లుగా ఎగ్రికల్చరు ఆఫీసర్సును, వెటరినరీ డాక్టర్సును ఈ ఎం.డి.వో.లుగా అన్ని మండలాలలో వేయడం జరిగింది. వీరికి పంచాయతి రాజ్ బాడీలో ఎక్కువ అనుభవం లేక పోవడం, మండలాల విషయాలు ఎక్కువ తెలియకపోవడం వల్ల పనులు సక్రమంగా జరగడానికి అవకాశం లేదు ఇప్పుడు మేనేజరు పోస్టు రద్దు చేసినప్పటికీ కనీసం సీనియరు వ్యక్తులను తీసుకుని వారిని మండల్ డెవలప్‌మెంటు ఆఫీసర్సుగా నియమిస్తే బాగుంటుంది. పంచాయతిరాజ్ బాడీలో వీరికి చాలా సంవత్సరాల అనుభవం ఉంటుంది కాబట్టి, అభివృద్ధి కార్యక్రమాలుగాని, ఆఫీసు వర్కుగాని బాగా జరగడానికి అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఈ సూచనలు దృష్టిలో పెట్టకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజరి):—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును మేము బలపరచకపోయినా కూడా ప్రభుత్వం తరపు నుంచి వారికి సమృద్ధిగా బలం ఉంది కాబట్టి దాన్ని మేము కూడా బలపరుస్తున్నాము. ముఖ్యంగా గతంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన సవరణలు తీసుకువచ్చినప్పుడు ముందుగా ప్రతిపక్షాలతో గాని, సభలో గాని చర్చ జరగకుండా యీ సవరణలు ప్రవేశపెడుతున్నందువల్లగాని ఈ అవకతవకలు జరుగుతున్నవి. అది ప్రభుత్వ బలం ఉన్నందువల్ల తీసుకున్న తొందరపాటు చర్యవల్ల న్యాయస్థానాలకు కూడా వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది అందువల్ల ఆ పరిస్థితిని తప్పించుకోవాలంటే మేము కొన్ని సూచనలు చేయదలచుకున్నాము. పంచాయతిరాజ్ శాఖ అంటే గ్రామాల్లో ఉన్న ప్రజలకు సంబంధించినటువంటి శాఖ. కాబట్టి, ప్రజలకు గాని, ప్రజలకు సంబంధించిన కార్యాలయాలలో గాని చేసే నిర్ణయాలను ముందుగా ప్రజా ప్రతినిధులతో సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. మండల పంచాయతీలు 880 ఉన్నాయి. వాటి స్థానంలో 1104 మండలాలు చేశారు. కాని, 880 ఉన్నప్పుడే పంచాయతిరాజ్ శాఖలో సిబ్బంది స్వయంసమృద్ధిగా

ఉండింది. నాలుగు రెట్లు ఎక్కువ అయినందువల్ల ఈ సిబ్బంది సరిపోవడంలేదు. ఇటువంటి ఇబ్బందిని లేదా ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ఏ విధంగా భర్తీ చేయ దలచుకున్నారో ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు—అంటే, పంచాయతి మండల్లు తీసుకున్న నిర్ణయాలు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటాము అని ఆలోచించకుండా ఇది జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా యీ మండలాలకు, మండల ప్రజాపరిషత్తులకు ఎక్కువ, ఆర్థికాధికారాలు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేయడానికి వీలుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మండల ప్రజాపరిషత్తు తక్కువ అధికార పరిధికలిగి ఉండడం వల్ల, సిబ్బంది కొరతవల్ల చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇక, ఆర్థిక వనరులు సరిగా లేనందువల్ల గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఓంకారుగారు చెప్పినట్లుగా, ఒక బోరుగాని, కనీసం ఒక బావిని లోతు చేసుకోవడానికి మండల అధికారి దృష్టికి గాని, మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులవారి దృష్టికి తీసుకువస్తే అది మళ్లీ జిల్లా ప్రజాపరిషత్తుకు పోవాలి అంటారు, అక్కడ వారు మాకు డబ్బులులేవు, మేము పంపిస్తాము ప్రపోజల్స్ ఇస్తే సౌకర్యం కల్పిస్తామని జవాబులు వస్తున్నాయి. వారికి స్వయంగా ఆర్థిక వనరులను ఉపయోగించుకునే శక్తిని మండలాలకు కల్పించవలసిందిగా కూడా నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా అదెన్న గారు చెప్పినట్లుగా అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌ను మండల అభివృద్ధి అధికారులుగా వేస్తున్నందువల్ల వాళ్లు డ్యూయల్
1-30 p.m. రెస్పాన్సిబిలిటి వహించ వలసి వస్తున్నది. అటు అగ్రికల్చరల్ ఆఫీసర్లుగా డ్యూటీ సరిగా చేయలేక పోతున్నారు, మండలాభివృద్ధి ఆఫీసర్లుగాను సరిగా పనిచేయలేక పోతున్నారు. అందువల్ల మరొక ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసేవరకైనా సీనియర్ పంచాయతీరాజ్ ఉద్యోగస్తులైన మేనేజర్లను, సూపరింటెండెంట్లను, ఇన్‌ఛార్జ్ మండలాభివృద్ధి అధికారుల స్థానంలో వున్న అగ్రికల్చరల్ ఆఫీసర్లకు బదులుగా నియమించవలసిందిగా కోరుతున్నాను. వీరికి పంచాయతీరాజ్ పరిపాలనానుభవం వున్నందువల్ల అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, సమస్యలను తీర్చడానికి వీలుగా వుండేది. ఈ విషయాలన్ని మంత్రివర్యులు ఆలోచించాలని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:— అధ్యక్షా, ఈ సవరణ కేవలం ఆఫీసు మేనేజర్లుగా సమితులలో వున్న వారిని డిపార్ట్‌మెంట్ నుంచి పంపించడానికి తీసుకువచ్చింది. కోర్టు వారిని అబ్జార్బ్ చేయాలంటే, దానిని గెట్ ఓవర్ చేయడానికి తీసుకు వచ్చింది. శ్రీమతి కుతూహలమ్మగారు, అదెన్నగారు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అగ్రికల్చరల్ ఆఫీసర్లను తాత్కాలికంగానే వేశారు.

ప్రభుత్వమే తాత్కాలికంగా కనబడుతున్నది. ఈ తాత్కాలికం ఎంత కాలమో తెలియడం లేదు. మొదట నెల రోజులని అన్నారు. నెల రోజుల్లో రెగ్యులర్ వారిని రిక్రూట్ చేస్తామని అన్నారు. ఆరు మాసాలైనా ఆ పరిస్థితి కనబడడం లేదు. తాత్కాలిక మండల్ డెవలప్ మెంట్ ఆఫీసర్లనే కంటిన్యూ చేస్తున్నారు. వారికి డెవలప్ మెంట్ విషయాలు కూడా ఏమీ తెలియవు. అగ్రికల్చరల్, వెటర్నరీ డిపార్ట్ మెంట్ వారిని మండల్ డెవలప్ మెంట్ ఆఫీసర్స్‌గా ఎపాయింట్ చేయడం ఏమిటి? అర్థంలేకుండా ఎపాయింట్ చేశారు. ఆఫీస్ మేనేజర్లను ఎపాయింట్ చేస్తే కొంతవరకు ఉపయోగకరంగా వుండేది. వీరిని ఉపయోగపడే చోట వుంచకుండా తెలియని చోటికి పంపిస్తున్నారు. వేరే డిపార్ట్ మెంట్ వారిని యిక్కడ వేస్తున్నారు. వారికి యిక్కడ ఏమీ తెలియదు. ఒకదానికి ఒకటి సమన్వయం కుదరడంలేదు. అందువల్ల డెవలప్ మెంటుకు అవరోధం ఏర్పడడం తప్ప ఉపయోగం ఏమీ కనబడడం లేదు. రెగ్యులర్ మండల్ డెవలప్ మెంట్ ఆఫీసర్లను రిక్రూట్ చేసి, వారికి ట్రైనింగు యిచ్చి అపాయింట్ చేయడానికి ప్రయత్నించాలి. మేనేజర్లకు తప్పకుండా రెగ్యులర్ రిక్రూట్ మెంట్‌లో అవకాశం యివ్వాలి. తాత్కాలికం అనే పదాన్ని వీలైనంత త్వరగా వొదిలివేసి రెగ్యులర్ వారిని రిక్రూట్ చేయాలి మండలాలే తాత్కాలికంగా వున్నాయి. కుర్చీలు, బల్లలు, ఫర్నిచర్, డబ్బు ఏమీ లేవు. ఆఫీసులు తాత్కాలికంగా అద్దె ఇళ్ళలో నడుస్తూ వున్నాయి. ఇల్లు పీకి పందిరి వేసినట్లుగా సమితులను తీసివేసి మండలాలను తెచ్చారు. రెగ్యులర్ వారిని ఎపాయింట్ చేయడానికి చర్య తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఆ సందర్భంలో మేనేజర్స్‌కు అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారిని నేను రెండు, మూడు సమస్యల విషయంలో అడగదలచుకున్నాను. సామాన్యుని తలుపు తట్టడానికి వీలుగా మండలాలను పెడుతున్నామని బ్రహ్మాండంగా చెప్పారు. ఎక్కడికి పోయింది ఆ బహ్మాండం? అధికారులు సామాన్యుని తలుపు తట్టాలని మండలాలను ఏర్పాటు చేశారు. అవి ఎక్కడకు పోయాయి? మండలాధ్యక్షులను ఎన్నిక చేసి పెట్టారు. జీతభత్యాలుతీసుకొని ఇంట్లోకూర్చోండని చెప్పడమేతప్ప మరేమికాదు. తాత్కాలిక మండల్ డెవలప్ మెంట్ ఆఫీసరు, ప్రెసిడెంటుగారికి ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. తప్ప వేరే పని వుందా? అందువల్ల మీరు వారికి యివ్వబోతున్న అధికారాలు ఏమిటో వివరిస్తే బాగుంటుంది. మీరు వారికి ఏమి అధికారాలు యివ్వబోతున్నారు? వారు ప్రజలకు ఎట్లా ఉపయోగపడతారు? యన్. ఆర్. ఇ. పి., ఆర్. యల్. ఇ. జి. పి. పనులే చేస్తూ కూర్చోవుంటారా? అది కాకుండా మరేదన్నా పని చెబుతారా? దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. తాత్కాలిక యం. డి. ఓ. లను ఎంతకాలంలో తొలగించి, పర్మనెంట్ వారిని

పెడతారో కూడా చెప్పండి. అదే విధంగా ఇతర కార్యక్రమాల విషయంలో ఏమి చేయబోతున్నారు? ఏ విధంగా ఎవరి అధికారాలను పెంచబోతున్నారు? తుంచబోతున్నారు? ఆదాయం ఎలా పెంచుతారు? తలకు రూ. 5/-, రోడ్లు బాగుచేసుకున్నా, యింకేదన్నా ఖర్చుచేసినా, టి. ఎ., డి. ఎ. జీతాలు, జనరల్ ఫండ్ అన్నీ అందులోనే. వెనుకటికి ఒక సామెత వుంది. చీరలు, ధోవతులు పట్టు పెల్లాలు, సర్వాభరణాల క్రింద రెండు రూపాయలు మాత్రమే సమర్పించాడట ఒకాయన. రూ.5-00లతో ఏమీ పని అవుతుంది? మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను. ఈ వివరణలను మంత్రిగారు యిచ్చి బిల్లును పాస్ చేసుకుంటే బాగుంటుందను కుంటాను.

(స్పీకర్ గారు అధ్యక్ష స్థానంలో వున్నారు)

## Announcement from the Chair

re: Decisions of Business Advisory Committee

Mr. Speaker:-Tomorrow the question Hour will be there as usual and there will be no notice under Rule 304 and 74. After question Hour there will be discussion on cyclone and drought and the Government Bills will be taken up. The House would again meet at 4 p. m. tomorrow to discuss the left over Bills

## Government Bill

re : The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fouth Amendmend) Bill, 1987.

శ్రీ యం. నరసింహారెడ్డి (శ్యాంపేట్):-అధ్యక్షా, ఇప్పుడు ప్రవేశపెట్టిన ఎమెండ్‌మెంట్ బిల్ చిన్నదే అయినప్పటికీ, ఈ ఎమెండ్‌మెంట్‌తో బాటు, గత 8-10 మాసాలుగా మండల ప్రజా పరిషత్స్, జిల్లా ప్రజాపరిషత్స్ ఆచరణలోకి వచ్చినప్పటి నుండి వాటికి గల యిబ్బందులు, మాకు తెలిసినవి మీ దృష్టికి తీసుకురావడం సమంజసం అని నేను అనుకుంటున్నాను. కొన్ని విషయాలను నేను చెప్పదలచుకున్నాను. ఒక అసెంబ్లీ కాన్స్టిట్యూయెన్సీ పరిధిలో దాదాపు ఏడు మండల ప్రజా పరిషత్తులు వస్తున్నాయి. 7 మండల ప్రజా పరిషత్తుల మీటింగ్స్‌కు వెళ్ళాలంటే కష్టసాధ్యం అవుతుంది. ఒకే రోజు రెండు, మూడు మండల్ ప్రజా పరిషత్తుల మీటింగ్స్ కూడా జరుగుతూవుంటాయి. ఫండ్స్ విషయం చూస్తే ఒక మండల ప్రజా పరిషత్తుకు

జనరల్ ఫండ్స్ రూ. 50 వేలు, రూ. 60 వేలకు మించడం లేదు. అందులోనే టి. ఏ. బిల్స్, ప్రెసిడెంట్ వేతనము, వేరే ఖర్చులుకూడా పెట్టుకోవలసి వుంటుంది. నా కాన్‌స్టిట్యూయెన్సీ లోని ఒక మండల ప్రజా పరిషత్‌లో 40 పైసల గ్రాంటు నుండి రూ. 7,000/- మాత్రమే ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. 40 పైసల గ్రాంట్ నుండి రూ. 7 వేలు ఒక మండల ప్రజాపరిషత్‌కు కేటాయించడం జరిగిందంటే, రోడ్స్ ఎలా రిపేర్ చేస్తారు? ఒక రోడ్డు పైన మట్టిపోయడానికి కూడా సరిపోదు. ఏ ఉద్దేశంతో అయితే సమితుల స్థానంలో మండల ప్రజా పరిషతులు ఏర్పాటు చేసుకున్నామో, ఏ వుద్దేశంతో అయితే పరిపాలన ప్రజలకు అందుబాటులో వుండడంకోసం, మండలాలు దగ్గర దగ్గర వుంటే సౌకర్యాలు బాగా వుంటాయని ఏర్పాటు చేసుకున్నామో, అది నెరవేరడం లేదు. ఇప్పటికి మండలాలు పెట్టి 8 మాసాలు అవుతున్నా, అన్ని మండలాలకు టైప్ రైటర్స్ రాలేదని చెబుతున్నాను. ఒక టైపిస్టు పోస్టు పెట్టారు, అక్కడ ఒక్క టైప్‌రైటరూ లేదు. టైపిస్టు లేదు. 1-40 p.m.
ఈ వేళ ఏ అమెండ్‌మెంటు అయితే వారు పెట్టారో, ఈ వేళ మేనేజర్స్‌కి పంచాయతీ రాజ్ వ్యవస్థలో అనుభవం ఉంది. కాని వారు ఎమ్. డి. వో లుగా ఉండేదానికి, వారి ప్రమోషన్‌కి ఆస్కారం లేదు. వారు అలాగే రిటైర్ అవుతున్నారు. అలాగే సీనియర్ మేనేజర్స్, పంచాయతీ రాజ్ వ్యవస్థ పుట్టినప్పటి నుంచి ఉన్న వారు మేనేజర్స్‌గానే కొనసాగుతూ ఉన్నారు. కొంతమందికి బి. డి. వో.స్‌గా అవకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు ఎమ్. డి. వోస్.గా వేరే డిపార్టుమెంట్స్ నుంచి, అగ్రికల్చర్, వెటరినరీ డిపార్టుమెంట్స్ నుంచి తీసుకువచ్చి పెట్టడం జరిగింది. ఇక్కడ ఆదెన్నగారు చెప్పినట్లు సీనియర్ మేనేజర్స్ ఎవరయితే ఉన్నారో వారిని ఎమ్.డి.వోస్.గా నియామకం చేసినట్లయితే వారు అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నవారు కనుక వారికి ప్రమోషన్ ఇస్తే బాగా ఉంటుంది. మీరు మేనేజర్స్ పోస్టులు తీసివేసి వేరే డిపార్టుమెంట్స్‌కి పంపించదలచుకొన్నారు. మీరు ఎమ్. డి. వోస్.గా అగ్రికల్చర్, వెటరినరీ డిపార్టుమెంట్స్ నుంచి ఎవరినయితే తీసుకు వచ్చారో వారిని అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు పెడితే ఆ డిపార్టుమెంట్స్ నుంచి వచ్చిన వారు ఇక్కడి కార్యకలాపాలకు సరిగా చేయూత ఇవ్వలేకపోతున్నారు కాబట్టి సీనియర్ మేనేజర్స్‌కి ఎమ్. డి. వోస్.గా ప్రమోషన్ ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశం. ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు చెప్పారు. మీరు ఇదివరకే తొందరపడ్డారు. దీనికి సెలక్టు కమిటీకి పంపించి ఉంటే ఈ వేళ వచ్చిన లోపాలను సరిదిద్దుకోవడం జరిగేది. అమెండ్‌మెంట్స్ తీసుకురావలసిన అవశ్యకత మీకు ఉండకపోయేది. ఈ ఆక్టులో ఎన్నో లొసుగులు, లోపాలు కనపడుతున్నాయి.

ఇంతవరకు గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిపించలేదు. పాత సర్పంచులతోనే పంచాయతీ బాడీస్ నడుస్తున్నాయి. ఈ వేళ పాత సర్పంచులకు మండలి అధ్యక్షులకు అక్కడ వ్యత్యాసము వస్తోంది. అక్కడ మొదలే డబ్బు లేదు. ఈ వేళ మండల ప్రజా పరిషత్తుల ఆఫీసులు అద్దె ఇళ్లల్లో ఉన్నాయి. పది మంది కూర్చోడానికి సరిగా స్థలం లేదు. మేము జనరల్ బాడీ మీటింగులకు అటెండ్ అవుతూ చూస్తున్నాము. 20, 25 గ్రామాల సర్పంచులు సరిగా అక్కడ కూర్చోడానికి స్థలం లేదు ప్రయిమరీ హెల్తు సెంటర్స్ ఏర్పాటు చేశారు. వాటిల్లో డాక్టర్స్ నియామకం లేదు. ఇప్పటివరకు కూడా ప్రయిమరీ హెల్తు సెంటర్ లోని డాక్టరు మండలి ప్రజా పరిషత్ కి అనుబంధముగా ఉంటాడా అన్నది కూడా స్పష్టీకరణ లేదని చెపుతున్నాను. మరి మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంట్ కి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలులో ఉంటాడా మండల ప్రజా పరిషత్తు కంట్రోలులో ఉంటాడా అనేది ఇంతవరకు స్పష్టీకరణ లేదు. ఈ వేళ మండల ప్రజా పరిషత్తు మీటింగులకు డాక్టరు రావడం లేదు ఉన్న డాక్టర్స్ కూడా అటెండ్ చేయడం లేదు. ఇవన్నీ ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని మేనేజర్స్ ఎవరయితే ఉన్నారో ఇంతవరకు వారికే ప్రమోషన్స్ ఇవ్వాలి. పోతే గ్రామ పంచాయితీ ఎన్నికల విషయం మంత్రి వర్యులు తప్పకుండా ఇందులోనే మాకు స్పష్టముగా చెప్పవలసి ఉంది. గ్రామ పంచాయితీలకు జనవరిలో ఎన్నికలు జరుపుతామని అన్నారు. జనవరిలో జరుపుతారా లేదా అన్నది మంత్రివర్యులు సమాధానం ఇచ్చేటప్పుడు చెప్పాలి. వారు పత్రికల వారితో మాట్లాడుతూ జనవరిలో ఎన్నికలు జరుపుతాము అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— అధ్యక్షా, నేను ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించడం, తమ అభిప్రాయాలను తెలపడం జరిగినందుకు మొట్టమొదటిసారిగా తమ ద్వారా, సభాముఖంగా అభినందనలు అందజేస్తున్నాను. అయితే ఈ చర్చలో దాదాపుగా 10 మంది సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ వ్యవస్థలో మార్పులు తెచ్చిన విధానానికి హర్షామోదాలు తెలపడం చాలా సంతోషకరమైన విషయం. అయినప్పటికీ ఏ ఉద్దేశముతో అయితే ఈ సంస్థలు ప్రారంభం చేశామో, అవి సమగ్రవంతముగా నడవడానికి, ఆర్థిక పరిపుష్టితో నడవడానికి, గతములో అలక్ష్యం చేయబడ్డ గ్రామీణ ప్రాంతాల సమగ్ర సత్వర అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలుగా తీర్చిదిద్దడానికి కావలసిన సూచనలు చేసినందుకు కూడా వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యముగా సభ్యులు ఆర్థిక వనరుల గురించి సూచనలు చేశారు. రెండవది, అధికారాలు ఏమిటి అనేది,

ఇంకా విస్తృత అధికారాలు ఇవ్వాలనే విషయాన్ని సూచించారు. మూడవది, స్టాఫింగ్ పేటరన్ విషయములో ప్రస్తుతం ఉన్న ఇబ్బందులు కూడా తమ ద్వారా సభ దృష్టికి తేవడం చాలా సంతోషకరమైన విషయం. ఈ సందర్భముగా, ముఖ్యముగా, ఆర్థిక వనరుల విషయములో ఈ సంస్థలు పరిపుష్టవంతముగా, సుసంపన్నమై స్వయంశక్తి మీద గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతముగా, త్వరంగా చేయడానికి కావలసిన వనరులు కల్పించాలన్నదే ప్రభుత్వం యొక్క లక్ష్యం. అందుకనే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థల యొక్క బడ్జెట్‌ను వర్తమాన సంవత్సరానికి రూ 840 కోట్ల వరకు పెంచుకోవడం జరిగింది. అయితే ఆ పద్దులు ఏమిటి, ఈనాడు ఇస్తున్నది ఏమిటి అనే విషయములో గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు, ఇతరులు కూడా చెప్పడం జరిగింది. ఎన్.ఆర్.ఇ.పి నిధులు, ఆర్.ఎల్.ఇ.జి.పి, మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్, డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి, ఇవన్నీ కూడా ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో సమర్థవంతముగా చేసుకోడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ మొత్తం చేసుకోవడం జరిగింది. అయితే దీనిలో మండలికి వస్తున్నది ఏమిటి అనే సమస్య వచ్చినప్పుడు వారే చెప్పారు — గతంకంటే పెర్‌కేపిటా గ్రాంట్ రూ. 6 వరకు పెంచుకున్నాము. ఇదే కాక ఆర్.ఎల్.ఇ.జి.పి. గ్రాంట్, ఎడ్యుకేషన్ గ్రాంట్, రోడ్ మెయిన్‌టినెన్స్, డ్రింకింగ్ వాటర్ గ్రాంట్ — ఇవన్నీ కూడా మనము ఇస్తూనే ఉన్నాము. ఇవే కాకుండా ఇంకా ఆర్థిక వనరులు పెంచాలనే దృక్పథంతోనే ఈ మినరల్ సెస్‌కు వచ్చే డబ్బు కాని, లేకపోతే ఇప్పటిదాకా ఆర్.టి.సి. బస్సులు ప్లయి కాని రూట్స్ ఏమైనా ఉంటే వాటిపై వచ్చే ఆదాయాన్ని కూడా మండలాలకు ఏ మాదిరిగా ఇవ్వడానికి వీలవుతుందనే విషయాన్ని కాని, ఈ ఫిషరీష్ ద్వారా రాబోయే డబ్బును, మీడియమ్ ఇరిగేషన్ టాంక్స్ ఏవయితే ఉన్నాయో, గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వాటి ద్వారా వచ్చే డబ్బు గ్రామ పంచాయతీలకు ఇస్తున్నాము. ఆ మాదిరిగానే మీడియమ్ ఇరిగేషన్ టాంక్స్ వర్తిస్తుతానికి డిపార్టుమెంట్‌కు ఇస్తున్న డబ్బును అవి ఆక్షన్ చేసి మండలాలకు, జిల్లా పరిషత్తులకు ఇస్తే బాగుంటుందన్న యోచన కూడా జరుగుతూ ఉంది. ఈ మాదిరిగా ఫిషరీష్ నుంచి వచ్చే ఆదాయం, మైనర్ సోర్సెస్ ద్వారా వచ్చే ఆదాయం, ఆర్.టి.సి బస్సులు ప్లయి కాని రూట్స్‌లో వచ్చే ఆదాయం ఆ రోడ్ల మేరకే ఖర్చు పెట్టడానికి ఇటువంటి ఆర్థిక వనరులు బాగా పెంచి సంస్థలకు సమర్థవంతముగా కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చడానికి వివిధ ఆలోచనలు, ప్రభుత్వపరంగా సమాలోచనలు చేయడం జరిగింది; తుదిరూపం ఇవ్వడం జరుగుతూ ఉంది. త్వరలోనే ఈ కొత్త విధానాల ద్వారా ఆర్థిక వనరులు కూడా అన్నీ జిల్లా పరిషత్తులకు, మండలాలకు ఇవ్వడానికి ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే మైనర్ ఇరిగేషన్ విషయములో చాలా మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

మైనర్ ఇరిగేషన్‌కు ప్లాన్ డబ్బు, నాన్‌ప్లాన్ డబ్బు రిలీజ్ చేసి ఇంకా అవసరములను తీర్చడానికి జనరల్ ఫండ్స్‌లోంచి డబ్బు వాడుకోడానికి అధికారం ఇవ్వడం జరిగింది కనుక మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌కి రిపేర్స్‌కి కాని, మెయింటెనెన్స్‌కి కాని డబ్బు లేదు అనడం సరయినది కాదని సభాముఖంగా సవినయముగా మనవి చేస్తున్నాను. ఈ మాదిరిగా చేసినప్పుడు వాటిలో రూ. 10 లక్షలు, రూ. 14 లక్షల వరకూ
1-50 p.m.
ఇవ్వాలని అన్నారు ఇంకా ఎక్కువగా ఇవ్వాలని మా అతురత. దానికే ప్రయత్నం జరుగుతోంది. క్రొత్త నిర్ణయం తీసుకొన్నాము. సత్వరంగా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఈ మాదిరిగా ఈ సంస్థలను ఆర్థికంగా పరిపుష్టి చేసే ప్రభుత్వ ప్రయత్నంలో, ప్రతి జిల్లాపరిషత్‌కు రూ. 10 నుంచి రూ. 15 కోట్ల వరకూ ఎప్పుడయినా ఇవ్వడం జరిగిందా అంటే అది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే అని చెప్పాలి. ఇంత అధిక మొత్తాలను ఇవ్వడం ఈ రాష్ట్ర చరిత్రలోనే జరిగిందన్నది వాస్తవం. ఏ కార్యక్రమం జరగాలన్నా ఆర్థికవనరు లేనిదే జరగదన్నది నిర్వివాదాంశము. చర్చ అవసరం లేదు. ప్రతి మండలానికి ఎంతెంత అంటే ఆ లెక్కలు చెప్పడం కష్టం. ప్రతి గ్రామంలోను ఎన్.ఆర్.ఇ.పి. కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గతంలో లాగానే 5 కి.మీ. లోపు రోడ్లన్నీ మండల అధీనంలోనే ఉన్నాయి. మెయింటెనెన్స్‌కి, కల్వర్ట్స్‌కి, రోడ్స్ ఫార్మ్స్‌కి మండలానికే నిధులనిచ్చాము.

విద్యా విషయంలో అప్పర్ ప్రయిమరీ స్కూల్సుని మండల అధీనంలోనే ఉంచడం జరిగింది. దానికి నిధులు కూడా మండల పరిధిలోనే ఉన్నాయి.

డ్రింకింగ్ వాటర్ కూడా జిల్లా పరిషత్ క్రింద పెట్టాము బోర్స్‌కి నిధులు చాలడం లేదని సభ్యులు కొందరన్నారు. దీనిని మండల ప్రజాపరిషత్‌కు ట్రాన్స్‌ఫర్ చేయలేదు. జిల్లా పరిషత్‌కే ఉంచాము. మండలాధ్యక్షులుగా అక్కడ గౌరవ సభ్యులు ఉంటారు కనుక మంచినీటి సమస్య పరిష్కారానికి చూసే వీలుంటుంది. మంచినీటి పరిష్కారానికి రూ. 80 కోట్లు స్టేట్ ప్లాన్‌లో పెట్టాము. దానికనుగుణంగా ఎ.ఆర్. డబ్లు ఎస్. క్రింద రూ. 24 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చాము. బై లేటరల్ అసిస్టెన్స్ 28 1/2 కోట్లు తెచ్చాము. దాదాపు రూ. 80 కోట్ల వరకూ పెట్టి మొట్ట మొదటిసారిగా గ్రామీణప్రాంతాలలో అభివృద్ధికి, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా వీలు కల్పించాము. డ్రవుట్ లో నిధుల నుంచి బోర్స్ వేస్తున్నాము. కనుక ఈ నాడు బోర్ వెల్స్‌కి తగిన స్కీములు తీసుకోడానికి కాంప్రెహెన్సివ్ స్కీములు తెచ్చి అందుకు కావలసిన నిధులు జిల్లాపరిషత్‌లలో ఉండేట్లు చేశాము. ఏ జిల్లాలో చూసినా రూ. 1 కోటికి తగ్గకుండా ఉండడానికి నిర్ణయం తీసుకోవడమే కాకుండా వాస్తవంగా ఉండడానికి ఏర్పాటు చేశాము. మంచినీటి సమస్య పరిష్కారం కోసం పథకాలకు

డబ్బు కొరత లేదు. ఆర్థిక వనరులను కల్పించాము. నరసింహారెడ్డి గారు బిల్డింగ్స్ విషయం చెప్పారు. కొత్తగా 1100 మండలాలను ఏర్పాటు చేశాము. అన్ని చోట్ల భవనాలను కట్టించాలనేదే ప్రభుత్వ విధాన నిర్ణయం. 330 భవన సముదాయాలున్నాయి. 369 మండల కాంప్లెక్స్‌లకు 369 రెవెన్యూ కాంప్లెక్స్‌లకు ఈ సంవత్సరం ఆదేశాలివ్వడం జరిగింది. వివిధ స్థాయిలలో ఉన్నాయి. మార్చిలోగా పూర్తి అవుతాయి. దాదాపు రూ. 10 కోట్లు అందుకు కేటాయించాము. 8వ ఫైనాన్స్ కమిషన్‌లో కూడా కొంత డబ్బు కేటాయించాము. వచ్చే సంవత్సరం మిగిలిన వాటిని కూడా పూర్తి చేసే వీలు కల్పించి, చక్కని మంచి వాతావరణం, ఉత్తమ విధానాల ద్వారా ఈ కార్యక్రమాలు జరగడానికి అన్ని సౌకర్యాలను కల్పించడం ప్రభుత్వపరంగా జరిగింది. గత ఒక్క సంవత్సరంలోనే గతంలో ఉన్న 330 కాకుండా 369 కాంప్లెక్స్‌లకు నిధులిచ్చాము. ఈ విధంగా ఆర్థిక వనరులు కల్పించి. ఇచ్చినడబ్బుని సమర్థవంతంగా వినియోగించుకొనే వాతావరణం ఏర్పాటు చేశాము.

అధికారాల విషయం : విస్తృతమైన అధికారాలు ప్రజాప్రతినిధులకు కల్పించాలనే ఉద్దేశంతో తద్వారా వారితో సమర్థవంతంగా పని చేయించాలని, జనరల్ ఫండ్స్‌లో గల డబ్బుని మండల, జిల్లాపరిషత్‌లలో వాడుకోడానికి ప కార్యక్రమాలకు అనువుగా ఉంటే ఆకార్యక్రమాలకు వాడుకోవడానికి వీలు కల్పించాము

ఇక స్టాఫింగ్ పాటర్న్ : ఈ సవరణకు సంబంధించి మాట్లాడుతూ, ఎందుకు తెచ్చారని గౌరవ సభ్యులన్నారు. మేనేజర్లకు ప్రమోషన్లని ఇవ్వాలన్నారు. దీని విషయంలో ప్రభుత్వపరంగా నిర్ణయం చేశాము. మండలాలు ఏర్పాటు కాగానే పంచాయతీ కాడర్‌ని సెపరేట్‌గా సృష్టించాలి. ఎం.ఆర్.ఓ అను ఇతర డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా ఈ సంస్థలలో పని చేయడానికి ఆప్షన్ ఇచ్చిన వారిని తీసుకోవాలి. అందులో ఉత్తములయిన వారిని తీసుకోడానికి సెలెక్షన్ కమిటీ ద్వారా తీసుకొనేందుకు జి.వో. ఇచ్చాము వ్రాతపూర్వకంగానూ. ఓరల్‌గాను ఇంటర్‌వ్యూ చేయాలి. వివిధ ఎక్స్‌టెన్షన్ ఆఫీసుల నుంచి రెగ్యులర్ ఎం.డి.వో.లుగా ప్రమోట్ చేయాలని జి.వో. ఇచ్చాము. పంచాయతీ సమితులలో పని చేస్తున్న మేనేజర్లు దీనిపై ట్రిబ్యునల్‌కి వెళ్లారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పుట్టి పెరిగిన వాళ్లం కనుక తమనే ఎబ్జార్బ్ చేయాలని కోరారు, తమనే ఎం.డి.ఓ. లుగా చేయాలన్నారు. దానిపై ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. అందులో రెండు ప్రధానాంశాలున్నాయి. ఒకటి ప్రతి మండలంలో మేనేజర్ పోస్టు క్రియేట్ చేయాలి. చట్టంలో ఆ పదం ఉంది కనుక ప్రతి మండలంలో చేయాలంటే 1100 మండలాలలో సృష్టించవలసిన అవసరం ఉంటుంది. ఇక రెండోది వీరందరినీ కూడా ప్రమోట్ చేయాలన్నారు గతంలో పంచాయతీ

సమితులలో ఉన్న 40 శాతం మేనేజర్లకు బి.డి.వో. గా అవకాశం ఇచ్చేవారు. మిగతా వాటికి వివిధ శాఖల ద్వారా తీసుకోవడం జరిగేది. క్రొత్తగా వచ్చిన ఈ మండల పరిధి చిన్నది కనుక ఒక్కొక్క సమితిలో 3, 4 మండలాలుంటాయి కనుక అక్కడ మేనేజర్ పోస్టు ఉండడం అవసరం లేదని భావించడం జరిగింది. ఎడ్మినిస్ట్రేటివ్ మేటర్ కనుక ప్రభుత్వానికి ఎక్కడ వర్క్‌లోడ్ ఉంటే అక్కడ, ఏ ఉద్యోగిని పెట్టాలనేది తెలుస్తుంది కనుక అది ప్రభుత్వపరంగా తీసుకొనే నిర్ణయం కనుక ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలంటే ఆర్థిక భారం కూడా ప్రభుత్వం మీద పడుతుందనే ఉద్దేశంతో తిరిగి సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడమైనది. అక్కడ నడుస్తోంది. మేనేజర్ పదం ఈ చట్టంలో నుంచి తీసివేయాలి అనేదానికి ఆర్థిక వ్యయంతో ఉండడం, అందులోనూ ప్రతి చోట అవసరం లేదు కనుక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టు, ముగ్గురు అటెండర్లు, ఒక స్వీపర్, ఒక వాచ్‌మాన్ ఉండే ఏర్పాటు చేశాము. స్టాఫ్ తగినంత లేదని కొందరన్నారు. అది సరైనది కాదు. మినిస్టీరియల్ స్టాఫ్ అన్ని చోట్ల ఉన్నారు. కాకపోతే టైపిస్టులకు ఇబ్బంది ఉంది. డైలీ వేజెస్ మీద తీసుకొనే అధికారం ఇచ్చారు. రెగ్యులర్‌గా నియమించే వరకూ, గ్రూప్ 4 పరీక్షలు జరిగే వరకూ, టెంపరరీగా వేసుకొనే అధికారం వారికి ఇచ్చాము. కనుక ఈ సవరణ అవసరమైనది. ఇక నాన్ ఐ.ఎ.ఎస్ లకు ప్రమోషన్ అన్నప్పుడు ప్రభుత్వపరంగా నిర్ణయించడం జరిగింది. వీరందరికి గెజిటెడ్ పోస్టు ఉండాలని నిర్ణయించాము. మేనేజర్లు నాన్ గెజిటెడ్ అయినప్పటికి పంచాయతీ సమితులలో మేనేజర్లు, జిల్లాపరిషత్ లో మేనేజర్లు కానీ వీరందరికి రెగ్యులర్‌గా గెజిటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరుగుతుంది. ఎం.డి.వో.లకు రెగ్యులర్‌గా ఇచ్చి, వారి ఖాళీలలో యు.డి.సి లను ఎట్లా భర్తీ చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కనుక యు.డి.సి. లను వేసుకొనే విషయంలో కొంత జాప్యం జరిగింది. త్వరలోనే రెగ్యులర్‌గా ఎం.డి.వో. లను వేయడానికి ఇన్‌చార్జి ఎం.డి.వో.లని తీసివేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో చేస్తాము వీరిని వేయగా, మిగిలిన వాటిలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసుల నుంచి తీసుకొని 1100 మండలాలలో వేయాలని నిర్ణయించాము. ఈ సవరణ జరిగిన తరువాత వెంటనే మేనేజర్లందరికి ఎం.డి.వో.లుగా ప్రమోషన్ ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగింది. మిగతా ఖాళీలలో సెలెక్షన్ ద్వారా తీసుకోవాలి. రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టు క్రియేట్ చేశాము కనుక దానిలో ఎట్లా చేయాలనే తర్జనభర్జనలు జరుగుతున్నాయి. త్వరలోనే పరిష్కారం చేస్తాము. కనుక గౌరవ సభ్యులు ఈ సవరణలను ఆమోదించి, పాస్ చేయాలని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, సమితికి రూ. 15 లక్షలు, జిల్లాపరిషత్‌కి రూ. 15 కోట్లు ఇవ్వడం తమ ప్రభుత్వంలో తప్ప గతంలో లేదని

మంత్రిగారన్నారు. చాలా సంతోషం. అయితే ఇందులో ఎన్.ఆర్.ఇ.పి. ఆర్.ఎల్.ఇ.జి.పి. ఎం. ఎన్. పి లకు కేంద్రం నుంచి వచ్చేదెంత? రాష్ట్రం ఇచ్చేదెంత? విడదీసి చెబితే సంతోషిస్తాను. అంతేకాక మండలాలకు భవనాలకు గాను ప్రయివేటు ఇళ్లున్నాయి. డబ్బులు ఇవ్వలేదు, భవన నిర్మాణం కోసం కూడా చాలా డబ్బు వుందని వారంటున్నారు.

శ్రీ కరణం రామచంద్ర రావు :—అధ్యక్షా పంచాయతీరాజ్ వ్యవస్థలో మొత్తానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బు బహు కొద్ది. మిగతా అంతా రాష్ట్ర ప్రభుత్వం పెడుతుంది. వాళ్లు ఇచ్చేది ఆర్.ఎల్.ఇ.జి.పి. దాదాపు 86 కోట్లు అనుకొంటాను. సరిగా జ్ఞాపకం లేదు. సజెస్టు టు కరక్షన్. 2-00 p. m.

శ్రీ కె. బాపి రాజు :—ఆర్.ఎల్.ఇ.జి.పి., ఎన్.ఆర్.ఇ.పి. క్రింద మనకు రూ. 280 కోట్లు వస్తుంది.

శ్రీ కరణం రామచంద్ర రావు :—దానిలో పంచాయతీ రాజ్‌కు వచ్చేది చాలా కొద్ది భాగం. మొత్తం రూ. 280 కోట్లు రావచ్చు. కానీ వివిధ శాఖలకు పోతుంది. హౌసింగ్‌కు పోతుంది. సి.ఐ వెల్సకుపోతుంది. మిగతా డిపార్టుమెంటులకు కూడ పోతుంది. పంచాయతీరాజ్‌కు వచ్చేది దాదాపు రూ. 45 కోట్లు ఉంటుంది. ఆర్.ఎల్.ఇ.జి.పి కి మనం పెట్టేది రూ 40 కోట్లు అయితే 50 శాతం ఎన్.ఆర్.ఇ.పి. షేర్ ఉంటుంది. మనం రూ. 340 కోట్లు ఖర్చు పెడుతున్నాము. దీనిని బట్టి మనం ఎంత ఖర్చు పెడుతున్నామనేది అ తేడా మీకే తెలుస్తుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—రాష్ట్ర ప్రభుత్వం నుంచీ కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని పన్నులు పోతున్నాయి. అందులో మన రాష్ట్రానికి వచ్చే భాగం ఎంత? మంత్రిగారు వి.డి.ఓలకు ప్రమోషన్సు ఇస్తామన్నారు. అసలు వి.డి.ఓ. లను పంచాయతీ రాజ్‌లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా చేస్తాము అన్నారు. అది ఉన్నదా? పోయిందా? వీళ్ళకు ప్రమోషన్ ఇచ్చి ఏమి చేస్తారు? మేనేజర్సను ఇమీడియట్‌గా ఎం.డి.ఓలుగా చేస్తాము అన్నారు. మండలాల నుంచీ వ్యవసాయాన్ని కర్షక పరిషత్తులకు ఊడ పీకేస్తున్నారు. దీనిలో ఏమి మిగిలింది. మినహా కన్యా దానం అన్నట్లు ఉంది.

శ్రీ కరణం రామచంద్ర రావు :—మేనేజర్సును ఎం. డి. ఓలుగా చేస్తున్నాము. గ్రేడ్–1 బి.డి.ఓ.లకు మోడల్ రూరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా ప్రమోషన్ల ఛానల్సులో ఏర్పాటు చేస్తున్నాము. దానిలో యు.డి.సి.లకు కూడా కొంత భాగం ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ మహ్మద్ జానీ :—మంత్రిగారు మాట్లాడుతూ తొలగించబోతున్నాము అన్నారు. మేనేజర్లను మిగతా వేకెన్సీస్‌లో ప్రమోషను ఇస్తాము అన్నారు. నాకు ఇక్కడ ఏమీ అర్థం కాలేదు. మిగతా వేకెన్సీస్ అంటె ఏమిటి ?

శ్రీ కరణం రామచంద్రరావు :—మిగతా వేకెన్సీస్ కాదు. రెగ్యులర్ ఎం. డి. ఓలు మనకు 1100 మంది కావాలి. మండలానికి ఒక ఎం. డి. ఓ ఉంటారు. మండలానికి ఎం. డి. ఓ గెజిటెడ్ ఆఫీసరుగా ఉండాలని నిర్ణయం తీసుకొన్నాము. 330 పంచాయతీ సమితులున్నాయి. 330 మంది బి.డి ఓలు ఉన్నారు. దాదాపు 700 వేకెన్సీస్ ఉన్నాయి. ఆ వేకెన్సీస్‌లో మేనేజర్స్ అంతా కలసి జిల్లా పరిషత్తులో పని చేస్తున్న వారు కానీ పంచాయతీ సమితులలో పని చేస్తున్నా వాళ్లు కానీ 400 పై చిలుకు ఉన్నారు. వాళ్లందరికీ ప్రమోషన్స్ ఇస్తున్నాము. ఎం.డి. ఓలుగా ఇవ్వగా ఇంకా 300 వేకెన్సీస్ మిగులుతాయి. వేరియస్ డిపార్టుమెంటులో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా పని చేస్తున్న వాళ్లను సెలక్టుచేసి ఎవరయితే పంచాయతీరాజ్ సర్వీసెస్‌కు ఆప్ట్ చేస్తారో వారికి పంచాయతీరాజ్ క్యాడర్ సపరేట్‌గా సృష్టించి వాళ్లను ఎం డి.ఓలుగా వేయాలని అనుకొంటున్నాము. వాళు పేరెంట్ డిపార్టుమెంటుకు సంబంధం లేకుండా వస్తాము అన్న వాళ్లని తీసుకోవాలని నిర్ణయం తీసుకొన్నాము.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :—అధ్యక్షా, మన మంత్రి వర్యులు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి మాత్రమే జనరల్ కంక్లూడి స్పీచ్‌లో చెప్పారు. బిల్లులో ఈ పార్టు లేనప్పటికీ మంచినీటి కోసం రు. 34 కోట్లు సేకరించాము మంచి నీటికి ఏ ఇబ్బంది లేదు అన్నారు. గతంలో జరిగిన సెషన్‌లో కూడా ఆనాడు చెప్పాను. ఆనాడు చెప్పింది వారికి జ్ఞాపకం ఉండకపోవచ్చు. రికార్డులో ఉండవచ్చు. అయ్యా మన పంచాయతీరాజ్ శాఖ వారు ఈ సమితులలో ఇప్పుడు ఇవ్వాళ మండలాలుగా ఉన్న నాడు రెవెన్యూ గ్రామాలలో కొన్నిటికి మాత్రమే ప్రాబ్లమాటిక్ విలేజ్ అని గుర్తించారు. మన సి.ఇ., ఆర్. డబ్ల్యు. ఎస్ గారి కార్యాలయంలో ఉన్నాయి. హామ్‌లెట్ విలేజస్ అంటున్నారు. ఎండా కాలం వస్తే అవి హమ్‌లెట్స్ అయిపోతున్నాయి. మంచి నీళ్లు లేక అట్టులాగ ఉడికిపోయే పరిస్థితి ఆ గ్రామాలకు ఉంది. అవి ప్రాబ్లమాటిక్ అని వాళ్ల దృష్టిలో లేదు. ఇక్కడ రికార్డులో లేదు. ఆ జిల్లా అధికారికి తెలియదు. మీరు ఏదో ఆ రెవెన్యూ విలేజస్ ప్రాబ్లమాటిక్ అని ఉన్నదాని కోసం రూ. 34 కోట్లు ఇస్తున్నారా? లేదా మావత్ మండలాలకు ప్రాబ్లమాటిక్ అని అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించిన వాటికి అన్నిటికి ఆ రూ. 34 కోట్లు

ఖర్చు పెడుతున్నారా? స్పెసిఫిక్‌గా సెలెక్టెడ్ స్కీమ్స్ పెడుతున్నారా? దయచేసి మండలాల్లో హేమ్‌లెట్స్ అయినా, కుగ్రామం అయినా, తండా అయినా, హరిజనవాడ అయినా అన్నిటికీ వర్తించేట్లు వాటిని పెట్టిస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :—అధ్యక్షా, ఈ బోర్ వెల్స్ విషయంలో గానీ, పి. డబ్ల్యు స్కీమ్స్ విషయంలో గానీ ఒక క్రమబద్ధమయిన విధానం ఉండాలి. ఎక్కడపడితే అక్కడ కాకుండా ఒక శాస్త్రపరమయిన విధానం ద్వారా ఈ కార్యక్రమం జరగాలనే ఉద్దేశంతో 1-4-87 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న మంచినీటి సమస్యా గ్రామాలను గుర్తించడం జరిగింది. అవి ఇంజనీర్లు తయారు చేసారు. ప్లానింగ్ బోర్డు ఆమోదంతో ఆ లిస్టు తయారు చేయడం జరిగింది. దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. వాళ్ల యొక్క ఆమోదం కూడా తెలిపారు. దీనిలో మూడు వర్గీకరణలు చేసాము. 1000 పాపులేషన్‌కంటే తక్కువ ఉన్న చోట ట్యాంక్ సోర్సెస్, బోర్ వెల్స్ ద్వారా మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని, వేయి నుంచి రెండు వేల జనాభా ఉన్న చోట మినీ పి. డబ్ల్యు స్కీమ్స్ ద్వారా సమస్య పరిష్కారం చేయాలని రెండు వేల జనాభాపైన ఉన్న చోట మేజర్ స్కీమ్స్ తీసుకోవాలని ఆ మాదిరిగా చేయాలని ఒక ప్రణాళికాబద్ధమయిన కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి సారిగా చేపట్టింది. స్పాట్ సోర్సెస్ విషయంలో 25 జనాభా ఉన్న చోట బోర్స్ వేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. వెయ్యిమంది జనాభా ఉన్న గ్రామాల్లో ఇప్పటికే రెండు సోర్సెస్ ఉన్నాయి. ఇంకో రెండు బోర్ వెల్స్ వేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. హేమ్‌లెట్స్ ఉన్నప్పటికీ కూడా 250 జనాభా ఉంటే ఒక వేళ బోర్ వెల్ లేకపోతే టాప్ ప్రయారిటీ ఇచ్చి అక్కడ వేయడానికి కావలసిన ఆదేశాలు ఇచ్చాము. దీనికి స్టేట్ ప్లాన్స్‌లో నుంచీ డబ్బు ఇవ్వడం జరిగింది. ఏ. ఆర్. డబ్ల్యు. ఎస్.లో కూడా స్పాట్ సోర్స్‌కు ప్రత్యేక ప్రతిపాదనలు పంపి, హేమ్‌లెట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇది కాకుండా డ్రౌట్‌కు వచ్చిన డబ్బును ఎక్కడయితే స్పాట్ సోర్సెస్ లేవో అటువంటి హేమ్‌లెట్స్ ఉన్న చోట్ల ప్రాధాన్యత ఇవ్వమని మిగతా వాటికి తరువాత వేయమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్పాట్ సోర్సెస్‌కు కావలసినఅన్ని నిధులు ఏర్పాటు చేయడం ఆ జిల్లాల్లో జరిగింది

శ్రీ సి హెచ్. జయరాంబాబు:—రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండల ఎన్నికలకు రిజర్వేషన్లు కల్పించినట్లు మహిళలకు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌఖర్యం కలుగజేస్తారా? గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? సభ్యులు చాలా మంది తమ ఉపన్యాసంలో అడిగారు.

మిస్టర్ స్పీకర్ :—దీనికి సంబంధం లేదు.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :— అధ్యక్షా, ఇప్పుడు చౌహాన్ గారు అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం ఇవ్వకుండా కేవలం కలక్టర్లకు ఇచ్చిన డ్రౌట్ గ్రాంట్సులో అవసరమయిన దగ్గర ఈ బోర్ వెల్స్ ఏర్పాటు చేయడానికి ఇచ్చామని చెప్పారు. కానీ వాస్తవంగా ఔట్ సైడ్ ది డ్రౌట్ రిలీఫ్ గ్రాంట్సు, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏవయితే సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని అన్నారో, వాస్తవంగా గుర్తించబడిన గ్రామాలు తక్కువ. అదర్ దేన్ డ్రౌట్ ఫండ్స్ నుంచీ స్పాట్ సోర్సెస్ ఏర్పాటు చేయడానికి ఏమయినా ఆలోచన చేస్తున్నారా?

శ్రీ కరణం రామచంద్రరావు :— సమస్యా గ్రామాలన్నీ ప్లానింగ్ బోర్డు వారు ఆమోదించిన వాటికి ఇచ్చాము.

శ్రీ డి. నారాయణరావు :— కానీ అలా జరగలేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :— సభ్యులు మార్పులు చేర్పులు చేసిన తరువాత ఇచ్చాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరమయిన సమాధానం ఇస్తూ మండలి అధ్యక్షుల పరిధిలో టైపిస్టుల పోస్టులను వాళ్ళే నియమించుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. దయచేసి ఆ జి.ఓ.ను టేబిల్ మీద పెట్టించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :— ఆ జి. ఓ. ఇదివరకే ఇష్యూ చేసాము. రెడీగా ఉంది. టేబిల్ మీద పెడతాము.

శ్రీ వి. శ్రీరాములు :— ఇంగ్లీషు ఉన్నవాళ్ళను తీసుకొన్నారా, తెలుగు కూడా ఉండాలా? అపాయింట్ మెంట్ ఎలా చేస్తారు టైపిస్టులను.

శ్రీ కరణం రామచంద్రరావు :— అక్కడ ఉన్న టైప్ మిషన్ల అవైలబిలిటీని బట్టి చేస్తాము. తెలుగు కానీ, ఇంగ్లీషు కానీ టైపు మిషన్సు సప్లయి చేయడానికి ఏర్పాటు చేసాము.

2-10 p.m. శ్రీ బద్దం బాల్ రెడ్డి :— మన రాష్ట్రంలో మండలి ఎలక్షన్లు అయిపోయి ఒక సంవత్సరం కావస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో ఆదర్శప్రాయంగా తీసుకొన్నటువంటి మోడల్ మండలం ఏదయితే ఉన్నదో - మొహినాబాద్ - అక్కడ మండలి ఎన్నికలు ఎప్పుడు పెడతారు? గ్రామ పంచాయతీ ఎలక్షన్సు జనవరి లోపల పెడతారా? లేదా? స్పష్టంగా చెప్పాలి. మన రాష్ట్రంలో మండల్ ఎలక్షన్స్ అయిపోయి ఒక సంవత్సరం కావస్తున్నది. మరి రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో మోడల్ మండలము ఎన్నికలు

ఎప్పుడు జరుపుతారు ? రెండవది గ్రామ పంచాయతీ ఎన్నికలు జనవరి లోపల జరుపుతారా, జరపరా, ఆ విషయము ఖచ్చితంగా చెప్పాలి, మొయినాబాద్ ఒక మోడల్ మండల్‌గా తీసుకొన్నారు. మండలాల ఎలక్షన్స్ జరిగిపోయాయి. మా రంగారెడ్డి జిల్లాలో మాత్రం ఎలక్షన్స్ జరగలేదు. మరి మండలాధికారులనేమో నియమించారు. మండల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కానీ, టైపిస్టులు కానీ, అసలు ఇంతవరకు కూడా ఏ మాత్రము సిబ్బంది లేకుండా, మండల్ ఆఫీసు లేకుండా కేవలం మండలాధికారులతోనే ఆఫీసులు పని చేస్తాయని ఎలా అనుకున్నారు ? ఎప్పటిలోగా సిబ్బందిని పూరిస్తారు ? ఇంకొక సంవత్సరం అవుతుందా ?

మిస్టర్ స్పీకర్ :—అంత సమయము అవసరం లేదు, ఏ మండలమో చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—రంగారెడ్డి జిల్లాలోని 33 మండలాలలో దాదాపు 10 మండలాలలో నేను పర్యటించాను, అక్కడ సరైన సిబ్బంది లేదు. పర్గి, తాండూరు మండలాలలో అసలు సిబ్బంది లేరు. ఏ మండలంలో వున్నారో చెప్పమనండి.

శ్రీ కె. రామచంద్రరావు :—తాండూరు ప్రీవియస్ పంచాయతీ సమితి, అక్కడ బిల్డింగ్, సిబ్బంది వున్నారు. అదీగాక ప్రతి మండలంలో ఒక ఇన్‌చార్జి మండల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వున్నారు. మినిస్టీరియల్ సిబ్బంది మొత్తము వున్నది, టైపిస్టు కొరత వుంటే వారిని లోకల్‌గా అపాయింట్ చేసుకోడానికి పర్మిషన్ ఇచ్చినాము. ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ కూడా ఒకరో ఇద్దరో తక్కువగా వుంటే వుండవచ్చు కానీ 90 శాతం ఎక్స్‌టెన్షన్ స్టాఫ్‌ను కూడా యివ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—అధ్యక్షా, మండల్ ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో వున్న కుంటలకు, చెరువులకు, గండ్లు పడ్డాయి. ఈ మధ్యన మెదక్ జిల్లాలోని కుంటలకు గండ్లు పడ్డాయి. 80 లక్షల రూపాయల వర్క్స్‌కు ఎస్టిమేట్స్ కూడా వచ్చినాయి. కానీ డబ్బులు మాత్రం పంచాయతీ రాజ్‌లో లేవు. కాబట్టి 80 లక్షల రూపాయలు విడుదల చేసేటందుకు ఏమి ప్రయత్నం చేస్తారు ? ఇక్కడ మైనర్ ఇరిగేషన్ వాళ్లు తీసుకోవడం లేదు. కాబట్టి గండ్లు ఏ విధంగా పూడుస్తారు ?

శ్రీ కె. రామచంద్రరావు :—అధ్యక్షా, జూన్ నెలలో రెండు రోజులు అధిక వర్షము మెదక్‌లో కురిసిన ఫలితంగా చాలా చెరువులకు, కుంటలకు గండ్లు పడడం జరిగింది. అన్నిటిని రిపేరు చేయడానికి రెగ్యులర్ వర్క్స్

తీసుకరావడానికి 45 లక్షల రూపాయలు అవసరమని దీనిని కరువు నిధుల నుంచి అయినా కానీ, లేక ఏదయినా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి అయినా కానీ యివ్వాలని సంబంధించిన అధికారులు అంచనాలు పంపించడం జరిగింది. అయితే ఇమీడియట్ గా రింగ్ బండ్స్ వేసి వున్న స్టాండింగ్ క్రాప్స్ ను కాపాడడానికి కావలసిన ఆర్థిక వనరులు జిల్లా పరిషత్ ద్వారా చేపట్టడం జరిగింది. అదే మాదిరిగా మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ వాళ్ళు కూడా రింగ్ బండ్స్ వేసి తక్షణ సహాయ కార్యక్రమాలను చేసినారు, దానికి కూడా దాదాపు 15 లక్షల రూపాయలు అవసరమున్నది. మొన్ననే కొంత డబ్బు మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు రిలీజ్ చేసినారు, పంచాయతీ రాజ్ లో కూడా బిల్ పేమెంట్ పెండింగ్ లో లేదు. రింగ్ బండ్స్ వరకు పేమెంట్ చేయడం జరిగింది. రెగ్యులర్ నార్మ్స్ ప్రకారంగా మెయిన్ టైన్ చేయడానికి కావలసిన ఆర్థిక వనరులు ప్రభుత్వ పరంగా యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. అచ్యుతకుమార్ :— అధ్యక్షా, వాస్తవంగా నా దృష్టిలో ఈ మండల్ ప్రజా పరిషత్తులు పెట్టడం చాలా దండుగ, మండల్ ప్రజా పరిషత్ స్కు జీపులు ఇచ్చారు. కానీ ఉపయోగమేమి లేదు, మండల్ అధ్యక్షుడు అక్కడ పర్యటించడానికి జీపు వాడుకోవలెనంటే అది ఎప్పుడు రిపేరీలోనే వుండును, అందువలన ఆ పాత జీపులు ఆక్షన్ వేసి వాటి స్థానంలో క్రొత్త జీపులు యిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :— మండల్ పరిధి చిన్నది 330 పంచాయతీ సమితులకు 330 జీపులు వున్నాయి, అన్ని మండలాలలోను వారం రోజులకొక జీపు వాడుకోడానికి వీలైన పరిస్థితి కల్పించాము. కానీ ఆ జీపు ఒక వారము ఒక మండలంలో వుంటుంది, ఇంకొక వారము ఇంకొక మండలంలో వుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— కనీసము సైకిళ్ళు అయినా ఇప్పిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు:— సైకిళ్ళు ఇప్పించవలసిన అవసరంలేదు, అవి వాళ్ళే కొనుక్కొంటారు.

శ్రీ బి. సుందరరామిరెడ్డి:— ఇప్పుడు పంచాయతీ సమితిలో వున్న సమితి పరిధుల వరకే పనులకంతా పేమెంట్ ఫీడ్ ఓవర్ జేసే వాళ్ళు. ఇప్పుడు మండలాలు ఏర్పడిన తరువాత చెక్ మెజర్స్ అంతా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కు ఇచ్చినారు. దాని వలన అక్కడ చేసే పనులు స్థంభించిపోయాయి. పనులు చేసిన వాళ్ళుకూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి పేమెంట్స్ కూడా మండలాల లెవల్ లోనే మండల్ డెవలప్ మెంట్ ఆఫీసర్స్ పరిధిలోనే చేయడానికి ఏమయినా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు:— గౌరవ సభ్యులు కోరుతున్నదే ప్రభుత్వ నిర్ణయము. అయితే వారు చెబుతున్నట్లు తాత్కాలికంగా వస్తున్న ఇబ్బంది ఏమంటే రెగ్యులర్ ఎం.డి.ఓ లు లేని కారణంగా వేరియస్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చినవారు ఎం.డి.ఓ.లుగా ఇన్‌ఛార్జిలో వున్నందువలన ఈ రెగ్యులర్ అకౌంట్స్ మెయిన్‌టైన్ చేయడంలో ఇబ్బందులు వస్తాయేమో అన్న ఉద్దేశ్యంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూడు, నాలుగు ఒకరు వుంటారు కాబట్టి, అతను చెక్ మెజర్స్ తప్పకుండా చేయాలి కాబట్టి ప్రస్తుతానికి అకౌంట్స్ అన్నీ అతనినే మెయిన్‌టైన్ చేయమని చెప్పినాము. ముందు, ముందు ఈ డబ్బంతా కూడా ఎం.డి.ఓల ద్వారా చేయించాలనేదే ప్రభుత్వ నిర్ణయము. అదే మాదిరి జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:— అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి స్పెసిఫిక్ ఎలిగేషన్ తీసుకవస్తున్నామ. జిల్లా ప్రజాపరిషత్ మీటింగ్ జరిగినప్పుడు కానీ, మండల్ ప్రజా పరిషత్ మీటింగ్ జరిగినప్పుడు కానీ సంబంధిత కార్యాలయము అధికారులు ఆ మీటింగ్‌కు అటెండ్ కావడంలేదు. జిల్లా ప్రజా పరిషత్ అంటే అది సుమారుగా ఒక మినీ అసెంబ్లీ లాంటిది. అటువంటిది కనీసం జిల్లాల్లో వున్న సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ కానీ, ఆర్ అండ్ బి. కానీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ కానీ, ఇతర డిపార్టుమెంట్ హెడ్స్‌లో కానీ కనీసం మీటింగ్‌కు తెలియపర్చకుండా గైర్ హాజరు అయి, ఎవరో ఒక అసిస్టెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌నో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌నో డిప్యూట్ చేయడం జరుగుతున్నది. ఎస్.ఇ.ఆ మీటింగ్‌కు అటెండ్ కాలేకపోతున్నాడు కాబట్టి సభ్యులు ఏదయినా క్లారిఫికేషన్ అడగడానికి వీలు లేకపోతున్నది. అథారిటేటివ్‌గా సమాధానం చెప్పే ఆఫీసరు లేరు. ఎస్.ఇ.లకు అనేకమైన డ్యూటీలు వుండడం వలన మీటింగ్‌లకు అటెండ్ కాలేకపోతున్నారని కలెక్టర్లు చెబుతూ, వాళ్ళు మీటింగ్‌లకు వస్తున్నారనే పద్ధతిపై సాటిస్‌ఫై అవుతున్నారు. కలెక్టర్లు సాటిస్‌ఫై అయితే కుదరదు. ప్రజా ప్రతినిధులు అటెండ్ అయ్యే మీటింగ్‌లు రెండు నెలలకు ఒకసారి జరుగుతాయి ఆ విధంగా అధికారులు అటెండ్ గాకుండా చాలా దారుణంగా నెగ్‌లెక్ట్ చేస్తున్నారు. కాబట్టి డిపార్టుమెంటల్ హెడ్స్ కంపల్‌సరీగా మీటింగ్‌లకు అటెండ్ కావాలని స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ వుండాలి. అలాగే మండల్ ప్రజా పరిషత్‌లకు కూడా ఆ ఏరియాలో వుండే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ, సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ వారు మీటింగ్‌కు అటెండ్ కాలేని పక్షంలో సంబంధిత ప్రెసిడెంట్‌కు లెటర్ ద్వారా తెలియజేయాలనే స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వాలని మనవిచేస్తున్నాను. పంచాయతీ ఎలక్షన్స్ ఎప్పుడు జరిగినా చక్ డ్రాయింగ్ పవర్స్ పంచాయతీ సర్పంచ్‌లకు విత్ డ్రా

చేయడం జరిగింది కాబట్టి మన ఎలక్షన్స్ పెట్టే లోపల వాటిని తాత్కాలికంగా రెస్టోర్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. దీనిపైన సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :—విధిగా సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలని జిల్లా అధికారులందరికీ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇప్పటికే వున్నాయి. మరల ఈ మధ్యనే ఒక రిమైండర్ కూడా ఇచ్చాము. ఖచ్చితంగా సమావేశాలకు హాజరు కావాలని మరొకసారి రిమైండర్స్ ఇచ్చి కావలసిన చర్య తీసుకొంటాము. అదే మాదిరిగా మండలాలకు కూడా డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ రావడం ఇబ్బంది అవుతుంది కాబట్టి డివిజన్ ఆఫీసర్స్ తప్పనిసరిగా హాజరు కావాలని స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. ఇప్పటికే మరల రిమైండర్స్ యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కలెక్టర్లే చర్య తీసుకొనే పద్ధతి ఏర్పాటు చేస్తే తప్ప అది అమలులో జరగదు. ఆర్డర్స్ వున్న మాట నిజమే, అది అమలు జరగని మాట నిజమే అందుకని కలెక్టర్స్ జిల్లా పరిషత్ మీటింగ్‌లకు తప్పనిసరిగా హాజరు కావాలి. డివిజన్ ఆఫీసర్స్ మండలాలకు హాజరు కారో వాళ్ల మీద చర్య తీసుకొనే అధికారం కలెక్టర్లకు యివ్వాలి.

శ్రీ కె. రామచంద్రరావు :—కలెక్టర్లకు దీని మీద కూడా తగిన సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :—చెక్ డ్రాయింగ్ పవర్స్ విషయము చెప్పాలి.

శ్రీ కె. రామచంద్రరావు :—ఎన్నికలకు ముందు విత్‌డ్రా చేయడం జరిగింది తప్ప ఇంకో వుద్దేశ్యం కాదు. అయితే మీ సూచన సమంజసమయినదే. అది పరిశీలిస్తాము.

శ్రీ ఎం. బాలకృష్ణ :—ఇప్పుడు మండల్ ప్రజా పరిషత్‌లో వున్న మేనేజర్స్‌ని ఇరెస్పెక్టివ్ సీనియారిటీగా ఎం. డి. ఓ. లుగా యిస్తామన్నారు. అలాగే ఇప్పుడు పంచాయతీ రాజ్ సంస్థల్లో గ్రామపంచాయతీలలో ప్రావిన్షియలైజ్ చేసిన తరువాత మేజర్ పంచాయతీలు ఆ స్టాఫ్‌ను ఇచ్చేటప్పుడు రీ ఎంబర్స్ చేయకుండా ఆ పంచాయతీల యొక్క ఆర్థిక స్థోమతను పరిగణనలోకి తీసుకొని ఆ పంచాయతీలలో అత్యవసర స్టాఫ్ కాటిల్ పౌండ్స్ కీపర్ కానీ, స్విచ్ బోర్డు ఆపరేటర్స్ కానీ పంప్ ఆపరేటర్స్ కానీ అలాగే పార్ట్ టైమ్ లైబ్రరియన్ కానీ వీరందరిని ఎప్పటి నుంచో గత 4, 5 సంవత్సరాల నుంచీ చేస్తున్న వాళ్లకు ఈ 80 పర్సెంట్ జి. ఓ. ను రిలాక్స్ చేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, గ్రామ పంచాయతీల స్టాఫ్‌ను ప్రావిన్షియలైజ్ చేసిన తరువాత అక్కడ వుండే సిబ్బంది అందరికీ కూడా ప్రభుత్వ పరంగానే జీతాలు యివ్వడం జరుగుతున్నది. కనుక క్రొత్త పోస్టు ఏదయినా వున్నా గవర్నమెంట్ దాక వచ్చి వారికి పర్మిషన్ యివ్వాలి. పోస్ట్ సాంక్షన్ కావాలి. ఆ తరువాత అపాయింట్‌మెంట్ జరగాలి అనే నిబంధన వున్నది. అయితే గ్రామ పంచాయతీ ఆదాయంలో 30 శాతం వరకే ఎష్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ మీద ఖర్చు పెట్టాలనే నిబంధన కూడా పెట్టడం జరిగింది. చిన్న పోస్టులకు ఇబ్బంది జరుగుతున్నది. ప్రతిది గవర్నమెంట్ వరకు రావడం వలన జాప్యం జరుగుతున్నది. మినీ పి. డబ్ల్యు. ఎస్. స్కీముల దగ్గర పంపు ఆపరేటర్స్, మెకానిక్స్ ఎవరయినా తీసుకోవాలంటే గవర్నమెంట్ దాకా రావాలంటే జాప్యం జరుగుతుందనే వుద్దేశ్యంతోనే ఈ మధ్యనే ఆర్థిక మంత్రి వర్యులు, వారి కార్యదర్శి, మా కార్యదర్శిగారు అందరితో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అధికారాలన్నీ కలెక్టరుకు ఇచ్చి అప్పుడే సాంక్షన్ చేసుకొనే వాళ్ళు. పంప్ మెకానిక్స్‌ను తప్పకుండా తీసుకోడానికి మైనర్ పంచాయితీలు అయితే జిల్లా లెవల్‌లోనే పోస్టు సాంక్షన్‌కు పర్మిషన్ యిచ్చే అవకాశానికి కావలసిన నిర్ణయాలు తీసుకొన్నాము. త్వరలోనే ఆర్డర్లు జారీ చేస్తున్నాము.

శ్రీ బి. సి. గోవిందప్ప :—పరిభుత్వం మండల వ్యవస్థను తీసుకురావడం చాలా సమంజసంగా వుంది. 2,3 మండలాలకు ఒక ఎం.డి.ఓ. ను ఇన్‌ఛార్జిగా చేస్తున్నారు. పనులు చాలా జాప్యముగా జరుగుతున్నాయి. రెగ్యులర్ ఎం.డి.ఓ లను త్వరలో వేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :—రెగ్యులర్ ఎం.డి.ఓ లను త్వరలో వేస్తున్నాం, మేనేజర్లకు ప్రొమోషన్ యివ్వాలని నిర్ణయం తీసుకున్నాం, త్వరలోనే వేస్తాము.

## Statutory Resolution

Mr. Speaker:—The question is:

"That this House disapproves the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 6 of 1987) promulgated by the Governor on the 8th September, 1987."

(Pause)

The Statutory resolution was lost.

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted.

Clauses Two to Four, Enacting Formula and Long Title.

Mr. Speaker:—There are no amendments to Clauses 2 to 4 Enacting Formula and Long Title.

The question is: —

"That Clauses 2 to 4, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted and Clauses 2 to 4, Enacting Formula and Long Title were added to the Bill."

Sri K. Ramachandra Rao:—Sir, I beg to move: —

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987 be passed."

Mr. Speaker:—Motion moved.

The question is: —

"That the Andhra Pardesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker:-The other Bills will be taken up to-morrow. Now the House is adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(Then the House adjourned at 2-20 p.m. to meet again at 8-30 a.m. on Wednesday the 16th December, 1987.